22-11Pg1exHMNWJQE.qxd:22-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:49 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

22-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 294 పేజీలు: 14 వెల: 6.50



గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్

నటి కస్తూరికి బెయిలు మంజూరు

5లో




గురువారం హైదరాబాద్‌లో జరిగిన కోటిదీపోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, నరేంద్ర చౌదరి తదితరులు

## ఏకత్వానికి ప్రతీక కోటిదీపోత్సవం

### అసత్యంపై సత్యం గెలుపే కార్తీకదీపాలు: రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం హాజరయ్యారు. కోటీ దిపోత్సవం వేదికగా భక్తులను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కోటీ దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచన పండుగ ఇది అని తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటీ దీపోత్సవం వేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటీ దీపోత్సవం వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అంతకు ముందు రాష్ట్రపతికి కోటి దీపోత్సవం నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచి

### అసెంబ్లీలో తీర్మానం.. ఇప్పటికే ఆమోదించిన కేబినెట్

### కేంద్రానికి పంపుతున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడి

### కర్నూలు నుంచి లోకాయుక్త, హెచ్చార్సీ తరలింపు ఉండదన్న సిఎం

### గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడింది



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. లోకాయుక్త, హెచ్‌ఆర్సీ కార్యాలయాల తరలింపు ఉండదు. లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టిడిపితోనేసాధ్యం. గతంలో చేశాం. మళ్లీ చేసిచూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బసకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ >>2



# ఐదేళ్లలో 5 లక్షల ఐటి జాబ్‌లు

### కేంద్ర డేటా పాలసీ ఖరారైతే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు: అసెంబ్లీలో ఐటి మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 21,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో కొందరు ఐటి కంపెనీల్లో కూడా వాటాలు అడగడంతో వారు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధిపై శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్,గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ఈశ్వరరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...రాష్ట్ర విభజన తర్వాత ఒకే రాజధాని,అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముందు కెళ్లారు.అందులో భాగంగా విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధికి కృషిచేశారు.నేడు ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగంలో 20శాతం మంది తెలుగువారు ఉండడం హర్షణీయం.2014-19నడుమ రాష్ట్రానికి దాదాపు 150కంపెనీలు రావడంతో 50వేల మందికి ఉపాధి లభించింది. డాటా సెంటర్‌ను రప్పించేందుకు అప్పట్లో అదానితో ఒప్పందం చేసుకున్నాం.విశాఖలో ఐటి రంగం ప్రముఖులతో కాంక్లేవ్‌పెట్టాం.ఐటి రంగంలో రాష్ట్రాభివృద్ధి చెందుతున్న తరుణంలో గత ప్రభుత్వం చర్యలతో బ్రేక్ పడింది.

గత ప్రభుత్వంలో ఒక మంత్రి కోడిగుడ్డు కథలతో రాష్ట్రాన్ని నవ్వుల పాల్జేశారు. ఇదివరకెన్నడూ లేని విధంగా ఐటి కంపెనీల్లో వాటాలడిగారు. నాటి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో నిక్స్,ఎస్ టిబిఐ వెళ్లిపోయాయి. ఫలితంగా ఏపి యువత నష్టపోయింది. గత ఐదునెలల్లో ఐటి కంపెనీలు, ఐటా ప్రతినిధులతో మాట్లాడాను. తమ కృషి ఫలితంగా త్వరలో విశాఖకు టిసిఎస్ రాబోతోంది. మూడు నెలల్లో టిసిఎస్ విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. దీంతోపాటు విశాఖలో క్యాంపస్ ఏర్పాటుకు కూడా వారు ఒపప్పుకున్నారు. ఇన్ఫోసిస్ సంస్థను కూడా క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరా.ఇందుకు అవసరమైన భూముల కోసం వెదుకుతున్నాం.ఆరునెలల్లో కొబ్బరికాయ కొడతాం.ముఖ్యంగా ఐటి పరిశ్రమలు రావడానికి అవసరమైన ఏకో సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఐటి రంగంలో రాబోయే 5ఏళ్లలో 5లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం.

**డాటారంగంలో పెట్టుబడులపై దృష్టి**

ఇటీవల తాను యుఎస్ పర్యటనకు వెళ్లి పలువురు డాటా సెంటర్ల అధినేతలతో మాట్లాడాను. 2019-24నడుమ డాటా సెంటర్లపై ఎటువంటి ఫోకస్ పెట్టలేదు.దాంతోఆయా సంస్థలు ముంబై, తమిళనాడు, తెలంగాణాలకు వెళ్లిపోయాయి.సరైన పాలసీతో ముందుకు వెళ్లుంటే విశాఖ డాటా సెంటర్ క్యాపిటల్ అయ్యేది. ఈ రంగంలో ప్రతి ఏటా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లు ఏపికి తేవాలన్నది నా లక్ష్యం. నేను డాటా సెంటర్ కంపెనీలతో మాట్లాడినప్పుడు వారు పలు సమస్య లను నా దృష్టికి తెచ్చారు.ముఖ్యంగా డేటా సెక్యూరిటీ,ట్యాక్సేషన్,డాటా ఎంబసీలపై >>2



ప్రధాని మోడీకి 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' పురస్కారాన్ని అందజేస్తున్న డొమినికా అధ్యక్షురాలు సిల్వేనీబర్టన్

## మరో రెండు అత్యున్నత విదేశ పురస్కారాలు

### ప్రధాని మోడీని ఘనంగా గౌరవించిన గయానా, డొమినికా అధ్యక్షులు

2లో

## మన్ కి బాత్ తరహాలో ప్రజలతో ముఖాముఖికి సిఎం సిద్ధం

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ప్రతివారం ప్రజలతో ముఖాముఖి సంభాషణను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.ప్రధాని మన్‌కి బాత్ తరహాలో ఈ కార్యక్రమం చేపట్టే ఆలోచన చేస్తున్నారు.ప్రతి నెలా చివరి ఆదివారం ఉదయం కాగానే ప్రధాన మంత్రి మన్ కీ బాత్ గుర్తొస్తోంది. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ ప్రజలతో ఏదో ఒక రూపంలో నిరంతరం సంప్రదింపులు జరిపి తన మనసులోని భావాలను వ్యక్తీకరించడానికి ఏర్పాటు చేసుకున్న వినూత్న కార్యక్రమం. ఈ తరహాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు సిద్ధమవుతున్నారు.

సంక్రాంతి నుంచి మీతో మీ చంద్రబాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టేదిశగా దీనిపై చర్చలు జరుగుతున్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సిఎం కార్యక్రమం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సిఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు బుధవారం శాసనసభ వేదికగా చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో/ వీడియో విధానంలో దీన్ని నిర్వహించే అవకాశంఉంది. ప్రజలకు జవాబు >>2



## విశాఖలో 7 రెట్లు పెరిగిన వాయు కాలుష్యం

### -డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ తీరంలో వాయు కాలుష్య స్థాయి 7 రెట్లు పెరిగిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు.విశాఖ తీరంలో వాయు కాలుష్యం పై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానమిచ్చారు. వాయు కాలుష్యం జరగకుండా పరిస్థితి మెరుగుకు చర్యలు చేపట్టామన్నారు. పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహమందిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో భారీ పెట్టుబడుల ఆకర్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. పర్యావరణ క్షీణత, కాలుష్య ప్రభావం తగ్గించేందుకు చర్యలు చేపట్టాం. దీనిపై పిసిబి అధ్యయనం చేస్తోంది. 2025 జనవరిలో ఈ నివేదిక వస్తుంది. అది రాగానే విశాఖలో తగిన కార్యాచరణ చేపడతాం.

గ్రీన్ ఎనర్జీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంప్రెస్డ్ బయోగ్యాస్ వినియోగంతో కాలుష్యం తగ్గిస్తాం. థర్మల్ పవన్ ప్రాజెక్టుల ప్లైయాష్ కూడా పొల్యూషన్‌కు కారణం.సిమెంట్ తయారీకి ప్లైయాష్‌వాడి దీన్ని కట్టడిచేస్తాం. విశాఖ, >>2

# సమస్యలపై స్పందించండి

### పార్లమెంటు సమావేశాల్లో అనుసరించవలసిన వ్యూహాంపై చర్చ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు ఉభయ సభల్లోను పార్టీ మార్గదర్శకాలకనుగుణంగా సమస్యలపై స్పందించాలని వైయస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై ఆయన పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు తదితర అంశాలను కూడా పార్లమెంటులో ప్రస్తావించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడబోమని వైయస్సార్సీ ఎంపీలు స్పష్టీకరించారు. సమావేశం తర్వాత ఎంపీలు పిల్లిసుభాష్. తనూజా రాణి, మేడా రఘునాథ రెడ్డి, గొల్ల బాబూరావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై సమావేశంలో చర్చించాం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అన్ని కీలక అంశాలను పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తుతాం. ప్రధానంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలన్న నిర్ణయం వల్ల కలిగే నష్టాన్ని సభలో ప్రస్తావిస్తాం. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం.

ప్రధానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తాం. అలాగే ప్రాజెక్టు పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని, ఆర్ అండ్ ఆర్ నిధులు తక్షణమే విడుదల చేసి ముంపు ప్రాంతవాసులకు న్యాయం చేయాలని కోరుతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని అడ్డుకుంటాం. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. ఢిల్లీలో ధర్నా చేపడతాం. విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా సాధించే విషయంలో ఏ మాత్రం వెనకడుగు వేయబోము. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక సాకారమయ్యేలా మా వంతుగా గట్టి ప్రయత్నం చేస్తాం. ఆ దిశలో కేంద్రంపై ఒత్తిడి



తీసుకొస్తాం. వక్ఫ్ బిల్లుకు సంబంధించి మేం చాలా పట్టుదలగా ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ బిల్లును ఆమోదించే ప్రసక్తి లేదు. దీనిపైనా ఆందోళన చేయాలని మా అధ్యక్షుడు నిర్దేశించారు. మనది సెక్యులర్ దేశం. వక్ఫ్ బిల్లుతో దానికి అర్థం లేకుండా చేస్తే.. ముస్లిం మైనారిటీల తరపున అవసరమైతే పార్లమెంట్‌ను >>2

## ఇంగ్లీషు లేదా తెలుగు మాధ్యమంలో టెన్త్ పరీక్షలు

### గందరగోళానికి తెరవేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి విద్యార్థులు వారి సౌలభ్యాన్ని అనుసరించి తెలుగు లేదా ఇంగ్లిష్ మీడియంలలో పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. పబ్లిక్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో మీడియంని ఎంపిక చేసుకోవచ్చని, ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన వారు కావాలంటే ఆప్షన్ను మార్చుకోవచ్చని సూచించింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 16 తరగతుల వారిని ఒకేసారి ఇంగ్లిష్ మీడియంలోకి మార్చుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2020-21లో ఆదేశాలిచ్చింది. అయితే ఇంగ్లిష్ మీడియం అమలుపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైనందున ఇంగ్లిష్ మీడియం అని వాడకుండా ఒకే మీడియం ఉండాలని ఆదేశించారు.అంటే అనధికారికంగా ఇంగ్లిష్ మీడియమే అన్నట్లు వ్యవహరించారు. ఒక్కో తరగతి ఇంగ్లిష్ మీడియంలోకి మార్చుతున్నట్లు ప్రకటిస్తూ, పదో తరగతిలోకి వచ్చిన విద్యార్థులు ఇంగ్లిష్ మీడియంలోనే పరీక్షలు రాయాలనే నిబంధన పెట్టారు. ఒకే మీడియం అమలు చేయాలని చెప్పడం మినహా ఏ మీడియం అనేది చెప్పకపోవడంతో చాలా పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలను కొనసాగించారు. ఇలా తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసేందుకు >>2



## రాయదుర్గం,మైలవరం, పామిడిలో టెక్స్టైల్ పార్కులు

### - చేనేత మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట వీవర్‌శాలలు, కస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్స్ పార్కుపై టిడిపి ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత సమాధానం చెప్పారు. 2015 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఆసరాగా ఉండేలా ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందుకు 90 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారన్నారు.

తరవాత జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల మాదిరిగా చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్కులో 14 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిర్ణయంపై తాము కోర్టుకువెళ్లి స్టే తీసుకొచ్చి... టెక్స్ టైల్స్ పార్కు భూములను >>2

## మళ్లీ భారీ వర్షాలు

### 24 నుంచి అల్పపీడన ప్రభావం

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. రైతులు తక్షణమే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలు జిల్లాలలో వరి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ప్రత్యేకించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విపత్కర పరిస్థితులను రైతులు ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుండగా, ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందన్న అంచనాలు ఉన్నాయని సిసోడియా తెలిపారు.

మరో రెండు రోజుల్లో ఈ అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోందని, ఫలితంగా ఈనెల 24వ తేదీ నుంచి అల్పపీడన ప్రభావంతో తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వివరించారు.

22-11pg2exHMNWJQE.qxd:22-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1





గురువారం కాగ్ చీఫ్‌గా సంజయ్‌మూర్తిచేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# కాగ్ చీఫ్‌గా సంజయ్‌మూర్తి ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉన్నతవిద్యాశాఖ మాజీ కార్యదర్శి సంజయ్‌మూర్తి కంట్రోలర్ ఆడిటర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంజయ్‌మూర్తిచేత ప్రమాణం చేయించారు. 1989బ్యాచ్ హిమాచల్‌కేడర్ ఐఎఎస్ అధికారిఅయిన మూర్తిప్రస్తుతం ఉన్న గిరిష్‌చంద్రముర్మ స్థానంలో నియమితుల య్యారు. రెండురోజులక్రితమే సంజయ్‌మూర్తిని కాగ్‌గా నిమమిస్తున్నట్లు కేంద్రంప్రకటించింది. గిరిష్‌చంద్రముర్మ పదవీకాలం బుధవారంతో ముగియనున్నది. రాష్ట్రపతిభవన్ గణతంత్ర మండప్‌లో భారత కాగ్‌గా సంజయ్‌మూర్తి ప్రమాణంచేసారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధనకర్, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, వాణిజ్య శాఖ మంత్రి పియూష్‌గోయల్ తదితరప్రముఖులు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఐదేళ్లలో 5 లక్షల ఐటి జాబ్‌లు

>> కేంద్రస్థాయిలో పాలసీ ఫ్రేమ్‌వర్క్ చేయాల్సి ఉంది,దీనిపై కూడా చర్చలు జరుపుతున్నాం.భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు శరవేగంతో ముందుకు సాగుతున్నాయి. సోషల్ ఏకో సిస్టమ్ ఏర్పాటులో భాగంగా భారత్‌లోనే అతిపెద్ద కనె ్వన్షన్ సెంటర్ త్వరలో విశాఖకు రాబోతోంది.దీంతోపాటు వేలాదిగా హాటల్స్ కూడా రావాల్సి ఉంది.ఇటీవలే టూరిజంను ఇండస్ట్రీగా గుర్ ్తించే పాలసీ తెచ్చాం.నేను రెండోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఐటిలో ఉన్న టాప్ 100 కంపెనీలతో ప్రాథమిక చర ్చలు జరిపా,ఖచ్చితంగా విజయం సాధిస్తాం.ఆయా సంస్థలను విశాఖకు రప్పిస్తాం.ఫార్చ్యూన్ 500కంపెనీలు గ్లోబల్ డెలవరీ సెంటర్ల (జిసిసి) ఏర్పాటుకు కొత్త పాలసీ తేవాల్సి ఉంది.దీనిపై కసరత్తు ప్రారంభించాం,వచ్చేనెలలో పాలసీ తెస్తాం. విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ అందుబాటులో కి తేవాల్సి ఉంది.ఇందుకోసం రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో కూడా చర్చిస్తున్నాం.డేటా సెంటర్ పాలసీ-అవుట్ రిచ్- సోషల్ ఏకో సిస్టమ్ కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నాం.ఐటి కంపెనీలకు సంబంధించి ఇన్సెంటివ్స్ పెండింగ్‌లో ఉనా ్నయి.ఇందుకోసం ఇటీవల బడ్జెట్ 500కోట్లు కేటాయించారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకు**

వివిధ సంస్థలు తమ యూనిట్లు ఏర్పాటు చేసేక్రమంలో ఒకనెల లేట్ అయినా తమ అంచనాలు తారుమారు అవుతాయని టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు.అటువంటి సమస్యలు తలెత్తకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఫోకస్ పెట్టాం.పరిశ్రమలకు సంబంధించిన అనుమతులకు సంబంధించి ప్రతివారం ఫాలో అప్ చేస్తున్నాం.రిలయన్స్ బయో ఇంధన సంస్థ 700యూనిట్లు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది.రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబర్చే ఐటి సంస్థలతో పరిచయం ఉన్న ఎమ్మెల్యేలు,ఉన ్నతస్థాయిలో ఉన్న తెలుగువారు తనకు తెలియజేస్తే వారితో చర్చలు జరపడానికి ఎక్కడికి వెళ్ళడానికైనా నేను సిద్ధంగా ఉన్నా..అందరం కలసికట్టుగా మనందరం పనిచేసి రాబోయే ఐదేళ్లలో ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని సాదిద్దాం. ఒకసారి భారీఎత్తున ఐటి పరిశ్రమలు విశాఖకు వస్తే ఏ ప్రభుత్వం వచ్చినా తర్వాత ఏమి చేయలేదు.టైర్-2, టైర్-3 సిటీలకు కోవర్కింగ్ సే ్పస్ ఇచ్చి ఐటి కంపెనీలను రప్పించే విషయంపై కూడా ముఖ్యమంత్రితో చర్చిస్తున్నాం.నేను మంత్రి అయ్యాక అదాని డేటా సెంటర్ ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులతో చర ్చలు జరిపాను.నేషనల్ లేవల్‌డేటా పాలసీ వస్తే రాష్ట్రానికి పెద్దఎత్తున డాటా పరిశ్రమలు,పెట్టుబడులు వస్తాయి. ఇందుకోసం ఐటి హిల్స్‌పై భూముల కేటాయింపుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. రాబోయే 3నెలల్లో కనీసం రెండు డాటా కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశముంది.డాటా సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యంగా సింగపూర్ నుంచి సి ల్యాండింగ్ కేబుల్ రావాల్సి ఉంది.దీనితోపాటు నిక్సీని కూడా విశాఖకు రప్పించడానికి కృషిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచి

>> ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిర్ పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. ఎడ్యుకేషన్ హబ్‌గా సీమను మార్చుతామన్నారు.రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐఐఆర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం...కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు పీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్ట్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చుతాం. 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలును బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై ప్రసంగించిన సీఎం.. ఇదే సమయంలో జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న దారుణాలపైనా చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇతర అంశాలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిఎం చంద్రబాబు విమర్శించారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా.. వాటి మూలాలు ఏపీలోనే ఉండేవని.. వైసీపీ పాలన ఆ విధంగా సాగిందని దుయ్యబట్టారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే టిడిపి ఆఫీసుపైనే దాడికి తెగబడ్డారన్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

**ఇది ఆనందించదగ్గ పరిణామం**

ఇక కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని మంత్రి ఎండీఫరూక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ..రాయలసీమలో హైకోర్టు బెంచ్ ప్రయత్నం ఎంతో ఆనందించదగ్గ పరిణామమన్నారు. వైసీపీ వచ్చాక మూడు రాజధానులు పేరుతో కర్నూలులో న్యాయ రాజధాని అని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. రాయలసీమ వాసులను నిలువునా మోసం చేశారు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. అప్పట్లో 22 మంది ఎంపీలు ఉన్నా హైకోర్టు తరలింపుకు ఎలాంటి చర్య చేయలేదన్నారు. న్యాయరాజధాని కర్నూలు అని జగన్ అంటారని.. అదే జగన్ ఎపి జుడిషియల్ అకాడమీని మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నట్టు జీవో ఇచ్చారని తెలిపారు.

ఈ నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. హామీలకు, ప్రభుత్వ ఉత్తర్వులకు ఆనాడు పొంతన లేదని అన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టే ఆలోచన ఉందని.. అయితే ఆ ఆలోచన విరమించినట్టు 2022 నవంబర్ 25న సుప్రీంకోర్టుకు తెలిపిందన్నారు. తద్వారా జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలి పోయారని చెప్పారు. ప్రజాగళం యత్రలో ఇచ్చిన హామీ మేరకు నిర్ణయం తీసుకొని కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రాసెస్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. దేశంలో వేరు రాష్ట్రాల్లో 16 బెంచ్‌లు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర జనాభా 5 కోట్లు అయితే రాయలసీమలో కోటి 50 లక్షలు మంది ఉన్నారని... విస్తీర్ణం 43శాతం ఉందన్నారు. రాయలసీమ బిడ్డగా సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమకు అందిస్తున్న వరంగా హైకోర్టు బెంచ్‌ని చెప్పుకోవాలని కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## పర్యాటక రంగంలో అద్భుతమైన కార్యక్రమాలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ.నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త టూరిజం పాలసీ ద్వారా పర్యాటక రంగంలో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తెలిపారు.శాసన మండలిలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.నూతన పర్యాటక పాలసీతో పర్యాటక రంగానికి నూతనోత్తేజం వచ్చిందన్నారు. ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ 1గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. పీపీపీ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్న మంత్రి కందుల దుర్గేష్,పెట్టుబడిదారులను ఆకర్షించేలా, రాయితీలు కల్పిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు 56 రోజులు ఆహ్లాదంగా గడిపేలా టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటుటెంపుల్, అడ్వెంచర్, ఎకో టూరిజంలు కలుపుతూ టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటు మంత్రి దుర్గేష్‌చేస్తున్నామన్నారు.టూరిజం సర్క్యూట్ లు, టూరిజం హబ్ లతో రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి దిశగా అడుగులు: మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.9 జిల్లాల్లో 774 కి.మీల పరిధిలో ప్రతి జిల్లాకొక పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. 25 టూరిజం సర్క్యూట్‌లు రూపొందించామని వెల్లడించిన మంత్రి దుర్గేష్., తద్వారా ఎకో, క్రూయిజ్,టెంపుల్, బీచ్, రిలీజియస్, వెల్ నెస్, అగ్రి టూరిజంలు అభివృద్ధి చేస్తామన్నారు.



ఢిల్లీ మాజీ సిఎం కేజ్రివాల్ బంగ్లా నవీకరణకు భారీగా ఖర్చు చేసినందుకు బిజెపి కార్యకర్తలు నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం

# మరో రెండు అత్యున్నత విదేశ పురస్కారాలు

**జార్జిటౌన్, నవంబరు 21:** భారత ప్రధానినరేంద్రమోడీకి ఆఫ్రికా ఖండంలోని గయానా, డొమినికా దేశాలు తమ దేశ అత్యున్నత పురస్కారాలను ప్రకటించాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలో భారత్ తమ దేశాలనువ్యాక్సిన్‌తో ఆదుకున్న తీరుకు గౌరవార్థం ఈ పురసానకరాలు ప్రకటించాయి. కేవలం ఈ రెండుదేశాలకే కాకుండాప్రపంచంలోని అనేక దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్‌ను సరఫరాచేసి మోడీ ప్రపంచదేశాల పౌరులను రక్షించారని అన్నారు. ప్రస్తుతం గయానాలో పర్యటిస్తున్న ప్రధానిమోడీ ఆదేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆలీ చేతులమీదుగా "ది ఆర్డర్ ఆఫ్‌ఎక్సెలెన్స్" పురస్కారం అందుకున్నారు. తనకు లభించిన గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమని ఈ సందర్భంగా ప్రధానిమోడీ పేర్కొన్నారు. అంతకుముందు ప్రధానికి రిపబ్లిక్ ఆఫ్ డొమినికా దేశం కూడా దేశ అత్యున్నత పురస్కారాన్ని అందించింది. ఇండియా కారికామ్ సదస్సు సందర్భంగానే డొమినికా దేశం అధ్యక్షురాలు సిల్వేనీబర్టన్ చేతులమీదుగా 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' పురస్కారాన్ని అందుకున్నారు. కొవిడ్‌కాలంలో అందించిన మానవతా సాయానికిగాను డొమినికా భారత్‌ను మరిచిపోలేదని, ఆదేశంతో తమ ద్వైపాక్షిక బంధం మరింత బలపడేవిధంగా ఆ భారత ప్రధానిని సముచితంగా సత్కరించుకోవడం తమ దేశ బాధ్యత అని సిల్వేనీ అన్నారు. ప్రధాని తనకు లభించిన పురస్కారాలు భారతప్రజలకు అందించిన గౌరవ పురస్కారాలని అన్నారు. ప్రధాని స్కెరిట్‌మాట్లాడుతూ ఆపత్సమయంలో భారత్ తమకు 70వేల డోసుల ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ సరఫరాచేసిందని, అదే జీవనాధారంగా దేశానికి లభించిందని ప్రధాని స్కెరిట్ మోడీ సేవలను కొనియాడారు.

# సమస్యలపై స్పందించండి

>> స్తంభింపచేస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు నాటి నుంచి మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, ఆస్తుల విధ్వంసం, హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియా పోస్టులు సాకుగా చూపుతూ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి దారుణంగా వేధిస్తున్నారు. పోలీస్ కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై వేర్వేరు చోట్ల కేసులు నమోదు చేస్తున్నారు. ఒకరిద్దరిపై ఏకంగా 15 కేసులు నమోదు చేయడం, కూటమి ప్రభుత్వ కక్షసాధింపునకు నిదర్శంగా నిలుస్తోంది. ఇంత తీవ్రమైన దారుణాలు గతంలో ఎన్నడూ చూడలేదు. మరో వైపు టిడిపికి చెందిన సోషల్ మీడియా పెడుతున్న దారుణమైన పోస్టలపై మా పార్టీ నాయకులు సాక్ష్యాధారాలతో సహా, ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎక్కడా పోలీసులు స్పందించడం లేదు. కనీసం కేసు కూడా నమోదు చేయడంలేదు. ఈ విషయాలనుకూడా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావిస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు, చట విరుద్ధమైన అరెస్టుల వ్యవహారాన్ని జాతీయ స్థాయిలో అన్ని పార్టీల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ వివరించారు.

## వాయు కాలుష్యం

>> గుంటూరులో ఘన వ్యర్థాలతో విద్యుత్ తయారీ చేపడుతున్నాం. దీన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాం. విశాఖలో కాలుష్య నివారణ చర్యలపై తగు చర్యలు తీసుకుంటాం అనిపవన్ కల్యాణ్ చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశంపై అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టంగా చెబుతున్నామన్నారు. ప్రైవేటీకరణ వద్దని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు చెప్పారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 429887
2nd Prize Rs.7000/- 19201
3rd Prize Rs.3500/-
06176 10750 12074 18447 45547
46957 67095 77524 83321 94625
4th Prize Rs.200/-
0837 0952 1637 2031 3539
4453 4706 7283 7409 8976
5th Prize Rs.100/-
2916 3742 3781 6669 8594
8873 8990 9204 9256 9429
6th Prize Rs.50/-
0168 1986 3808 5327 6470 8008
0263 2077 3895 5361 6512 8149
0278 2125 3902 5429 6521 8233
0298 2202 4255 5557 6540 8254
0475 2249 4307 5617 6575 8290
0479 2336 4319 5697 6594 8426
0502 2463 4384 5737 6715 8466
0506 2570 4385 5762 6864 8574
0785 2599 4565 5772 6985 8817
0835 2668 4598 5819 7174 9010
0840 2871 4676 5941 7218 9177
0859 2932 4695 6131 7252 9468
0998 2942 4828 6221 7260 9497
1511 2964 4959 6278 7435 9639
1604 3152 5010 6279 7746 9741
1660 3235 5115 6421 7847
1943 3408 5147 6439 7921

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 262928
2nd Prize Rs.7000/- 73093
3rd Prize Rs.3500/-
04909 30020 32773 36973 37119
51585 76276 78612 79984 99963
4th Prize Rs.200/-
1567 1892 1991 2549 3494
4844 5724 6279 7306 7321
5th Prize Rs.100/-
0438 1258 1507 1580 2219
2505 6421 6713 8411 9730
6th Prize Rs.50/-
0011 0947 2802 4670 6949 8876
0085 0970 2919 5121 7096 9075
0090 1001 3001 5182 7276 9124
0209 1017 3070 5186 7313 9190
0296 1390 3072 5222 7368 9380
0442 1570 3323 5291 7503 9458
0550 1602 3407 5302 7617 9659
0678 1743 3424 5327 7640 9691
0679 1795 3511 5487 7679 9742
0695 2040 3585 5678 7741 9768
0728 2140 3759 5929 7892 9795
0748 2225 3959 5963 7998 9797
0834 2270 3974 6118 8169 9849
0844 2585 4050 6553 8251 9917
0859 2594 4084 6588 8408 9951
0873 2662 4396 6617 8674
0933 2787 4514 6894 8765

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 645896
2nd Prize Rs.7000/- 41318
3rd Prize Rs.3500/-
02470 02734 05224 05901 48444
49362 52073 63137 92009 96298
4th Prize Rs.200/-
0054 0285 1664 2184 2514
6380 7071 7475 7673 8427
5th Prize Rs.100/-
0186 0965 1056 2357 2457
3374 4505 4782 8111 9927
6th Prize Rs.50/-
0094 2382 3888 5320 7105 8810
0238 2653 4181 5351 7234 8824
0247 2681 4189 5372 7284 9008
0846 2841 4322 5435 7393 9058
1139 3026 4369 5565 7539 9079
1236 3038 4408 5570 7602 9085
1602 3107 4432 5800 7813 9212
1770 3171 4547 5860 8077 9239
1790 3217 4687 5885 8157 9299
1859 3247 4689 5887 8189 9410
1921 3423 4699 5890 8287 9605
1969 3471 4774 6214 8347 9637
2025 3573 4972 6373 8412 9768
2087 3679 5003 6554 8441 9776
2139 3708 5182 6717 8545 9798
2330 3835 5185 6798 8606
2365 3881 5251 6981 8731

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 639154
2nd Prize Rs.7000/- 33204
3rd Prize Rs.3500/-
02774 27200 33942 35692 51451
66991 68477 86778 87038 91559
4th Prize Rs.200/-
1044 3906 4596 5761 6204
6353 6636 7689 7764 7926
5th Prize Rs.100/-
0323 2761 3037 3105 3413
5856 8076 8147 9300 9512
6th Prize Rs.50/-
0019 1564 3624 4859 7262 9079
0147 1573 3634 5020 7408 9122
0248 1801 3697 5032 7409 9221
0281 1970 3791 5047 7503 9301
0343 1977 3871 5534 7517 9324
0554 1998 3909 5617 7582 9493
0645 2024 3913 5671 7748 9503
0842 2214 4275 5755 7942 9516
0923 2514 4292 5919 8082 9540
1025 2647 4316 6036 8166 9708
1047 2784 4365 6118 8170 9732
1082 2809 4367 6211 8273 9775
1131 2918 4457 6434 8443 9819
1148 3116 4562 6743 8518 9982
1239 3153 4739 6862 8547 9986
1374 3313 4834 6926 8855
1425 3327 4845 6946 8983

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 368467
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
05679 18882 32821 43715 54413
56923 58945 70569 73843 78652
4th Prize Rs.200/-
0067 2091 2191 2848 3530
3963 4078 4898 5475 7691
5th Prize Rs.100/-
0040 1533 2989 2995 4489
5076 5666 8240 8482 9618
6th Prize Rs.50/-
0286 1751 3307 5056 6460 8126
0305 1894 3369 5115 6462 8142
0307 1906 3417 5252 6500 8171
0367 1953 3418 5332 6571 8180
0506 1972 3564 5549 6581 8202
0551 2032 4115 5635 6584 8736
0642 2183 4166 5646 6642 9060
0905 2198 4366 5662 6673 9184
0999 2344 4591 5672 6785 9341
1184 2405 4632 5825 6863 9363
1404 2419 4699 6206 7054 9388
1516 2466 4749 6243 7134 9475
1545 2555 4781 6267 7380 9591
1565 2599 4787 6309 7398 9825
1567 3134 4824 6407 7605 9933
1659 3235 4856 6437 7625
1742 3283 4930 6438 7659

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 215281
2nd Prize Rs.7000/- 58246
3rd Prize Rs.3500/-
12508 28422 63308 76027 82278
86631 86852 91487 92408 96499
4th Prize Rs.200/-
1780 2670 2744 2798 5298
5322 5379 5573 7276 8844
5th Prize Rs.100/-
0175 2206 3017 3519 3607
6018 6236 7119 7347 9368
6th Prize Rs.50/-
0042 2020 3636 5026 6521 8758
0064 2259 3664 5188 6970 8854
0388 2318 3757 5433 7053 8971
0490 2376 3806 5578 7087 8982
0689 2409 3832 5616 7292 8985
0784 2446 3873 5765 7422 9028
0802 2655 3901 5785 7668 9093
0847 2684 3943 5959 8133 9095
1136 2975 4001 5960 8174 9107
1262 3010 4053 6043 8185 9150
1459 3124 4364 6195 8200 9306
1604 3138 4526 6206 8290 9465
1693 3259 4559 6301 8476 9838
1722 3462 4564 6445 8489 9907
1751 3541 4571 6466 8546 9936
1772 3604 4754 6513 8618
1913 3617 4768 6519 8666

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 633125
2nd Prize Rs.7000/- 91904
3rd Prize Rs.3500/-
44618 53655 55512 56616 65134
67224 67892 84843 85412 86758
4th Prize Rs.200/-
0463 1711 2015 2064 2149
3057 3062 3789 5024 7522
5th Prize Rs.100/-
0272 3589 4217 4742 5194
5585 6373 7062 7634 9510
6th Prize Rs.50/-
0207 2249 3683 5692 7319 8781
0273 2303 3948 5724 7349 8785
0419 2542 4086 5862 7572 8851
0618 2556 4118 6127 7604 8970
0840 2605 4197 6216 7643 8978
0895 2636 4327 6357 7696 9044
1132 2735 4519 6399 7753 9089
1325 2783 4553 6484 7798 9145
1455 2785 4659 6709 7845 9176
1469 2828 4892 6759 8050 9314
1508 2829 5006 6907 8131 9378
1583 2860 5044 6910 8206 9387
1724 3003 5065 6912 8367 9518
1999 3032 5312 6943 8389 9864
2027 3340 5431 6955 8419 9927
2058 3415 5441 6983 8603
2115 3669 5685 7234 8621

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 644190
2nd Prize Rs.7000/- 80618
3rd Prize Rs.3500/-
12242 17522 21282 28587 35718
35729 59076 59319 71343 75948
4th Prize Rs.200/-
0530 0973 2055 2245 3137
3289 3529 3853 3946 6290
5th Prize Rs.100/-
0153 0646 1291 1613 6306
6902 7780 8673 9325 9398
6th Prize Rs.50/-
0022 1441 3195 4485 6632 7839
0089 1528 3258 4820 6693 8031
0091 1699 3281 4866 6792 8089
0140 1956 3516 5157 6796 8239
0206 1987 3663 5159 7120 8331
0257 2018 3796 5174 7199 8656
0430 2357 3882 5313 7264 8946
0472 2449 3908 5413 7268 8960
0486 2597 4043 5567 7315 8994
0580 2639 4142 5581 7374 9172
0785 2644 4147 5833 7392 9270
1009 2646 4175 5933 7496 9593
1025 2746 4227 5993 7509 9700
1054 2773 4249 6132 7527 9800
1102 2914 4251 6349 7577 9825
1354 2959 4361 6553 7622
1419 3099 4479 6584 7716

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 629535
2nd Prize Rs.7000/- 05662
3rd Prize Rs.3500/-
10072 10464 14733 32291 47671
69421 76184 77641 88608 97505
4th Prize Rs.200/-
0143 0497 0590 1457 1829
2933 6437 8263 8501 9752
5th Prize Rs.100/-
3280 3825 5799 5942 6466
7561 7855 8431 8737 8777
6th Prize Rs.50/-
0212 1712 2955 4696 7256 8784
0218 1800 2967 4727 7297 8919
0551 1876 3144 4834 7390 8963
0621 1968 3469 4877 7467 9013
0840 1978 3715 4883 7607 9047
0857 2008 3725 5090 7666 9121
0865 2028 3804 5190 7809 9141
1036 2077 3912 5439 7862 9199
1141 2278 4036 5873 7920 9200
1203 2357 4067 6572 7970 9461
1312 2387 4083 6681 8089 9520
1420 2493 4122 6685 8172 9586
1421 2601 4137 6780 8174 9864
1580 2707 4188 6789 8505 9943
1596 2792 4231 6799 8519 9992
1606 2795 4457 6924 8687
1643 2934 4609 7241 8746

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 867672
2nd Prize Rs.7000/- 54929
3rd Prize Rs.3500/-
04675 05465 18485 39065 57859
60330 71531 80929 93720 94225
4th Prize Rs.200/-
0949 1838 3556 4433 5863
5930 8958 9018 9502 9839
5th Prize Rs.100/-
1322 1343 1848 1971 2597
3351 3553 5496 5622 6502
6th Prize Rs.50/-
0034 2656 4379 5774 7471 8686
0692 2688 4430 6095 7526 8711
0738 2790 4533 6139 7625 8720
0775 2827 4587 6199 7680 8751
0878 2838 4601 6246 7783 8834
1027 3363 4708 6274 7830 8989
1059 3476 4857 6377 7858 9180
1220 3508 4966 6416 7974 9298
1233 3550 5029 6461 8058 9478
1301 3551 5049 6744 8113 9580
1303 3687 5050 6791 8117 9620
1366 3776 5079 6935 8297 9656
1792 3792 5181 6952 8458 9789
2220 4048 5224 7002 8488 9817
2404 4270 5604 7100 8508 9938
2460 4303 5643 7182 8581
2577 4347 5705 7235 8666

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 173137
2nd Prize Rs.7000/- 95400
3rd Prize Rs.3500/-
16698 27577 38971 49704 51509
62301 62405 73633 84319 95209
4th Prize Rs.200/-
0145 0806 2096 2282 3364
4661 7410 8641 9275 9447
5th Prize Rs.100/-
2698 2721 2845 4593 5212
6251 6707 7362 7373 7522
6th Prize Rs.50/-
0014 0995 2548 4452 6715 8323
0081 1022 2724 4479 6722 8348
0090 1094 2744 4914 6741 8448
0107 1294 2771 4969 6928 8465
0152 1388 2959 5111 7021 8680
0209 1396 3020 5544 7022 8751
0266 1452 3288 5609 7092 8805
0267 1626 3440 5786 7119 9148
0391 1703 3664 5872 7574 9169
0393 1704 3731 5897 7708 9247
0475 1741 3907 5942 7713 9250
0530 1956 3923 5944 7744 9374
0552 2070 4003 6075 7803 9386
0663 2260 4042 6092 7822 9444
0728 2286 4168 6187 7884 9894
0916 2350 4210 6336 7942
0991 2389 4234 6365 8115

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 494208
2nd Prize Rs.7000/- 83681
3rd Prize Rs.3500/-
15577 26395 37470 37920 48701
59341 59906 61838 72629 72966
4th Prize Rs.200/-
0694 2183 3013 3069 3593
5144 6540 7777 9656 9808
5th Prize Rs.100/-
0210 2444 2669 4197 7373
7793 7954 8452 9020 9613
6th Prize Rs.50/-
0022 2128 3804 5453 6919 7884
0028 2193 3830 5518 6946 7932
0049 2242 3915 5759 7010 7992
0356 2520 3961 5815 7182 8130
0429 2545 3998 5895 7378 8502
0439 2715 4128 5997 7385 8630
0451 2719 4395 6199 7401 8745
0480 2815 4443 6393 7439 8792
0798 3014 4449 6405 7517 8857
1086 3018 4599 6427 7595 8963
1173 3247 4638 6603 7628 9041
1411 3282 4743 6626 7690 9109
1673 3344 4921 6732 7785 9379
1758 3370 5069 6744 7811 9775
1815 3422 5215 6806 7818 9854
1859 3501 5284 6864 7847
2026 3671 5365 6913 7859


# టెక్స్‌టైల్ పార్కులు

>> కాపాడామన్నారు. 2014- 19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎమ్మిగనూరులో కచ్చితంగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, ఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని మంత్రి స్పష్టంచేశారు. చీరాలలో హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్ పార్కులు ఎమ్మిగనూరుతో పాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్ తో పాటు టెక్స్ టైల్స్ పార్కు కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు. చేనేతలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న లక్ష్యంతో...దూరదృష్టితో 2014-19లో రాష్ట్ర వ్యాప్తంగా టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. తరవాత వచ్చిన జగన్ వాటిని అభివృద్ధి చేయకపోగా, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరే అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. 90 శాతం సబ్సిడీతో నేతన్నలకు పనిముట్లు మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ వీవర్ శాల ఏర్పాటు చేసి... చేనేతలకు అండగా నిలిచారని మంత్రి సవిత తెలిపారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలలు ఏర్పాటు చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి వీవర్ శాలల ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థల సాయంతో కేంద్ర ప్రభుత్వ నుంచి నేతన్నల సంక్షేమానికి కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకురాబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయబోతున్నామన్నారు. ధర్మవరంలో మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు రూ.30 కోట్ల నిధులను కేంద్రం నుంచి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరుకు కృషి చేశారన్నారు. చేనేత రంగానికి, నేతన్నకు తమ ఎన్డీయే ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకురానుందని మంత్రి సవిత వెల్లడించారు.

# ప్రజలతో ముఖాముఖికి సిఎం సిద్ధం

>> దారిగా ఉండేలా పాలన అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని సీఎంగా తాను కూడా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమానికి వెళ్తానని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వ 150 రోజుల పాలన గురించి ఎమ్మెల్యేంతా నియోజకవర్గాల్లో తిరిగి ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. పీ4 ద్వారా పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్టనర్షిప్ ద్వారా పేదల జీవన ప్రమాణాల్ని మార్చే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఏపీ దేశంలో నెంబర్ 1గా ఉండాలన్నది తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ చేయలేకపోవటం వల్ల 4 లక్షల ఎకరాలకు నీరివ్వలేని పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. అందుకే వాటి నిర్వహణను కూడా సక్రమంగా చేపట్టాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని గుంతలు పడిన రహదారులకు మరమ్మత్తులు నిర్వహణ చేయాల్సి ఉందన్న సిఎం ఆ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలన్నది ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వెల్లడించారు.

# తెలుగు మాధ్యమంలో టెన్త్ పరీక్షలు

>> అవకాశం ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు కోరడంతో ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదికి అనుమతివ్వాలని నిర్ణయం తీసుకుంది.

**రికార్డుల్లోనే ఇంగ్లిష్ మీడియం:**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పదోతరగతి చదువుతున్న వారు 6.20 లక్షల మంది ఉండగా, ఇప్పటి వరకు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌లో 4.94 లక్షల మంది విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఇందులో 39 వేలకుపైగా విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు రాస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లోనూ ఇంగ్లిష్ మీడియం అమలవుతున్నట్లు రికార్డుల్లో నమోదు చేసింది. క్షేత్రస్థాయిలో తరగతులు, బోధనను పట్టించుకోకుండా ఒకే మీడియం అంటూ పేర్కొంది.విద్యార్థులకు ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇస్తున్నందున చాలాచోట్ల తెలుగులోనే పాఠాలు చెప్పగా, విద్యార్థులు మాతృభాషలోనే చదువుకున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల్లో విద్యార్థులు ఎలా రాసినా మార్కులు ఇచ్చేశారు. ఒకేసారి తెలుగు మీడియం నుంచి ఇంగ్లిష్ మీడియంలోకి మార్పు చేయడంతో వీరు అభ్యసనకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఈ బ్యాచ్ విద్యార్థులు పదో తరగతికి రావడంతో ఇంగ్లిష్‌లో చదివి, ఇంగ్లిష్‌లో పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబరు 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబరు 21 వరకు చెల్లించుకోవచ్చని సంచాలకులు ప్రకటనలో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి సా.6.08
ఆశ్లే సా.5.09
వర్జ్యం : ఉ.5.13-6.55
దు.ఉ.8.39-9.24, 2) మ.12.24-1.09
శుభసమయం: ఉ.6.00-7.15
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు. దూరప్రయాణాలు.

**వృషభం:** నూతన వస్తులాభం. పుణ్య క్షేత్రాల సందర్శనం. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం. ఆస్తి తగాదాలు పరిష్కార దశ చేరు కొంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకొంటారు. రుణ బాధలు తప్పవు. మానసిక అశాంతి.

**సింహం:** రాజకీయ నాయకులకు సన్మానాలు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అతిథుల నుండి శుభవార్తలు.

**కన్య :** తొందరపాటు మాటలు తగదు. ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఎదురై చికాకు పెడతాయి.

**తుల :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. మానసిక ప్రశాంతత.

**మకరం:** స్వల్ప ఆరోగ్య సమస్యలు ఎదురై అధిగమిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. ధనలాభం.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం :** కళా, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని కలిసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు

**తిరుపతి క్రీడ, నవంబర్ 21, ప్రభాతవార్త** భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయక మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని ఏపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకి ఆయన పుష్పగుచ్చం అందించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ క్రీడారంగం అభివృద్ధిపై చర్చించారు. క్రీడారంగం అభివృద్ధికి సహకరించాలని శాప్ చైర్మన్ రవినాయుడు మంత్రిని కాకినాడ, అమరావతి ప్రాంతాల్లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (ఎన్ఎస్ఓఇ) ఏర్పాటు, తిరుపతిలో స్టేట్ లెవల్ ఖేలో ఇండియా రెసిడెన్షియల్ స్పోర్ట్స్ సెంటర్ నిర్మించాలని కేంద్ర సహాయ మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీలో స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపిన ప్రతిపాదనల అమలు, అలాగే క్రీడాకారులకు స్పోర్ట్స్ రైల్వే కన్సెషన్ ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఏపీ క్రీడాభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు మాజీ సీఎం జగన్ ఎక్స్‌వేదికగా తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితి గతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రూ. 3,767.48 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వేట నిషేధ సమయంలో దాదాపు 1,23,519 మత్స్యకార కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం. సబ్సిడీపై డీజిల్‌లు అందించాం. ఇలాంటి ఎన్నో కార్య క్రమాలు చేపట్టాం. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగ పుత్రులందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు.

# రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తి స్థాయిలో నిర్మూలన చేస్తాం



## ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.. - హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తి స్థాయిలో నిర్మూలన చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై చర్యల గురించి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన హోంమంత్రి అనిత పలు అంశాలు తెలిపారు,..2019 - 2024 మధ్య రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు విచ్చలవిడిగా పెరిగాయన్నారు. .గంజాయి, బ్లేడ్ బ్యాచ్ కట్టడికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ల అసాంఘీక కార్యకలాపాలను కూకటివేళ్లతో పెకలించడానికి ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది....యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అడిషనల్ డిజీపీ స్థాయి వ్యక్తిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నాం. దీనిపై కేబినెట్ లో ఆమోదం కూడా జరిగింది....ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం....బ్లేడ్ బ్యాచ్ నేరస్థులను గుర్తించి ప్రొఫైలింగ్ చేస్తున్నాం. నేరస్థులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నాం, అనుమానిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన వల్ల రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందని శాసనసభలో హోంమంత్రి అనిత వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టే అంశంపై శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమండ్రి), రెడ్డప్పగారి మాధవి రెడ్డి(కడప), సుందరపు విజయ్ కుమార్ (యలమంచిలి) అడిగిన ప్రశ్నలకు ఆమె గురువారం జరిగిన సభలో సమాధానం ఇచ్చారు. 201419 ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పాలనతో పోలిస్తే 2019 24 మధ్య వైసీపీ ప్రభుత్వ హాయాంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గంజాయిని పెంచి పోషించిందని ఆరోపించారు. గత ఐదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ఏనాడూ గంజాయిపై ఒక్క రివ్యూ కూడా చేయలేదని విమర్శించారు. అందుకే ఏజెన్సీ ఏరియాల నుంచి చిన్నపిల్ల స్కూల్ బ్యాగుల్లోకి గంజాయి వచ్చి చేరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఒక తల్లి, తన బిడ్డను తీసుకొచ్చి నారా లోకేష్ గారిని కలిసి గంజాయి బారిన పడిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి గుర్తు చేశారు. గంజాయి వల్ల తమ జీవితాలు ఎంత నాశనమయ్యాయో ఆ తల్లి నాడు లోకేశ్ కి వివరిస్తూ కన్నీరు పెట్టిన సంగతిని ప్రస్తావించారు. అప్పుడే మంత్రి నారా లోకేష్ గారు.. అధికారంలోకి రాగానే గంజాయిపై దృష్టి పెట్టాలని నిర్ణయించారన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి కట్టడిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.గంజాయి రవాణా రాష్ట్రమంతటా జరుగుతున్నా..వైసీపీ పాలనలో చెక్ పోస్టుల్లో కనీసం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని హోంమంత్రి మండిపడ్డారు. కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెక్ పోస్టులు పెంచడంతో పాటు.. నిరంతర పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. దానివల్లనే ఐదు నెలల పాలనలో సుమారు 25 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగలిగామన్నారు. 916 మందిపై కేసులు కూడా నమోదు చేసినట్టు స్పష్టం చేశారు. తాజాగా రాజమండ్రిలో ఒక ఫార్మాసిస్ట్.. జైల్లో ఉన్న నిందితుడికి గంజాయి అందించిన ఘటనలో నిఘా అధికారులు అతన్ని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపించడమే అప్రమత్తతకు ఒక ఉదాహరణగా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో గంజాయి నేరస్థులపై పీడీ యాక్టులతో పాటు వారి ఆస్తులు స్వాధీనం చేసుకునేలా కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి నిర్మూలన కోసం ఇప్పటికే 469 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆ స్పెషల్ ఫోర్స్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక బడ్జెట్‌ను కూడా కేటాయించామన్నారు. మిగిలిన శాఖలతో సంబంధం లేకుండా గంజాయి నిర్మూలనలో సర్వాధికారాలు కల్పించామన్నారు. రాబోయే రోజుల్లో గంజాయిని పూర్తిగా అరికడతామని సభలో హోంమంత్రి ప్రకటించారు.

గంజాయి నిర్మూ లనకు యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి వ్యక్తిని టాస్క్ ఫోర్స్ కు పర్యవేక్షణ అధికారిగా నియమించేందుకు ఇటీవల కేబినెట్ ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడిన ఘనత సిఎం చంద్రబాబుది



### - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం,నవంబర్ 21,ప్రభాతవార్త :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై స్వాగతిస్తున్నామని గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమకు పెద్దపీట వేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాయలసీమ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా మని బిసి సంక్షేమ శాఖమంత్రి సవిత అన్నారు. రాయలసీమ ప్రజల మనోభావాలకు పెద్దపీట వేస్తూ హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని తీరా మ్మనం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నారు. సీమ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయంచేసి జగన్ రాయలసీమ ద్రోహిగా నిలిచారు. కానీ సీమప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గత ప్రభుత్వంలో తరలిపోయిన పరిశ్రమలు మళ్ళీ రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. సత్యసాయి జిల్లాలో మడకశిర మండల కేంద్రంలోని ముదా రాయన హల్లి గ్రామంలో కళ్యాణి స్ట్రాటిజిక్ సిస్టమ్ లిమిటెడ్ ను ఏర్పాటు చేయబోతున్నారు.

ఈ పరి శ్రమతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. గత వైసీపీ పాలనలో వేధింపులు తాళలేక తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి రప్పించడానికి సీఎం చంద్రబాబు నాయుడు విశేష కృషిచేస్తున్నారన్నారు.

## విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీ రూపకల్పన : ఐటి మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేసామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆయన అసెంబ్లీ ప్రశ్నోత్తకాల సమయంలో విశాఖపట్నంలో ఐటీ అభివృద్ధిపై శాసనసభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదం కూటమి ప్రభుత్వానిదని లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు తేవడమే తన టార్గెట్ అని చెప్పారు. అదే సమయంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చామని గుర్తుచేశారు. దాని కోసమే డేటా సెంటర్ పాలసీనీ కూడా రూపకల్పన చేశామని ఆయన వివరించారు. గత ప్రభుత్వ పాలనలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు సంబంధించిన ఒక్క కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. వైఎస్సార్సీపీ హ యాంలోని ఐటీ మంత్రి గుడ్డుకోడి అంటూ వ్యాఖ్యలు చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాల్లో ఏపీ ఐటీ మంత్రి ఇలా ఉంటారా అంటూ కూడా గతంలో కొందరు మాట్లాడారన్నారు. గడచిన ఐదు నెలల్లో చాలా ఐటీ సంస్థలతో సమావేశాలు నిర్వహించామని లోకేశ్ తెలిపారు. ఖిమూడు నెలల్లో టీసీఎస్ సంస్థ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నాం. డేటా సెంటర్లు హైదరాబాద్, ముంబయి, చెన్నై లో మాత్రమే ఉన్నాయి. డేటా సెంటర్లపై 300 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తున్నాం. టీడీపీ తెచ్చిన డేటా సెంటర్ పాలసీ ప్రకారం అవి వస్తే విశాఖ ప్రపంచ డేటా సెంటర్ అయి ఉండేది.ఖి అని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీ కంపెనీలు రావాలంటే సామాజిక మౌలిక సదుపాయాలు కూడా ఉండాలి. అందుకే భోగాపురం లాంటి అంతర్జాతీయ విమాత్వరలోనే రాష్ట్రంలో ఐటీ పాలసీ కూడా తీసుకురానున్నాం. అదానీతో పాటు కొన్ని కంపెనీలు విశాఖకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డేటా సెంటర్లకు సంబంధించిన ఓ జాతీయస్థాయి ఫ్రేమ్ వర్క్ రూపకల్పన జరుగుతోంది. వచ్చే మూడు నెలల్లో విశాఖలోని ఐటీ హిల్స్పై డేటా సెంటర్లు వస్తాయి. నిక్సీ సంస్థతో మాట్లాడుతున్నాం, సింగపూర్ నుంచి సీ ల్యాండింగ్ ఇంటర్నెట్ కేబుల్ తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నాంఖి అని లోకేశ్ వ్యాఖ్యానించారు. టీసీఎల్, ఫాక్స్కాన్ సంస్థలన్నీ రాయలసీమ ప్రాంతానికే వచ్చాయని లోకేశ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఐఐటీ సహా వివిధ సంస్థలు ఇక్కడ నెలకొల్పాయని గుర్తుచేశారు.



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

## పోలీసుల సమక్షంలోనే అదాని కంపెనీపై ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గీయుల దాడి

### - వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

**సచివాలయం,నవంబర్ 21,ప్రభాతవార్త :** పోలీసు అధికారులు ఉండగానే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు ఆదాని కంపెనీపై దాడి చేయడం సిగ్గుచేయడాన్ని తెలిపారు. అసెంబ్లీ మీడియా వద్ద మాట్లాడుతూ....జమ్మలమడుగు నియోజకవర్గంలో ఆదాని కంపెనీ ద్వారా 400ఎకరాల్లో 5వేల కోట్ల వ్యయంతో పంప్డ్ హైడ్రో స్టోరేజి ప్రాజెక్టు ఏర్పాటుకు గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోగా పనులు కూడా ప్రారంభమయ్యాన్నారు. ఆ ప్రాజెక్టు పనులకు సబంధించి కొంతమేరకు సిఎం రమేష్ కంపెనీకి సబ్ కాంట్రాక్టు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సోదరులు 100మందికిపైగా అనుచరులతో కలసి వెళ్ళి ఆక్కడ హడావిడి చేసి ఆదాని కంపెనీ క్యాంపు కార్యాలయంపై దాడి చేయడంతో పాటు సీఎం రమేష్ కంపెనీకి చెందిన మిషినరీ ని కూడా ద్వంసం చేయడం జరిగిందన్నారు. జగన్ తీసుకువచ్చిన ప్రాజెక్టుకు సంబంధించిన దానిపై వారిని డబ్బులు అడిగేందుకు ఆదినారాయణ రెడ్డి నీకు సిగ్గులేదాని అనిప్రశ్నించారు.


అంతేగాకసీఎం రమేష్‌ను అడిగే దమ్ము ధైర్యం నీకుందా అని ప్రశి న్నించారు. వందలమందితో కలసి వెళ్ళి ఆదాని కంపెనీపై దాడి చేస్తుంటే పెద్దఎత్తున పోలీసులు ఉన్నా వారు అడ్డుకోలేదని చెపా ్పరు.

ఈ సంఘటనపై ఆదాని కంపెనీ పోలీసులకు ఫిర్యాదు చేస్తే పైగా వైసీపి వారు మాపై దాడిచేశారని ఆదినారాయణరెడ్డి మీడియాలో చెప్పడం ఎంత వరకు సబబని అన్నారు.

## విజన్ డాక్యుమెంట్‌తో తిరుమల మోడల్‌టౌన్‌గా అభివృద్ధి

### - భక్తులకు సౌలభ్యంగా పుట్‌పాత్‌లు అభివృద్ధి - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు....దేవదేవుడ ు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలను ప్రపంచంలోనే మోడల్‌టౌన్‌గా అభివృద్ధి చేయనున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించి తదనుగుణంగా తీర్చిదిద్దనున్నామన్నారు. కొండపై భక్తులు నడిచి వెళ్ళేందుకు అనువుగా పుట్‌పాత్‌లు ఆదునీకంగా నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే తిరుమలలో దాతల కట్టించిన అతిథిగృహాలు, విశ్రాంతి గృహాలకు ఉన్న పేర్లు తొలగించి దేవుడి పేర్లను పెట్టాలని సూచించామన్నారు. తిరుమలపుణ్యక్షేత్రం ప్రాధాన్యతను, రెట్టింపవుతున్న భక్తుల సంఖ్యతో రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టనున్న మోడల్‌టౌన్ అభివృద్ధిగురించి గురువారం సాయంత్రం మీడియాప్రతినిధులతో టిటిడి ఇఒ శ్యామలరావు పలు అంశాలను వివరించారు. తిరుమలను ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో మోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. హిందువుల ధార్మికసంస్థ తిరుమలను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా డిజైన్లు రూపొందించాలన్నారు. ఇందుకోసం విజన్‌డాక్యుమెంట్ తక్షణ అవసరం అని, టిటిడికి అర్బన్ డెవపల్‌మెంట్ టౌన్‌ప్లానింగ్



వింగ్‌ను ఏర్పాటు చేయనున్నామని ఇఒ తెలిపారు. ఇందులో భాగంగా తిరుమలలో పాదచారులకు అనుకూలంగా పుట్ పాత్‌లను మార్చడంతోబాటు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు . కొన్ని పాతకాటేజీలతోబాటు బాలాజీ ఆర్టీసి బస్టాండ్‌ను కూడా కొత్తగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మౌళిక సదుపాయాలు రూపొందించాలనే ఆలోచన కూడా ఉందన్నారు. ఇందుకు టౌన్‌ప్లానింగ్‌లో నిపుణులైన రిటైర్డ్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌ను సలహాదారుగా నియమించామన్నారు. తిరుమలలో మరింతగా ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ప్రస్తుతం ఉన్న 150 కాటేజీలకు పేర్లు పెట్టి, వాటినే కాటేజీ దాతలు ఎంపిక చేసుకుని పేర్లను మార్చేలా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుందని ఇఒ తెలిపారు. 2019వ సంవత్సరంలో తిరుమల మాస్టర్‌ప్లాన్‌లో కొన్ని లోపాలు ఉన్నాయని, వాటిని మార్పుచేస్తామన్నారు. పార్కింగ్‌కు సౌకర్యంగా మల్టీలెవల్ కారు పార్కింగ్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. తిరుమలలో నిర్మాణంలో ఉన్న భవనాలను టౌన్‌ప్లాన్ విభాగం పరిశీలిస్తుందన్నారు. కొండపై ఇష్టానుసారం నిర్మాణాలు జరిగితే తిరుమలను మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయడం కష్టమవుతుందన్నారు. గతంలో తిరుమలలో శారదాపీఠం ఇష్టానుసారంగా భవనాన్ని నిర్మించిందని, దాన్ని కూడా టిటిడి స్వాధీనం చేసుకుందని ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## సిసిఎల్ఎ, తహసీల్దార్‌లకు కృతజ్ఞతలు

### - రాష్ట్ర విఆర్ఒ సంఘ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాత'వార్త' :** ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న సుమారు 18మంది గ్రామ రెవెన్యూ అధికారులకు, కేడర్ స్ట్రెంత్, ప్రాబ్లంతో సుమారు తొమ్మిది నెలల నుండి జీతాలు లేక ఇబ్బందిపడుతుంటే ఈ సమస్యపై సిసిఎల్ఏ వారి దృష్టికి ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా తహసీల్దార్ పి సుగుణ కృషితో సిసిఎల్ఏ జి జయలక్ష్మి , కేడర్ స్ట్రెంత్ ఇబ్బందులు లేకుండా ఆదేశాలివ్వడంపై హర్షం వెలిబుచ్చారు.

# తిరుమల సమాచారం

## తిరుమల తరహాలో తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### - భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలు - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు తరహాలోనే తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టాలైన గజవాహనం, గరుడ వాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ పంచమీతీర్థంకు విచ్చేసే అశేష భక్తులకు



అసౌకర్యం లేకుండా సేవలందిస్తామన్నారు. పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఎప్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులతో కలసి విస్తృత ఏర్పాట్లు, సౌకర్యాలపై సమీక్షించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమీతీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయ మాఢవీధుల్లో హోల్డింగ్ పాయింట్లలో ఉండి వేచివుండే భక్తులకు మంచినీరు. అల్పాహారంతోబాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. పారిశుధ్యం విషయంలో టిటిడి ఆరోగ్యశాఖ సిబ్బంది, తిరుచానూరు పంచాయతి అధికారులతో సమన్వం చేసుకోవాలన్నారు. వైద్యవిభాగం అధికారులు ప్రధమచికిత్సా కేంద్రాలను ,అంబులెన్స్‌లను సిద్దంగా ఉంచుకునేలా చూడాలన్నారు. భక్తులందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా సిబ్బంది సేవలందించాలన్నారు. ఆలయం మాఢవీధులు సుందరంగా తీర్చిదిద్దేపనులు వేగంగా చేయాలన్నారు.

## విమానప్రయాణికులకు అదనపు శ్రీవాణి టిక్కెట్లు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు విమానంలో వచ్చే ప్రయాణీకుల సౌలభ్యం కోసం జారీచేస్తున్న శ్రీవాణిట్రస్ట్ దర్శనాల కోటాను టిటిడి పెంచింది. ఇప్పటివరకు రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వందటిక్కెట్లు కేటాయిస్తున్న టిటిడి అధికారులు అవసరాల నిమిత్తం మరో వంద టిక్కెట్లను రేణిగుంట విమానాశ్రయంలో జారీచేసేలా చూస్తున్నారు. గురువారం ఉదయం నుండి ఈ అదనపు టిక్కట్ల కోటాను టిటిడి విడుదల చేసింది. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కోటాను పెంచాలని తాజాగా టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయించారు.

దీనిపై అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో తిరుపతి విమానాశ్రయంలో ఇకనుండి రోజుకు 200 శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి,

ప్రయాణీకులు విమాన బోర్డింగ్ టిక్కెట్ ఆధారంగా ఈ టిక్కెట్లు పోందవచ్చు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధాకృష్ణ కృపాసాగర్, ఒడిశా ఎంపి భాస్కర్‌రావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి** తెలుగుప్రజలు అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. ప్రజలకు అన్ని విధాలా మంచిజరగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధాకృష్ణ కృపాసాగర్, ఒడిశా ఎంపి భాస్కర్‌రావు ప్రార్థించారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## దుకాణాల లైసెన్స్‌లు డిజిటలైజేషన్

### - అనధికారిక దుకాణాలపై చర్యలు - టిటిడి అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,నవంబర్ 21ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు తమ వంతుగా సేవలందించేందుకు ఏర్పాటైన పలు రకాల దుకాణాలు లైసెన్స్ ఉన్నవారే నడుపుకోవాలని, ఒకే లైసెన్స్‌పై రెండుమూడు చోట్ల వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. కొండపై దుకాణాల



లైసెన్స్‌లను త్వరలోనే డిజిటలైజేషన్ చేయడం వల్ల ఇలాంటి అక్రమాలు అరికట్టవచ్చున్నారు. ఒక దుకాణానికి కేటాయించిన లైసెన్స్‌పై రెండుమూడుప్రాంతాల్లో దుకాణాలు నడుపుకుంటున్నారని ఫిర్యాదులు అందాయని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలోని డిఎంబిరోడ్డు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ అన్నపూర్ణహోటల్ భవనం శిధిలావస్థకు చేరుకుందని, దాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నివేదికల తరువాత నిర్ణయం తీసుకుంటామన్నారు తిరుమలలో దుకాణాలు, వ్యాపారులు నిర్ణీత ధరలకే భక్తులకు వస్తువులు, ఆహారపదార్థాలు విక్రయించాలన్నారు. అధిక ధరలు విక్రయించినా, నాణ్యత పాటించకపోయినా వారిపై కఠిన చర్యలు తప్పదన్నారు.

## తిరుమల హోటల్‌లో అగ్నిప్రమాదం

### కార్మికురాలికి గాయాలు

**తిరుమల,నవంబర్21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం నడుస్తున్న ప్రైవేట్ హోటళ్లలో జాగ్రత్తలు, భద్రతా చర్యలు నామమాత్రమే. గురువారం మద్యాహ్నం తిరుమలలోని నందక విశ్రాంతి భవనం వద్ద ఉన్న ఓ పాస్టుపుడ్‌సెంటర్‌లో గ్యాస్‌లీకేజీ మంటలు వ్యాపించాయి. వెం టనే అక్కడ ఉన్న వాటికి మంటలు తాకడతం ఓ పెద్దప్ర మాదం జరి గింది. కార్మి కురాలు పచ్చి కాపల్లంకు చెందిన కవిత(45) తీవ్ర గాయాలకు గురైంది. సమాచారం అందు కున్న అగ్ని మాపక సిబ్బంది చేరుకుని మంటలను అదు పుచేశారు. గాయ పడిన మహిళను రుయాకు తరలిం చారు.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (AI) విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
No.APSHCL/2024/Vol-I/2024-25/DB-AEE/ తేది: 18.11.2024
పని పేరు: నెల్లిమర్ల (అర్బన్) యొక్క లేఅవుట్ కాలనీలో అంచనా విలువ: రూ. 2,50,000/-తో జారాజాపుపేటకు నీటి సరఫరా ఏర్పాటు. స్వీకరణకు చివరి తేదీ / సమయం: 04.12.2024 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విజయనగరం
DIPR.No.14643/CL/Advt/1/1/2022-23, తేది: 21.11.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నెం.82/2024-25, తేది: 13.11.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, (పి.ఆర్.ఐ.) డివిజన్, టెక్కలి పరిధిలో 3 పనుల నిమిత్తం రూ.30.00 లక్షల అంచనాతో ఆన్‌లైన్ టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్లు తేది: 22.11.2024 తదుపరి ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.apeprocurement.gov.in నందు లభ్యమగును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ (పి.ఆర్.ఐ) డివిజన్, టెక్కలి
DIPR.No.14622/CL/Advt/1/1/2022-23, తేది: 21.11.2024

22-11pg6exHMNWJQE.qxd:22-11pg6exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1



# యువతలో నైపుణ్యం పెంచడానికి ఎన్‌సిసి తోడ్పడుతుంది: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఎన్‌సిసి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కాకినాడ బెటాలియన్ రాయచోటి లో ఎన్‌సీసీ యూనిట్. అధికారులు కలుసుకున్నారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారితో కల్నల్ మోహన్ అగర్వాల్,లెఫ్టినెంట్ కల్నల్ అనిల్ కుమార్ మెహ్రా సమావేశమయ్యారు.. వ్యక్తిగత క్రమశిక్షణ, నాయకత్వం, ఆత్మవిశ్వాసం వంటి అంశాల పెంపొందించడంలో ఎన్‌సీసీ యూనిట్లు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ లోని మంత్రి కాంపు కార్యాలయంలో విదిది కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో సమావేశమయ్యారు. రాజమండ్రి లో 15 నుంచి 20 ఎకరాల భూమి కేటాయింపుకు సహకరించి విదిది అకాడమీ ఏర్పాటుకు ఆవశ్యకతను మంత్రికి వివరించారు. ఎన్‌సీసీ సాధించిన విజయాలు మరియు కార్యక్రమాల గురించి చర్చించారు. క్యాడెట్‌ల అందించిన ఆదర్శప్రాయమైన సహకారాన్ని, ముఖ్యంగా ఇటీవల విజయవాడ వరదల సమయంలో వారి సహాయ చర్యలు, సామాజిక సేవ, సమాజ అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొన్నందుకు మంత్రి వారిని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కల్నల్ రితిన్ అగర్వాల్, లెఫ్టినెంట్ కల్నల్ అనిల్ కుమార్ మెహ్రా, శిక్షణ అధికారి ఎన్‌సిసి క్యాడెట్‌లను అంబాసిడర్‌లుగా చేర్చామని తెలిపారు. మంత్రి హామీ ఇచ్చి దేశ నిర్మాణంలో విదిది పాత్రను ప్రశంసించారు. రాయచోటి కేంద్రంగా విదిది యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ విదిది గ్రూప్ కమాండర్ కి మంత్రి సూచన చేశారు. అలాగే రాయలసీమ లో విదిది అభివృద్ధి కోసం విభాగపరమైన సహకారం అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

# వైద్యవిద్యను ధ్వంసం చేసింది జగన్ ప్రభుత్వమే!



## - రూ. 8540 కోట్లకు గాను 1400 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు :మంత్రి సత్యకుమార్‌యాదవ్

**విజయవాడ, నవంబర్ 21,ప్రభాత వార్త ప్రతినిధి:**వైద్య విద్యలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చిందే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి గురువారం శాసనమండలిలో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులకు తమను ప్రాయశ్చిత్తం చేయమనడం అసంబద్ధమన్నారు. తమకు ఇస్తామన్న ఎంబిబిఎస్ సీట్లను వద్దని పేర్కొంటూ జాతీయ వైద్య మండలికి ప్రభుత్వం లేఖ రాసిన విషయం వాస్తవమేనా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ అటువంటిదేమీ లేదన్నారు. ఇస్తామన్న వైద్య కళాశాలల్ని వద్దనే సమస్యే లేదన్నారు. రెండో విడతలో పులివెందుల కళాశాలతో పాటు మదనపల్లి కళాశాల విషయంలో కూడా రూ.475 కోట్లకు గాను రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, మార్కాపురం కళాశాలకు రూ.475 కోట్లకు గాను రూ.46 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఆదోని కళాశాల విషయంలో కూడా కేవలం 10 శాతం నిధుల్ని మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. గత ప్రభుత్వం వైద్యకళాశాలల నిర్మాణాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తే ఇప్పుడెలా మొదలుపెట్టగలమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అనాలోచిత, లోపభూయిష్టమైన విధానాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రూ. 8540 కోట్లకు గాను రూ.1400 కోట్లను మాత్రమే ఖర్చు చేసి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసాన్ని సృష్టించి, వైద్య విద్య చదవాలనుకున్న పేదల కలల్ని ఛిద్రం చేసిందన్నారు. మొదటి విడత కాలేజీలతో పాటు, రెండో విడతలోని పులివెందుల వైద్య కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా..అని వైసిపి సభ్యులనుద్దేశించి మంత్రి ప్రశ్నించారు. పైగా మాపై బురదజల్లడం సమంజసం కాదన్నారు. విజయనగరం వైద్య కళాశాలకు రూ.500 కోట్లు నాబార్డు నిధుల్ని కూడా కేవలం రూ.103 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఆ జిల్లా ప్రజాప్రతినిధులు, మంత్రులకు అక్కడి వైద్య కళాశాల పురోగతి తెలుసుకోలేని స్థితిలో ఉన్నారా అని మంత్రి ప్రశ్నించారు. గతేడాది ప్రారంభించిన రాజమండ్రి వైద్య కళాశాల విషయంలో కూడా ఇదే జరిగిందని, రూ.475 కోట్లకు గాను కేవలం రూ.28 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అరకొర సౌకర్యాలతో వైద్య కళాశాలల్ని ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రెండో సంవత్సరానికొచ్చిన వైద్య విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి గదుల్లేవని, షెడ్లు వేసి పాఠాలు చెప్పాల్సిన దౌర్భాగ్యం నెలకొందన్నారు. మెడికల్ కాలేజీ అన్నా, వైద్య విద్య అన్నా గత ప్రభుత్వానికి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. హాస్టళ్లు, ల్యాబులు, బోధనా సిబ్బంది, పరికరాలు, మౌలిక సదుపాయాలు లేకుండా వైద్య కళాశాలల్ని ఎలా ప్రారంభించారో ఆశ్చర్యం కలుగుతోందన్నారు. పులివెందుల వైద్య కళాశాలలో 47.5 శాతం బోధనా సిబ్బంది లేరని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 320 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే పులివెందులకు వెళ్లేందుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంకు చెందిన రూ.400 కోట్లను గత ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.

# మంచి పార్లమెంటేరియన్‌గా వ్యవహారిస్తున్న డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ :జనసేన

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి పార్లమెంటేరియన్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ స్పష్టం చేసింది. పార్టీ పరంగా జనం మధ్యకు తీసుకుని వెళ్ళిన సిద్ధాంతాలను ఆచరిస్తూ, ప్రతిసమస్య పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని వెల్లడించింది.ఆయన సభా వ్యవహారళిపై ప్రత్యేక సమాచార లేఖను ఈ రాత్రి విడుదల చేసింది.అసెంబ్లీ ఉభయ సభలో ఆయన అంశాలపై అధ్యయనంపవన్ అంటే ఓ వ్యక్తికాదు.. తుపానే అని ప్రధాని మోదీ అన్న మాటలు వాస్తవమే. చిన్న గాలితెమ్మెర వలే మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం ఏపీలో రాజకీయ ప్రభంజనమే సృష్టించింది. ఓ పెనుతుపానుగా మారి వైకాపా అరాచక ప్రభుత్వాన్ని కూల్చేసింది. రాజకీయ సునామీ అంటే ఏమిటో జగన్ సర్కారుకు తెలిసొచ్చేట్లు చేసిందనేది అందరికీ తెలిసిన విషయమే. తాజాగా బుధవారం జరిగిన అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ అద్భుతమైన ప్రసంగం చేశారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన పరిపాలనా మార్పు, ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనుభవజ్ఞుత అవసరాన్ని గుర్తు చేస్తూ ఆయన మాట్లాడిన అంశాలు తీవ్ర సంచలనమై చర్చనీయాంశానికి దారితీశాయి. అసెంబ్లీలో వారు అనుసరించిన అణుకువ తీరుకు రాజకీయాలలో తల పండిన నేతలు సైతం అబ్బురంతో ముచ్చటపడ్డారు. సీఎం చంద్రబాబుకు మాట ఇస్తున్నానని.. మేం చేయాల్సిన పనులపై ఆదేశాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ కోరడం విశేషం. సీఎం చంద్రబాబు విజన్‌కు తగ్గట్టు పనిచేస్తామని.. సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబు సీఎంగా ఉండాలని.. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. అనుభవాలను పాఠాలుగా. సమర్థులైన నాయకుడు ఉంటే ఎలా ఉంటుందనేది చంద్రబాబును చూసి తెలుసుకోవచ్చని పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో ప్రశంసించారు. విజయవాడ వరదల సమయంలో అధికార యంత్రాంగాన్నని దగ్గర ఉండి నడిపిన తీరు అభినందనీయమని ...తెలుగు వారు ప్రపంచ వ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబు ముఖ్య కారణమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలు వచ్చాయని .. ప్రతినెల ఒకటో తేదీన కూటమి ప్రభుత్వంలో వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు ఈ ప్రభుత్వానికి సవాల్ గా మారాయని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేశామని గుర్తుచేస్తూ... కూటమి ప్రభుత్వం తెచ్చిన ప్రత్యక్ష మార్పుపై జనసేనాని స్పష్టతనిచ్చారు.

# ఆర్‌ఆర్‌బి పరీక్షలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 21,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్ఆర్‌బి) నిర్వహించే వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆర్ఆర్‌బి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ-కర్నూలు-హుబ్లీ ప్రత్యేక రైళ్లు : హుబ్లీ నుండి కర్నూలు వెళ్లే నెంబర్ 07315 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,27వ తేదీల్లో హుబ్లీ నుండి రాత్రి 8.15గంటలకు బయలుదేరి,గదగ్ 9-25/30,కొప్పల్ 10-28/30,హోస్పేట్ 11-05/15,తోరణగల్లు 11-45/50,బళ్లారి 01-40/45,గుంతకల్లు 02-50/55,డోన్ తెల్లవారుజామున 04-45/50,కర్నూలుకు మరుసటిరోజు ఉదయం 6గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07316ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25,26,27,28వ తేదీల్లో కర్నూలు నుంచి ఉదయం 7.30గంటలకు బయలుదేరి,డోన్ 09-00/05,గుంతకల్లు 10-45/55, బళ్లారి మధ్యాహ్నం 12-00/05,తోరణగళ్లు 12-35/40,హోస్పేట్ 01-10/20, కొప్పల్ 01-50/53, గదగ్ 02-48/52,హుబ్లీకు సాయంత్రం 04-15గంటలకు చేరుకుంటుంది. గుంటూరు-సికింద్రాబాద్-గుంటూర్ ప్రత్యేక రైళ్లు : గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07101,ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,29వ తేదీల్లో గుంటూరు నుంచి ఉదయం 08-10గంటలకు బయలుదేరి సికింద్రాబాద్‌కు సాయంత్రం 04-15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07102ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి ఈ నెల 24,25,26,28,29వ తేదీల్లో సాయంత్రం 05-45గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంటూరుకు తెల్లవారుజామున 02-00గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో మంగళగిరి,విజయవాడ,కొండపల్లి,మధిర,ఖమ్మం,డోర్నకల్, మహబూబాబాద్,కె సముద్రం,వరంగల్లు,ఖాజీపేట,జనగామ,

ఆలేరు,భువనగిరి,చర్లపల్లి, మౌలాలి స్టేషన్లలో నిలుస్తాయి. కరీంనగర్-కాచిగూడ-కరీంనగర్ ప్రత్యేక రైళ్లు : కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07103ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,28వ తేదీల్లో కరీంనగర్ నుంచి ఉదయం 06-00గంటలకు బయలుదేరి,కాచిగూడకు మధ్యాహ్నం 02-00గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07104ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,28వ తేదీల్లో కాచిగూడ నుంచి మధ్యాహ్నం 03-00గంటలకు బయలుదేరి రాత్రి 11-15గంటలకు కరీంనగర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో గంగాధర,లింగంపేట్,జగిత్యాల, కోరట్ల,మెట్ పల్లి,మొర్తాడ్,ఆర్మూర్, నిజామాబాద్,కామారెడ్డి, అక్కన్నపేట,వడియారం,మనోహరబాద్, మెడ్చల్,బోలారం,మల్కాజ్‌గిరి, సితాఫల్ మండి స్టేషన్లలో నిలుస్తాయి. నాందేడ్-తిరుపతి-నాందేడ్ ప్రత్యేక రైళ్లు : నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07105ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23న,నాందేడ్ నుంచి మధ్యాహ్నం 12-35గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 06-25గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

# ఏడాదిలోగా హైకోర్టు బెంచి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

## - శాసనసభలో మంత్రి లోకేష్

**మంగళగిరి, నవంబర్ 21,ప్రభాతవార్త :** రాయలసీమ ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా యువగళం పాదయాత్రలో తాను మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ప్రకటించానని, అందులో ప్రధానమైన హైకోర్టు బెంచిని కర్నూలులో ఏరా ్వటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఐటి ,విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బెంచ్ ఏర్పాటుకు న్యాయ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానం పై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజల చిరకాల కోరిక హైకోర్టు బెంచ్‌ని ఏడాదిలోగా ఏరా ్వటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.గత టిడిపి ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ అభివృద్ధి జరిగింది.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, యూనివర్సిటీలు, పెట్టుబడులు టిడిపి హయాంలోనే వచ్చాయి.తెలుగుగంగ నుంచి ఇతర సాగునీటి ప్రాజెక్టుల కోసం నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు పెద ్దఎత్తున నిధులు కేటాయించి పూర్తిచేశారు. 2014-19నడుమ చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చారు.అనంతపురానికి కియా మోటార్ ్స,అనుబంధం సంస్థలుతెచ్చి పెద్దఎత్తున ఉపాధి కల్పించారు.



సభలో మాట్లాడుతున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

# దేవాలయాల దాడులపై కమిటీ వేయాలి

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 21ప్రభాతవార్త** గత వైసీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు చేసి విధ్వాంసాలు సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం సభలో ఆయన గత ప్రభుత్వ హయాంలో జరిగిన అనేకమైన దాడులు, విద్వాంసాల్లో అతి ముఖ్యమైన దేవాలయాలపై దాడుల అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటివరకు శాసనసభలో అన్ని దాడుల కోసం విద్వాంసాల కోసం చర్చలు జరుగుతున్నాయని కాని మన సనాతన ధర్మంలో మన హైందవ సాంప్రదాయాన్ని పాటిస్తున్న మన హిందువు దేవాలయాలైన సుమారు 250దేవాలయాలపై గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు జరగడం బాధాకర మన్నారు. అందులో ప్రత్యేకమైన రామతీర్థాలు శ్రీరాముని విగ్రహం శిరస్సును తుంచివేయడం అలాగే దుర్గాదేవి దేవాలయంలో రథంపై ఉన్న మూడు సింహాలను మాయం చేయడంతో పాటు పిఠాపురం, అంతర్వేధి, కాకినాడ దేవాలయాల్లో దాడులు, విద్వాం సాలకు పాల్పడటం ఎంతో బాధను కలిగిం చిందన్నారు. దేవాలయాలపై దాడులు ఎవరు చేసారూ... ఎవరు చేయించారూ... దీని వెనుక ఎవరున్నారనే కోణంలో చూస్తే దీని వెనుక పెద్ద మాఫియా ఉందనే భావన కలుగుతోందని ఆయన పెర్కొన్నారు. మన సనాతన ధర్మమైన హిందూ సాంప్రదాయన్ని దెబ్బతీయాలని, అవమానించాలనే ఉద్దేశ్యంతో చేసిన కుట్రగా భావించి మన సభలో ఈ అంశంపై ప్రత్యేకమైన చర్చ జరిపి దీనిపై ఒక కమిటీ వేసి సిఐడీ, సీబీఐకి అప్పగించి హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతీసేలా కుట్రపన్ని విద్వాంసాలు సృష్టించి దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

# సీమ మీదుగా తిరిగే ప్యాసింజర్ రైళ్లకు కొత్త నంబర్‌ల కేటాయింపు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 21,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులకు ప్రస్తుతం అమలులో ఉన్న రైలు నెంబర్‌లను మార్పులు(సవరిస్తు) చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే ఏడాది 2025 జనవరి 1నుంచి ఈ కొత్త నెంబర్లతో రైల్వే శాఖ రైలు సర్వీసులను నడపనుంది. సీమలో తిరిగే రైళ్లకు కేటాయించిన కొత్త నెంబర్ల వివరాలు ఇలా వున్నాయి. నంద్యాల-రేణిగుంట-నంద్యాల మధ్య తిరిగే ప్యాసింజర్ రైలు కొత్త నెంబర్ 77211/12,గుంతకల్లు-డోన్-కర్నూలు-గుంతకల్లు 77203/04,డోన్-గుత్తి-డోన్ 77205/06, డోన్-కర్నూలు 77207,నంద్యాల- కర్నూలు-నంద్యాల 77210/09, గుంతకల్లు- హిందూపురం- గుంతకల్లు 77213/14, గుంత కల్లు-రాయచూర్-గుంతకల్లు 77201/02,తిరుపతి-, హుబ్లీ-తిరుపతి 57401/02, తిరుపతి-కదిరి-దేవరపల్లి-తిరుపతి 57402/03,గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు 57404/03,బోధన్-కాచిగూడ-గుంతకల్లు 57414/12, గుంతకల్లు-కాచిగూడ-బోధన్ 57411,గుంతకల్లు-చిక్‌జాజుర్-గుంతకల్లు మధ్య తిరిగే ప్రతే ్యక ప్యాసింజర్ రైలు సర్వీసులకు 57415/16 నెంబర్లను కేటాయిం చినట్లు తెలిపారు.

# గ్యాస్ లీక్: అగ్నికి ఆహుతైన 15 లక్షల ఆస్తి

**విడవలూరు,(నెల్లూరు) నవంబర్ 21, ప్రభాతవార్త** మండల ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బంగారం, నగదు, దస్తావేది పత్రాలు, గృహ పరకరణాలు అగ్నికి ఆహుతై సుమారు 15 లక్షలు ఆస్తి నష్టం కలిగిందని బాధితులు పాపం గారి నాగరాజు, సుజాతమ్మలు తెలిపారు. కూలి పనులు చేస్తూ రూపాయికి రూపాయి కూడా పెట్టి ఇల్లు నిర్మాణం పనులు చేసుకుంటున్నాం ఈ క్రమంలో ప్రక్కనే రేకులతో ఇల్లు ఏర్పరచుకున్నాం బుధవారం రాత్రి బంధుమిత్రుల ఇంటికి వెళ్ళగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీక్ అయి శబ్దం వచ్చి మంటలు చెలరేగి పోయాయి. స్థానికుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి మంటలను అదుపు చేశారు. అప్పటికే నూతన ఇంటి నిర్మాణం స్లాబ్ కొరకు దాచుకున్న డబ్బు బూడిదైపోయి , బంగారం కరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు కట్టుబట్టలతో వీధిన పడ్డ బాధితుల కుటుంబాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదుకోవాలని కోరుతున్నారు. టిడిపి యువ నాయకులు మీనంగారి బాబు, సర్పంచ్ మేకల ప్రసన్న,ఎంపీటీసీ అక్కయ్య గారి బుజ్జమ్మ, పరామర్శించారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పై ప్రభుత్వ తీరులో స్పష్టత లేదు

## - శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి



సచివాలయం, నవంబర్ 21,ప్రభాతవార్త : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ప్రభుత్వం చెబుతున్న సమాధానంపై స్పష్టత లేదని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు.ప్రైవేటీకరణ లేదంటూనే కూటమి ప్రభుత్వం అడుగులు మాత్రం అటువైపే పడుతున్నాయి.విశాకస్టీల్ ప్లాంట్ కార్మికుల జీతాలు కూడా నిలిపివేశారు. గతంలో 4,000మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తే వారు తిరగబడడంతో వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.500మందిని డిప్యూ టేషన్‌పై పంపాలని చూస్తున్నారు. కొంతమందని విఆర్‌కు వెళ్ళాలని ప్రతిపాదన చేశారు.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కూటమి ప్రభుత్వ ఎంపిలపై ఆధారపడి ఉంది.కాబట్టి కేంద్రానికి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ డెడ్‌లైన్ పెడితే ఈ విషయంలో ఖచ్చితంగా వెనక్కి తగ్గుతుంది.సీ ్టల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గకపోతే మద్దతు ఉపసంహరించు కుంటామని చంద్రబాబు, పవన్ చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీ ఈ విషయంపై అనౌన్స్‌మెంట్ చేయాలి.

# వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్న రైతులు



**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలు ఈ నెల 23 నుంచి తుఫాను ప్రకటనతో రైతుల్లో ఆశ చిగురిస్తుంది.గురువారం వెలువడిన ప్రకటనలో ఈ నెల 23 నుంచి ఐదురోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. సాధారణంగా నవంబర్ మాసం చివరిలో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో రైతులు వరుణుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం ప్రకటించిన అల్పపీడనం తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ముందు నుంచి అప్రమత్తం చేస్తుండటంతో అధికారులు పరుగులు తీసి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల మొదటి వారమే బంగాళా ఖాతంలో ఏర్పడ్డ తుఫాను సమృద్ధిగా వర్షం కురుస్తుందని భావించిన రైతులకు నిరాశ మిగిల్చింది. ఈ ఏడాది నవంబర్ మాసంలో వర్షాలు అంతంత మాత్రంగా ఉంది. సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు కాలేదు.అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 232 మి.మీలు కాగా 310 మి.మీలు నమోదై రైతుల్లో వ్యవసాయంపై ఆశలు రేపింది. .నవంబర్ సాధారణ సగటు వర్షపాత 332 మి.మిలు వర్షం కురవాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు సగంకూడా నమోదు కాలేదు.నెలలో మూడు భాగాలు పూర్తి అయ్యింది. అయితే సాధారణంగా ఇక్కడ నవంబర్ వర్షపాతం చివరి మూడు రోజుల్లో కురుస్తుంది. ప్రస్తుతం బంగాళా ఖాతంలో అల్పపీడనంతో వర్షాలని ప్రకటించారు.ఈ అల్పపీడనం అయినా కాపాడుతుందో లేదో అని రైతులు ఎదురు చూస్తున్నారు. శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలో అక్టోబర్ నెలలో కురిసిన వర్షాలతోఎటు చూసినా రోడ్లు ధ్వంసమయ్యాయి. శ్రీకాళహస్తిలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యాపాళెం, సత్యవేడు మండలాల్లో ఎటు చూసినా ధ్వంసమైన రోడ్లుతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్టోబర్ మాసంలో వర్షంతో కొందరు నార్లు పోసుకున్నారు. మరి కొందరు నాట్లు వేస్తున్నారు. ఈ నెల అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి.కానీ సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు. దాంతో వ్యవసాయ పనులు స్థంభించాయి. నార్లు పోసుకున్న రైతులు నాట్లుకు అవకాశం లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక నాట్లుకు సిద్ధం చేసుకున్న పైరు మురిగిపోతున్నాయి. నాట్లకు వర్షం అడ్డంకిగా మారింది.

# హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన రాంగోపాల్‌వర్మ

## - తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని పిటిషన్‌లో పేర్కొన్న ఆర్జీవి

ఒంగోలు, ప్రభాతవార్త :దర్శకుడు రాంగోపాల్‌వర్మకు మాజీ సీఎం జగన్ మద్దతు పలికారు. ఇటీవల రాంగోపాల్‌వర్మకు పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపధ్యంలో జగన్ ఘాటుగా స్పందించారు. జగన్ స్పందించిన కొద్ది క్షణాలకే రాంగోపాల్‌వర్మకు పోలీసులు దిమ్మ తిరిగే షాకిచ్చారు. దర్శకుడు రాంగోపాల్‌వర్మ వైసీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియా వేదికగా ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లపై పోస్టులు పెట్టారన్నది ఆరోపణ. అలాగే వ్యూహం సినిమా సమయంలో మార్ఫింగ్ ఫొటోలతో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారింది. వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా యాక్టివ్‌లపై కన్నెర్ర చేసిన విషయం తెలిసిందే. ప్రధానంగా సోషల్ మీడియా వేదికగా మహిళలను వ్యక్తిగతంగా వేదించిన ఏ ఒక్కరిని వదిలి పెట్టకుండా పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పేరు కూడా తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో పలు మార్లు వివాదస్పద రీతిలో పోస్టులు పోస్టు చేశారన్నది అభియోగం. అయితే ఈ క్రమంలో రాంగోపాల్ వర్మ గతంలో చేసిన పలు పోస్టులపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా అందింది. ఈ ఫిర్యాదుతో పోలీసులు హైదరాబాద్ వచ్చి నోటీసులు ఇచ్చి విచారణకు హాజరు కావాలని కోరారు. రాంగోపాల్ వర్మ మాత్రం తనకున్న వ్యక్తిగత పనుల నిమిత్తం నాలుగు రోజులు గడువు కోరుతూ ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబుకు వాట్సప్ ద్వారా విన్నవించారు. అయితే తాజాగా సీఐ శ్రీకాంత్‌బాబు కూడా ఈ నెల 25న పోలీసుల ముందు విచారణకు హాజరు కావాలని మరో మారు ఆర్జీవికి వాట్సప్ నెంబరుకు నోటీసులు పంపించారు. ఇలా రాంగోపాల్ వర్మ వర్సెస్ పోలీసులకు నోటీసుల పర్వం సాగుతున్న క్రమంలో మాజీ సీఎం జగన్ స్పందించారు. గురువారం నాడు ముందస్తు బెయిల్‌కు రాంగోపాల్ వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నట్లు సమాచారం. దర్శకుడు రాంగోపాల్ వర్మ సినిమా తీయడమే తప్పు అన్నట్లుగా కేసులు నమోదు చేస్తున్నారు. వర్మ చేసిన సినిమాకు సెన్సార్ బోర్డు అప్పుల్లో ఉందన్న విషయాన్ని గమణించాలని జగన్ కోరారు. రాంగోపాల్‌వర్మను అక్రమంగా అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, మీకు అనుకూలంగా సినిమాలు తీస్తే మంచిదని ఒకే అని ప్రశ్నించారు. ఈ కామెంట్‌తో రాంగోపాల్ వర్మకు జగన్ మద్దతు తెలిపినట్లే నని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మొత్తం మీద ఈనెల 25న విచారణకు హాజరు కావాలన్న పోలీసుల నోటీసులకు రాంగోపాల్ వర్మ ఎటువంటి సమాధానం ఇస్తారో వేచిచూడాల్సిందే. విచారణకు దుమ్మా కొడితే ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ ఏ చర్యలు తీసుకుంటారన్నది కూడా ప్రశ్నార్ధకంగా మారింది. అయితే గురువారం నాడు కోర్టులో ముందస్తు బెయిల్ కోసం తనపై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తారని బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారన్నది సమాచారం.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు : బాబాకు విశేష పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళుకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు.ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు.ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా . ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురు వారం షోడషా భిషేకాలు నిర్వహించారు. ఉ నుంచి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వ హిం చారు. అనం తరం పాలు,



పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణా భారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

22-11Pg5.qxd:22-11Pg5.qxd 1/1/02 6:19 AM Page 1



# కసబ్‌పై విచారణ అంతా పారదర్శకమే

## యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ముంబయి దాడుల ఉగ్రవాది అజ్మల్‌కసబ్ విచారణను కూడా అత్యంత పారదర్శకంగా భారత్ నిర్వహించిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యలుచేసింది. తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి జమ్ముకాశ్మీర్ వేర్పాటువాదనేత యాసిన్‌మాలిక్ విచారణ కొనసాగిస్తామని స్పష్టంచేసింది. సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు అభయ్ ఓకా, అగస్టీన్ జార్జి మైయిష్‌లు సిబిఐ దాఖలుచేసినపిటిషన్‌పై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత సెప్టెంబరు 20వ తేదీ జమ్ములోని దిగువకోర్టు మాలిక్‌ను భౌతికంగా ఒక కేసులో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు పర చాలని ఆదేశాలు జారీచేసింది. ముఫ్తీముహ్మద్ సయీద్‌కుమార్తె రుబైయ్యా సయీద్ కిడ్నాప్ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ విచారణకు రావాల్సిందేనని ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులపై సిబిఐ పిటిషన్ దాఖలుచేసింది. ఉగ్రవాదనేత హాఫీజ్‌తో కూడా యాసిన్‌కు సంబంధాలున్నాయని, అనేకసార్లు పాక్‌కు వెళ్లి ఆతడినికలిసాడని సిబిఐ వాదనలు వినిపించింది. ఆతడిని భౌతికంగా హాజరుపరిచేందుకు వీలులేదని అందువల్ల వర్చువల్‌గానే కొనసాగించాలనికోరింది. అయితే బెంచ్ న్యాయమూర్తులు మాత్రం జమ్ముకాశ్మీర్‌లో ఇంటర్నెట్ సదుపాయంకూడా సరిగాలేదని, అలాంటిసమయంలో నిందితులను వర్చువల్‌క్రాస్ ఎలా చేస్తారని ప్రశ్నించారు.

మనదేశంలో ఉగ్రవాది కసబ్‌కు కూడా పారదర్శకమైన విచారణ జరిగిం దని, హైకోర్టులోకూడా ఆతడికి న్యాయసాయం అందించామన్నారు. అయితే సిబిఐ మాత్రం యాసిన్ మాలిక్ కావాలనే న్యాయవాదిని కూడా నియమించుకోకుండా నటిస్తున్నాడని ఆరోపిం చింది. భద్రత రీత్యా మాలిక్‌ను జమ్ముకాశ్మీర్‌కు తీసుకెళ్లలేమని తేల్చిచెప్పింది.

సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మాలిక్ సాధారణ నేరస్తుడు కాదని, ఉగ్రవాది హాఫీజ్‌సయీద్‌తో వేదికపై కలిసి ఉన్న ఫోటోను కూడా చూపిం చింది. ట్రయల్‌కోర్టు జడ్జిని ఢిల్లీ రమ్మనడంకంటే తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి విచారణచేయడం మంచిదని న్యాయమూర్తులు అన్నారు. గతంలో సుప్రీంకోర్టులో మాలిక్‌ను హాజరుపరిచినపుడు కూడా భద్రత సమస్యలు వచ్చాయని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం విచారణల్లో మాలిక్‌ను వర్చువల్ విచారణకు హాజరుపెట్టాలని కోర్టు ఆదేశించింది.

తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేసింది. 2023లో ప్రత్యేక ఎన్‌ఐఎ కోర్టు మాలిక్‌కు జీవితఖైదు విధించింది. ఉగ్రసంస్థలకు నిధులసమీకరణ, నిధులసాయం కేసులో ఆయనకు శిక్షపడింది. 1989లో రుబైయా సయీద్‌ను లాల్‌డెడ్ ఆసుపత్రిలో కిడ్నాప్ చేసారు. ఐదురోజుల తర్వాత విడిచి పెట్టారు. బిజెపి మద్దతుతో ఉన్న విపిసింగ్ ప్రభుత్వం ఆనాడు ఐదుగురు ఉగ్రవాదులను వదిలిపెట్టింది. తర్వాతనే రుబైయ్యాను విడుదల చేసారు. ప్రస్తుతంముఫ్తీ తమిళనాడులో నివసిస్తున్నారు. అయితే ఈకేసును 1990లోనే సిబిఐ స్వాధీనంచేసుకుంది.



## గాజాపై కొనసాగుతోన్న ఇజ్రాయెల్ దాడులు

### ఇప్పటివరకు 44 వేలకుపైగా మరణాలు

### పాలస్తీనా మంత్రిత్వ శాఖ వెల్లడి

**గాజా, నవంబరు 21:** హమాస్ అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రారంభించిన దాడులు గాజాలో పౌరుల భవిష్యత్తుకు శాపంగా మారాయి. ఈ దాడులతో అక్కడ దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు 13 నెలలుగా కొనసాగుతోన్న ఈ భీకర పోరాటంలో వేలాది మంది గాజా వాసులు అసువులు బాసారు. ఇప్పటివరకు 44వేల మందికిపైగా చనిపోయినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

యుద్ధంలో పోరాటం చేసిన వారితోపాటు పౌరులు కూడా మృత్యువాత పడినట్లు తెలిపారు. మృతి చెందిన వారిలో సగానికిపైగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఆ అధికారులు వివరించారు. 10 వేల మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు.. 17 వేల మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

కాగా.. గత యేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేయగా.. దానికి ప్రతీకారంగా టెల్‌అవీవ్ భీకర దాడులు చేస్తోంది. దాడుల కారణంగా గాజా ప్రజల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఎంతోమంది నిరాశ్రయులుగా మారారు. మానవతా సాయం కోసం గాజాకు పంపిన ఆహార సామగ్రి ఇటీవల లూటీకి గురయిన సంగతి తెలిసిందే.

మొత్తం 109 ట్రక్కుల్లో ఆహార పదార్థాలు తరలిస్తుండగా.. డ్రైవర్లపై తుపాకీ ఎక్కుపెట్టి 97 ట్రక్కుల్లోని సరకును కాజేశారని యుఎస్‌ఆర్ డబ్ల్యుఎ ఆరోపించింది. ఈ దాడిలో సహాయ సిబ్బందికి గాయాలయ్యాయని, ట్రక్కులు దెబ్బతిన్నాయని వెల్లడించింది.



## అమెరికా, భారత్ చట్టాలను అదానీ ఉల్లంఘించారని స్పష్టం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసునమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధవి పురీ బచ్ పైనా విచారణ జరిపించాల న్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జెపిసితో విచారణ జరిపించాలన్నారు. శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయన్నారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్‌గాంధీ కోరారు. అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోడీ కాపాడుతున్నారు అని రాహుల్ ఆరోపించారు.

# మహాయుతి వర్సెస్ మహావికాస్

## మహారాష్ట్రపై ఎవరికివారే విక్టరీ భాష్యాలు



**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో మొత్తం 288 నియోజకవర్గాలకు పూర్తిచేసారు. ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన సంస్థల్లో ఐదు సంస్థలు ఎన్డీయేకే మహారాష్ట్ర సులువుగా దక్కుతుందని అంచనా వేస్తే మూడు సంస్థలు మాత్రం ఎంవిఎకు స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నట్లు ప్రకటించాయి. ఒకే ఒక్క సంస్థమాత్రం ఎగ్జిట్‌పోల్స్‌లో మహావికాస్ అగాఢి ఏకపక్షంగా విజయం సాధిస్తుందనితెలిపింది. ఇపుడు ప్రధాన పార్టీల్లో ఈ ఎగ్జిట్‌పోల్స్‌పై నమ్మకం పోయింది. వీటిని నమ్మవద్దని మాదే విజయం అంటూ అటు ఎన్డీయే, ఇటు ఎంవిఎ వేటికవే ప్రచారంచేస్తున్నాయి. ఒక్కోసారి ఎగ్జిట్‌పోల్స్ లెక్క తప్పుతుంది కూడా. హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఇదే జరిగింది. హర్యానాలో కాంగ్రెస్ వస్తుందని ప్రకటిస్తే అక్కడ బిజెపి వచ్చింది. జమ్ముకాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి వెల్లువలాంటి విజయం సాధించింది. మహాయుతికి సంబంధించి డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌మాట్లాడుతూ పోలింగ్‌శాతం పెరిగిందని, అప్పుడు బిజెపి కూటమికే ఎడ్జ్ ఉంటుందని ఈసారికూడా మాకు లాభం చేకూరుతుందన్నారు.

మహారాష్ట్రలో 65శాతం పోలింగ్ జరిగింది. గత ఎన్నికల్లో 61.74శాతం మాత్రమే పోల్ అయింది. దీన్నిబట్టిచూస్తే ప్రజలు మా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారని తేలిందన్నారు. అదేక్రమంలోసేన ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఎగ్జిట్‌పోల్స్ అంతా ఒక ఫార్సు అని ఎంవిఎ ఈ ఎన్నికల్లో విజయం తథ్యమని ప్రకటించారు. ఎగ్జిట్‌పోల్స్ తప్పని హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలే తేల్చాయని ఆయన గుర్తుచేసారు. ఏప్రిల్ జూన్ ఎన్నికల్లోకూడా బిజెపి 400 సీట్ల మార్కు దాటేస్తామని ప్రకటించిందని ఏమయిందో అందరికీ తెలిసిందేనని అన్నారు.

ఎన్డీయే కూటమికి 400 సీట్లు వచ్చేస్తాయని చెప్పినా ఎంవిఎ గెలుపును ఎవ్వరూ ఆపలేకపోయారన్నారు. షిండే సేన నేత షైనా ఎన్సీ మాత్రం వారి పడవ మునిగిపోతోందని థాకరే సేనను విమర్శించారు. కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ కూడా ఎంవిఎ విజయం ఖాయమయిపోయిందని, బిజెపి కూటమిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలు 288 అయితే మెజార్టీ మార్కు 145కావడం గమనార్హం. ఎగ్జిట్‌పోల్స్‌లో సగటున బిజెపి, షిండేసేన, అజిత్‌పవార్ ఎన్సీపీలకు 150వరకూ వస్తాయని ప్రకటించాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలు థాకరేసేన, శరద్ ఎన్సీపీలకు 125వరకూ వస్తాయని వెల్లడించారు.

## నిజ్జర్ హత్యపై కెనడాలో రెచ్చగొట్టే కథనం

### భారత్ తీవ్ర ఖండన

**ఒట్టావో, నవంబరు 21:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ఘటన నేపథ్యంలో భారత్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కెనడా మీడియాలో ఓ సంచలన కథనం ప్రచురితమైంది. అందులో భారత ప్రధాని నరేంద్రమోడీ పేరును ప్రస్తావించి ఆ దేశం కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీన్ని భారత విదేశాంగ శాఖ ఖండించింది. అలాంటి అర్థం లేని కథనాలను కొట్టిపారేస్తునామని గట్టిగా చెప్పింది. అసలేం జరిగిదంటే..?

కెనడాకు చెందిన 'ది గ్లోబ్ అండ్ మెయిల్' వార్తా పత్రికలో ఇటీవల నిజ్జర్ హత్య గురించి ఓ కథనం ప్రచురితమైంది. ఈ హత్యకు భారత జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ శాఖ మంత్రిత్వ శాఖ కూడా భాగమైనట్లు తమకు తెలిసిందని కెనడా సీనియర్ జాతీయ భద్రతా అధికారి ఒకరు చెప్పినట్లు ఆ కథనం పేర్కొంది. అంతేకాదు.. ఏకంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేరునుకూడా ఇందులో ప్రస్తావిస్తూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది.

దీంతో ఈ కథనాలపై భారత్ తీవ్రంగా మండిపడింది. ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై ఓ ప్రకటన విడుదల చేశారు. 'సాధారణంగా మేం మీడియా కథనాలపైస్పందించబోం. కానీ, కెనడా ప్రభుత్వ వర్గాలను ఉద్దేశిస్తూ వెలువడిన ఈ హాస్యాస్పద వార్తలను మేంతీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి దుష్ప్రచారాలు ఇప్పటికే దెబ్బతిన్న రెండుదేశాల మధ్య సంబంధాలను మరింత దిగజారుస్తాయి' అని జైశ్వాల్ పేర్కొన్నారు. ఖలిస్తానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించింది.

# గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్!




**వాషింగ్టన్, నవంబరు 21:** గూగుల్ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు అక్కడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ 23 పేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకొచ్చింది. దీనిలో క్రోమ్ బ్రౌజర్ విక్రయంతో పాటు ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ తన సొంత సెర్చి ఇంజిన్‌కు అనుకూలంగా వ్యవహరించకుండా ఆంక్షలు విధించడం వంటివి ఉన్నాయి. క్రోమ్ విక్రయంతో కీలకమైన సెర్చి పాయింట్లో గూగుల్ ఆధిపత్యానికి గండి పడుతుంది. ఇది దాని ప్రత్యర్థి సెర్చి ఇంజిన్లకు కూడా బ్రౌజర్లలో స్థానం కల్పిస్తుంది. ఫలితంగా వినియోగదారులు ఇంటర్నెట్ వినియోగానికి మరిన్ని మార్గాలు లభిస్తాయి అని జస్టిస్ డిపార్ట్‌మెంట్ న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ విక్రయాన్ని కోరడం నిలిపేశామని తెలిపింది. కానీ తప్పుడు ప్రవర్తనకు సంబంధించి దీని పర్యవేక్షక కమిటీ ఏమైనా ఆధారాలను గుర్తిస్తే మాత్రం విక్రయించాల్సి ఉంటుందని పేర్కొంది. వాషింగ్టన్ డిసి కోర్టు ఈ కేసుకు సంబంధించి తర్వాత విచారణను వచ్చే ఏప్రిల్‌కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. లేబర్ డే కంటే ముందే దీనిపై తుది తీర్పు ఇవ్వాలని న్యాయమూర్తి మెహతా భావిస్తున్నారు. ఆయన కనుక ప్రభుత్వ ప్రతిపాదనలతో ఏకీభవిస్తే మాత్రం ఆరునెలల వ్యవధిలో గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సి ఉంటుంది. కానీ ఈ నిర్ణయంపై కంపెనీ అప్పీల్‌కు వెళితే మాత్రం మరో నాలుగేళ్ల వరకు కేసు తేలే అవకాశం లేదు. వినియోగదారుల సెర్చిల ద్వారా సంపాదించే డేటాను చూసేందుకు పోటీదారులకు కూడా గూగుల్ అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదించారు.

దీంతోపాటు పలు ప్రతిపాదన లను వారు న్యాయస్థానం ముందు ప్రస్తావిం చారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు బైడెన్ సర్కార్ తీసుకున్న దూకుడు నిర్ణయంగా దీనినిభావిస్తున్నారు. కానీ ట్రంప్ 2024 ఎన్నికల్లో గెలవడం కూడా ఈ కేసుపై ప్రభావం చూపించనుందని నిపుణులు చెబుతున్నారు. పోలింగ్ రెండు నెలల ముందు ఓ సందర్భంలో ట్రంప్ మాట్లాడుతూ గూగుల్ తన విషయంలో పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ఆరోపించారు. కానీ ఒక నెల తర్వాత కంపెనీని విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కాదా అంటూ ప్రశ్నించారు.

## నటి కస్తూరికి బెయిల్



**చెన్నై, నవంబరు 21:** తమిళనాట తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన కేసులో 14 రోజుల రిమాండ్ పడిన నటి కస్తూరికి ఊరట లభించింది. చెన్నైలోని ఎగ్మూర్‌కోర్టు ఆమెకు బెయిల్ మంజూరుచేసింది. కస్తూరిని గత శనివారం చెన్నైపోలీసులు అరెస్టుచేసారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకుని చెన్నైకి తరలించారు. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్‌కోర్టు రిమాండ్ విదించింది. ఈనెల 29వరకూ రిమాండ్ విదిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ కస్తూరి కోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై విచారణజరిపిన న్యాయమూర్తి దయాళన్ ఆమెకు షరతులతో కూడిన బెయిల్‌మంజూరు చేసారు. తమిళరాజకీయ పార్టీ హిందూ మక్కల్ కచ్చి ఏర్పాటుచేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ ద్రవిడపార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరికాదంటూ తెలుగు వారి పట్లచేసిన వ్యాఖ్యలు వివాదమయ్యాయి. తమిళనాడులోని రాజుల అంతఃపురంలో పనిచేసేందుకు వచ్చిన తెలుగు వాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లుగా చూడటం ఏమిటని కస్తూరి ప్రశ్నించింది. తర్వాత వివరణ ఇచ్చుకున్నా కూడా పోలీస్ ఫిర్యాదులు రావడంతో ఆమె అరెస్టు అనివార్యం అయింది. ముందస్తు బెయిల్‌కోసం చెన్నైలోని ఎగ్మోర్ కోర్టును ఆశ్రయించగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీనితో నటిని పోలీసులు అరెస్టుచేసారు. తాజాగా మరోసారి బెయిల్ పిటిషన్‌వేయగా కోర్టు ఆమెకు ఊరట కల్పించింది.

## హైవేపై బస్సు బోల్తా

### ఏడుగురు మృతి,

### మరికొందరికి తీవ్రగాయాలు

**హజారిబాగ్, నవంబరు 21:** రాష్ట్రంలోని హజారిబాగ్‌ఝిల్లాలో హైవేపై పాట్నాకు చెందిన బస్సు అదుపుతప్పి పడిపోవడంతో ఏడుగురు ప్రయాణీకులు చనిపోగా మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. హజారిబాగ్ జిల్లా కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోర్హర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈప్రమాదం జరిగింది. బస్సు అతివేగంతో వెళుతుండటంతో ఒక టర్నింగ్ వద్ద అదుపుతప్పి తల్లకిందులయింది. ఇప్పటివరకూ ఏడుగురు మృతిచెందినట్లు పోలీసులు ధృవీకరించారు. మరికొందరు బస్సుకింద చిక్కుకుపోయి ఉండవచ్చని హజారిబాగ్ ఎస్పీ అరవింద్‌కుమార్‌సింగ్ తెలిపారు. మొత్తం బస్సులో 50 మంది ప్రయాణిస్తున్నారు. కోల్‌కత్తానుంచి పాట్నాకు వెళుతోంది. హైవేపై మలుపువద్ద ఈ బస్సు ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## అప్పు తీర్చమన్నందుకు సైనేడ్‌తో అంతమొందించిన మహిళ



**బ్యాంకాంగ్, నవంబరు 21:** సైనైడ్ ఇచ్చి 14 మంది స్నేహితులను హతమార్చిన ఓ మహిళకు థాయ్‌లాండ్ కోర్టు మరణశిక్ష విధించింది. గ్యాంబ్లింగ్‌కు అలవాటుపడి బానిసైన సదరు మహిళ తరచూ స్నేహితుల వద్ద అప్పులు చేసి.. ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని అడిగిన వారిని సైనైడ్ ఇచ్చి చంపి అడ్డు తొలగించుకుంది. సిరిపర్న్ ఖన్వాంగ్ అనే మహిళ హత్య కేసు విచారణలో భాగంగా సారరట్ రంగ్‌సివుతాపర్న్ చేసిన దారుణ చర్యల వెలుగుచూశాయి.

జూదానికి బానిసైన థాయ్ మహిళ సారరట్ రంగ్‌సివుతాపర్న్.. స్నేహితుల వద్ద తరచూ అప్పులు చేసేది. తర్వాత ఎవరైనా తిరిగి డబ్బులు అడిగితే ఎవరికీ అనుమానం రాకుండా ఆహారం, డ్రింక్స్‌లో సైనెడ్ కలిసి ఇచ్చి చంపివేసేది. అనంతరం మృతుల ఇళ్లల్లో ఉండే నగలు, ఇతర విలువైన వస్తువులను దోచుకొనేది. కొన్నేళ్లపాటు ఇలాంటి దారుణచర్యకు పాల్పడింది. అయితే గత యేడాది సారరట్ స్నేహితురాలు సిరిపర్న్ ఖన్వాంగ్ ఆకస్మిక మరణంతో ఈ సీరియల్ కిల్లింగ్స్ బయటకు వచ్చాయి. గత ఏప్రిల్‌లో పశ్చిమ బ్యాంకాక్‌లో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం కోసం ఖన్వాంగ్, సారరట్ కలిసి ప్రయాణం చేశారు. అక్కడ ఆహారం తిన్నవెంటనే ఆమె స్నేహితురాలు కుప్పకూలి, మృతి చెందింది.

ఈ మరణంపై ఆమె కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తంచేశారు. ఆ కేసు విచారణలో భాగంగా ఖన్వాంగ్‌కు సంబంధించిన వస్తువులు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఫ్రెండ్‌ను కాపాడేందుకు సారరట్ ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని వెల్లడైంది. శవపరీక్షలో సైనైడ్ ఆనవాళ్లు కనిపించాయి. దీంతో 2015లో ఇదే తరహాలో జరిగిన మరికొన్ని కేసుల్ని తిరగదోడటంతో వాటిలో సారరట్ ప్రమేయం ఉన్నట్లు విచారణాధికారులు గుర్తించి అభియోగాలు మోపారు. తాజాగా కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇదిలా ఉంటే.. ఆమె చేతిలో సైనైడ్ దాడికి గురైన ఓ ఫ్రెండ్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డారట. తీర్పు అనంతరం ఖన్వాంగ్ తల్లి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. 'నా బిడ్డకు న్యాయం దక్కింది' అని కోర్టు బయట వెల్లడించారు. కానీ సారరట్ మాత్రం నేరాన్ని అంగీకరించలేదు. తాను నిర్దోషినని చెప్పింది. ఇక ఈ కేసులో ఆధారాలను కప్పిపుచ్చిన ఆమె భర్తతోపాటు న్యాయవాదిని కోర్టు శిక్షించింది.

### వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికలకు

## ఆప్ 11 మందితో తొలిజాబితా

### ఆరుగురు నేతలు ఇతర పార్టీలనుంచి వచ్చినవారే

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ అసెంబ్లీకి త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటినుంచే అభ్యర్థుల ఎంపిక ప్రారంభించింది. తొలిజాబితాలోనే 11 మందిని ప్రకటించింది. వచ్చేఏడాది జరిగే ఈ అసెంబ్లీ ఎన్నికలకుగాను బ్రహ్మసింగ్ తన్వర్ ఛతార్‌పూర్ నుంచి పోటీచేస్తారని, అనిల్‌ఝా కిరాడినుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించింది. అలాగే దీపక్ సింగ్లా విశ్వాస్‌నగర్‌నుంచి సరితాసింగ్ రోహతాస్ నగర్‌నుంచి పోటీచేస్తారు. బిబిత్యాగి లక్ష్మీనగర్ నుంచి రామ్‌సింగ్ నేతాజీ బదార్‌పూర్ నియోజకవర్గంనుంచి పోటీచేయనున్నట్లు ఆప్ ప్రకటించింది. ఇక జుబేర్ చౌదరి శీలంపూర్‌కువీర్‌సింగ్ ధింగాన్ సీమాపురినుంచి పోటీచేస్తారు. గౌరవ్ శర్మ ఘోండానుంచి పోటీకి దిగుతుంటే మనోజ్‌త్యాగి కరవాల్‌నగర్‌నుంచి రేసులో ఉన్నారు. సోమేష్‌షౌకీన్ ఆప్ అభ్యర్థిగా మాటియాలనుంచి పోటీచేస్తారని ఆప్ జాతీయ కమిటీ ప్రకటించింది. 11 మందిలో ఆరుగురు వివిధ పార్టీలనుంచి వచ్చినవారే ముగ్గురు బిజెపినుంచి వచ్చినవారైతే మిగిలిన వారు కాంగ్రెస్‌నుంచి ఆప్‌లో చేరారు. తన్వర్ , ఝాలు ఇద్దరూ కూడా మాజీ బిజెపి ఎమ్మెల్యేలు. ఆప్‌కు ఈ ఏడాది వచ్చారు. అలాగే బిబిత్యాగికూడా మాజీ బిజెపి నాయకుడే. రెండుపర్యాయాలు ఢిల్లీ కార్పొరేషన్‌కు కౌన్సిలర్‌గా కూడా పనిచేసారు. గత ఎన్నికల్లో విశ్వాసన్‌గనర్‌నుంచి పోటీచేసిన దీపక్ సింఘ్లా కూడా పార్టీకి సీనియర్ నాయకుడే. గత ఎన్నికల్లో బిజెపి ఓం ప్రకాష్ శర్మచేతిలో ఓటమి చవిచూసారు. ఇక సరితాసింగ్ ఆప్ విద్యార్థివిభాగం పర్యవేక్షిస్తున్నారు. ఛాత్రా యువ సంఘర్షసమితి ఆమెకు నాయకురాలిగా ఉన్నారు. అలాగే రోహతాస్ నగర్ మాజీ ఎమ్మెల్యేకూడా. ఇక రామ్‌సింగ్ నేతాజీ రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా బదార్‌పూర్ నుంచి కొనసాగారు. వీర్ సింగ్ ధింగాన్ అంతకుముందు కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా సీమాపురినుంచి పనిచేస్తారు. గౌరవ్ శర్మ ఆప్ జాతీయ జాయింట్ కార్యదర్శిగా ఉంటే మనోజ్ త్యాగి మాజీ కౌన్సిలర్; సోమేష్‌షౌకీన్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కాగా ఆప్‌లో ఈ ఏడాదే చేరారు.

### మహారాష్ట్రలో

## 10,080 కిలోల వెండి స్వాధీనం

**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర పోలీసులు ధూలే జిల్లాలోని ఒక ట్రక్కునుంచి 10, 080 కిలోల వెండిని స్వాధీనంచేసుకున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీనే ఈ దాడులు జరగడం భారీ మొత్తంలో వెండి స్వాధీనంచేసుకోవడం విశేషం. నాగ్‌పూర్‌వైపునకు వెళుతున్న ట్రక్కునుంచి ఈ వెండిని స్వాధీనంచేసుకున్నట్లు నాసిక్ ఐజి దత్తాత్రేయ్ కరాలే వెల్లడించారు. ఎన్నికల వ్యయపరిశీలకులు, ఆదాయపు పన్నుశాఖ అధికారులకు కూడా పోలీసులు సమాచారంచేరవేసారు. ప్రాథమికంగాచూస్తే ఈ వెండి మొత్తం ఒక బ్యాంకునకు చెందినదిగా చెపుతున్నారు. సమగ్ర పరిశీలన తర్వాతచర్యలు తీసుకుంటామన్నారు. గతనెల 15వ తేదీనుంచి రాష్ట్ర,కేంద్ర ఏజెన్సీలు ఎన్నికల పరంగా మహారాష్ట్రలో 706.98 కోట్లు నగదు, వస్తురూపేణా స్వాధీనంచేసుకున్నారు.

### విడాకుల కేసు తేలేవరకు

## భర్త సదుపాయాలన్నీ భార్యకూ చెందుతాయి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** దంపతుల మధ్య కొనసాగుతున్న విడాకుల కేసు తేలేవరకు అత్తవారింట లభించే ప్రయోజనాలన్నింటిపై భార్యకు హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భర్త పొందే జీవిత సదుపాయాలన్నీ ఆమెకు చెందుతాయని తెలిపింది.

ఓ కేసులో భార్యకు చెల్లించాల్సిన నెలవారీ మధ్యంతర భరణాన్ని రూ.1.75లక్షలకు పెంచుతూ జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం తీర్పు వెలువరించింది. నెలవారీభరణాన్ని రూ.80 వేలకు తగ్గిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. కేరళకు చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణుడు విడాకులు మంజూరు చేయాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు.

ఆ కేసు పెండింగ్‌లో ఉండగానే ఆయనభార్య తనకు నెలకు రూ.2.50 లక్షలను భరణం కింద ఇప్పించాలని కుటుంబ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. భర్త సంపాదన, వారి కుటుంబ ఆస్తులు, ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకున్న కుటుంబ న్యాయస్థానం నెలకు రూ.1.75 లక్షల భరణాన్ని ఖరారు చేసింది.

వైద్యుడు దీనిని మద్రాస్ హైకోర్టులో సవాల్ చేయగా భార్యకు చెల్లించాల్సిన భరణాన్ని రూ.80వేలకు తగ్గిస్తూ తీర్పు వెలువడింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరగా కుటుంబ న్యాయస్థానం నిర్ణయానే ధర్మాసనం సమర్థించింది.

## ఉన్నత సౌకర్యాలతోనే విశాఖ ఐటీ అభివృద్ధి

7వ పేజీ తరువాయి..

లైట్లు 24గంటలు విద్యుత్ మంచినీటి తదితరమౌలిక సౌకర్యాలను పటిష్టం చేయాలన్నారు. గత ప్రభుత్వ ధోరణితో మిలీనియం టవర్స్ ఎస్ టి పి ఐ ఇంకుబేషన్ సెంటర్లు మూతపడ్డాయని ఐ బి ఎం హెచ్ ఎస్ బి సి వంటి దిగ్గజ సంస్థలైతే విశాఖ నుంచికార్యకలాపాలనే విరమించుకున్నాయని పేర్కొన్నారు.వీటిని విశాఖకు తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించాలని మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. టీసీఎస్ తదితర ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోపు ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. 5లక్షల ఐటీ ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్లాలంటే అందుకు తగిన అత్యుత్తమ సదుపాయాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 2018-19 లో మొదలైన ఆదానీ డేటా సెంటర్ పనులు అయిదేళ్లలో ఒక్కడు కూడా ముందుకు పడలేదని చెప్పారు. ఐటీ కంపెనీలకు పెండింగ్ లో ఉన్న ఇన్సెంటీవ్‌లు సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు.

## వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై గీతంలో అంతర్జాతీయ సదస్సు

7వ పేజీ తరువాయి..

ఈసదస్సులో 60దేశాల నుంచి 600మంది ప్రతినిధులు హాజరు కానున్నారని అలాగే 580 పరిశోధన పత్రాలను వివిద రంగాల నిపుణులు సమర్పించనున్నారని తెలిపారు. ఈజిప్ట్ నార్వే, జపాన్ అమెరికా దేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరై కీలక ఉపన్యాశాలు చేస్తారని తెలిపారు. సదస్సులో భాగంగా నవంబర్ 27వ తేదీన స్కూల్ చిల్డ్రన్ కాంగ్రేష్ నిర్వహింస్తున్నామని దీనికి దేశంలోని 600పాఠశాల విద్యార్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణలో సరికొత్త పద్దతులను వాణిజ్య సమూనాలను ఉపయోగిస్తున్నా పరిశ్రమలకు స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేస్తామన్నారు. సదస్సులో భాగంగా పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## ఐటీలో 5లక్షల ఉద్యోగాలే మా లక్ష్యం

7వ పేజీ తరువాయి..

ఆగిపోయింది. 2019-24మధ్య ఒక్క కాంక్లేవ్ జరగలేదు ఒక్క పరిశ్రమ కూడా రాలేదు అని అన్నారు. బాధాకరమైనపరిస్థితి ఏంటంటే గతంలో హైదరాబాద్‌లో రేస్ జరిగింది. దీన్ని ఏపీలో ఎప్పుడు నిర్వహిస్తారని అడిగిన ప్రశ్నకు అప్పటి మంత్రి కోడి గుడ్డు పెట్టలేదని సమాధానమిచ్చారు. ఆరోజునుంచి ఎక్కడికెళ్లినా ఐటీ మంత్రి ఇలా ఉంటారా అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవమానం జరిగింది. ఇలా అయితే పరిశ్రమలు ఎలా వస్తాయన్నారు. నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పలు కంపెనీలను కలిస్తే గత ప్రభుత్వంలో వాళ్ల వాటాలడిగారని చెప్పారు. దీంతో పరిశ్రమలు వెళ్లిపోయాయి ఐటీ కంపెనీల్లో కూడా వాటాలడిగారని చెప్పారు దీంతో పరిశ్రమలు వెళ్లిపోయాయి అన్నారు. ఐటీ కంపెనీల్లో కూడా వాటాలగిగే పరిస్థితి తెచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేం ఐటీ సంస్థల వాళ్లందరితో సమావేశమయ్యాం సమస్యలు తెలుసుకున్నాం అని సీఎం చంద్రబాబు చొరవ వల్ల ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఐటీ రంగంలో 20శాతం మంది తెలుగువాళ్లు ఉండటం గర్వకారణం అని నారా లోకేష్ చెప్పారు.

## మహా నిర్లక్ష్యం

**అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాత వార్త**

జిల్లాలో ఉన్న ఫార్మా కంపెనీల దయనీయ స్థితి ఇంకా కొనసాగుతూ...నే ఉంది. జిల్లాలో ఉన్న 150 కంపెనీలకు నీటి సరఫరా నిలిచిపోవడంతో మూతపడ్డాయి. ఇటువంటి దుస్థితి రాష్ట్రంలో మరెక్కడా కానరాదు. నీటి సరఫరా చేయలేక కంపెనీలు మూత పడ్డాయంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఇది అవమానకరమని పలువురు ఫార్మా కంపెనీల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా లేక ఉత్పత్తి నిలిచిపోయింది, ఏం చేయాలో ఎవరికి చెప్పుకోవాలో తెలియక పరిశ్రమల యాజమానులు దిక్కులు చూస్తున్నారు. ఏలేరు కాలువ ద్వారా నీటిని తీసుకువచ్చి తాడి వద్ద పంప్ హౌస్ ద్వారా పరవాడ, అచ్యుతాపురం లో గల కంపెనీలకు నీటి సరఫరా జరుగుతోంది. ఈ ఆర్థిక మండలికి సుమారు 15 మిలియనీర్ నీరు నిత్యం సరఫరా జరుగుతోంది. నీటి సరఫరా కోసం మూడు 750 హార్స్ పవర్ ఇంజన్లను వినియోగిస్తున్నారు. ఒకటొకటిగా ఇంజన్లు మరమ్మతులకు గురై చివరకు ఒక మోటార్ తో నీటి సరఫరా జరుగుతోంది. ఇది కూడా ఆరు రోజుల క్రితం మొరాయించడంతో సంక్షోభం ఏర్పడింది. వాస్తవానికి ఈ మోటార్లు మరమ్మతులకు గురైతే తిరిగి వినియోగంలోకి తీసుకురావడం పెద్ద ప్రహసనంగా చెప్పాలి. మోటార్ మరమ్మతు పనులు రాష్ట్రంలో చేయడం సాధ్యం కాదు. ముంబాయి నుంచి కంపెనీ మెకానిక్ లు రావాలి, స్పేర్ పార్ట్స్ కావాలంటే మళ్లీ ముంబై పరిగెత్తాలి. మోటార్ మరమ్మతులకు గురైందని ఇక్కడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనుమతులు తీసుకోవాలి. తర్వాత సంబంధిత కంపెనీకి విషయం తెలియచెప్పి మెకానిక్ లను రప్పించి, మరమ్మతులు చేయాలి. ఈ ప్రాసెస్ అంతా పూర్తి అయి మోటార్ మరమ్మతులు పూర్తి చేయాలంటే సుమారు నాలుగు నెలల కాలం పడుతుంది. మూడు మోటార్లు మరమ్మతులు గురైనా ఇక్కడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు చోద్యం చూసారే తప్ప ఏ ఒక్క మోటార్ ను వినియోగంలోకి తీసుకురాలేకపోయారు. ఇంత మహా నిర్లక్ష్యం ఏపీఐఐసీ లో కనిపిస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్లు ? పెట్టుబడులు పెట్టండి...అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ చెబుతుంటే మరోవైపు జిల్లా అధికారులు లోకేష్ మాటలను లైట్ తీసుకోవడం విశేషం. ఏపీఐఐసీ కి నెలకు నీటి సరఫరా ద్వారా 5 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. సంవత్సరానికి 60 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఇది కాకుండా సీఎస్ఆర్ నిధుల ద్వారా పరిసర ప్రాంతాల అభివృద్ధి జరుగుతుంది. ఆదాయాలను అందించే కంపెనీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అదనపు మోటార్లు ఏర్పాటు చేయడం కానీ, మోటార్లు కు మరమ్మతులు చేయకపోవడం కానీ చేయకపోవడం ఈ శాఖ ఇంజనీరింగ్ విభాగం మహా నిర్లక్ష్యానికి నిదర్శనం గా చెప్పవచ్చు. ఇపుడు ఫార్మా కంపెనీలకు కోట్లాది రూపాయల నష్టం సంభవించింది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు ? ఆరు రోజులు గా ఫార్మా కంపెనీలు మూత దిశగా ఉన్నాయి. ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదు ? క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం ఎందుకు చేయలేదు ? కూటమి ప్రభుత్వం పై ఏమైనా కుట్ర జరుగుతుందా ? విశాఖ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపీఐఐసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులపై చర్యలు తీసుకుంటారా ? భారీ గా నష్టపోయిన ఫార్మా కంపెనీల పరిస్థితి ఏంటి ? దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తారా ? ఈ పరిణామాలు రాష్ట్రానికే కాదు అనకాపల్లి జిల్లాకు కూడా చెడ్డపేరు తీసుకు వచ్చింది. దీనిపై కూటమి ప్రభుత్వం స్పందన ఏమిటి ? ఏపీఐఐసీ నిర్వాకంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఫార్మా కంపెనీల యాజమాన్యాలు కోరుతున్నాయి.

## ఐటీ రంగం అభివృద్ధిపై..

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖలో ఐటీ రంగ అభివృద్ధికి చెప్పాల్సిన అంశాలపై ప్రస్తావించారు. విశాఖ 9ఐటి పార్కులు ఉన్నాయని 926ఎకరాలు స్థలం ఐటీ పార్కుల అభివృద్ధికి కేటాయించారని అందులో 115 ప్లాట్లు వేశారని అందులో 77కంపెనీలు వున్నాయని మిగిలిన 34ప్లాట్ లలో ప్రపంచంలో టాప్-10 కంపెనీలు వచ్చే విధంగా ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ అభివృద్ధికి ముంబై నగరం వలె విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అభివృద్ధి వేగవంతం చేయాలని అదే విధంగా ఇతర దేశస్థులకు వారు అలవాట్లు అనుగుణంగా నైట్ కల్చర్ కు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పర్యాటకంగా అభివృద్ధి తో పాటు మరిన్ని స్టార్ హోటల్స్ ఏర్పాటు చేస్తే ఇతర దేశస్థులు మొగ్గు చూపుతారని అన్నారు. బెంగళూరు హైదరాబాదు వంటి నగరాలతో పోటీపడే విధంగా ఉండాలంటే స్టార్ హోటల్ తో పాటు మౌలిక సదుపాయాల కల్పించాలని కోరారు. పలు కంపెనీల సీఈఓ లు వ్యాపారస్తుల సూచనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఇప్పటివరకు విశాఖపట్నం లో 10వేలు 20వేలు శాలరీలు ఇచ్చే కంపెనీలు ఉన్నాయని 50వేల ఇచ్చే కంపెనీ చాలా తక్కువగా ఉన్నాయని బెంగళూరు , హైదరాబాద్ నగరాల్లో ఐదు లక్షలు ఇచ్చే కంపెనీలు వున్నాయని విశాఖపట్నంలో కూడా పెద్ద కంపెనీలు వచ్చే విధంగా కృషి చేసి 20వేలు కు పైగా ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించాలని ఐటి మంత్రి నారా లోకేష్ కి సభ ద్వారా విన్నవించారు.

## యాంటీబయాటిక్‌ల వినియోగంలో జాగ్రత్త అవసరం

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

యాంటీబయాటిక్ స్ ను అవసరానికి మించి వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వాటి వినియోగంలో జాగ్రత్త అవసరమని ఫార్మాకాలజీ నిపుణుడు డాక్టర్ ఎ శ్యామ్‌కుమార్ సూచించారు. యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎమ్ఆర్) అవగాహన వారోత్సవాలలో భాగంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్‌రీసెర్చి ఆయన ప్రసంగించారు మితిమీరిన యాంటీ బయాటిక్స్ వినియోగం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ విషయంలో ప్రజారోగ్యం దృష్టి యాంటీబయెటిక్స్ ను బాధ్యతగా ఉపయోగించాల్సి ఉందన్నారు. ఎ ఎమ్ ఆర్ సమస్య పై ప్రజలను ఆరోగ్య కార్యకర్తలకు చైతన్యం కలిగించడానికి అవగాహన వారోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్‌రన్ దాస్, ప్రొఫెసర్ పి రామారావు, జిమ్‌సర్ ఫార్మకాలజీ విభాగం అధిపతి డాక్టర్ టి తులసి మాధురి, ఫార్మశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో ఒప్పొ ఫైండ్ ఇంటు 8 సిరీస్ విడుదల

**విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త**

భారతదేశంలో ఫైన్డ్ 8సిరీస్ ను విడుదల చేశామని ఒప్పొ ఇండియా నేడు ప్రకటించింది. ఒప్పొ ఫ్లాగ్‌షిప్ మీడియాటెక డైమెన్సిటీ 9400 ఎస్ఓసి రెండు టెలిఫోటో స్నాపర్‌లతో కూడిన పాత్ బ్రేకింగ్ క్వాడ్ కెమెరా, అధిక సాంద్రత కలిగిన వేగవంతమైన చార్జింగ్ సిలికాన్ ఆండ్రాయిడ్ 15ఆధారితం ఫోటోగ్రఫీ ప్రొడక్టివిటీ కోసం ఏ1 ఫీచర్‌ల హోస్ట్ ఇవన్నీ ఒక తేలికైన నిర్మాణంలో కలిగి ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్‌లు ఏమి చేయవచ్చోఫైండ్ 8 ఫైండ్ ప్రోలు అత్యాధునిక ఇంజినీరింగ్‌తో చక్కదనం మిళితం చేసి ప్రొఫెషనల్ లెవల్ ఫోటోగ్రఫీ కోసం అప్‌గ్రేడ్ కెమెరాలను అందించడానికి, వినూత్న ట్రిపుల్ ప్రిజమ్ లెన్స్ ఆర్కిటెక్చర్ స్టాండర్ ఫైండ్ కూడా ఉంటుంది. డిజైన్‌తో రాజీ పడకుండావుంది. స్లిమ్ ఫారమ్ ఫ్యాక్టర్‌లోడ్యూయల్ టెలిఫోటో కెమెరాను అమర్చడానికి ఒప్పొ అనుమతిస్తుంది. పూర్తి ఫ్లాగ్‌షిప్ అనుభవం ప్రో మోడల్‌లో లైట్ 808 ప్రైమరీ సెన్సార్ వినూత్నమైన ట్రిపుల్ ప్రిజం లెన్స్ ఆర్కిటెక్చర్‌తో 50ఎంపి టెలిఫోటో సెన్సార్, విప్లవాత్మకమైనదన్నారు.

## గంజాయి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

**ఎలమంచిలి నవంబర్ 21 ప్రభాతవార్త**

వార్షిక తనిఖీల్లో భాగంగా ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి. ఈ సందర్భంగా అధికారులతో గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వలన కలిగే దుష్ప్రభావాలు, మహిళల భద్రత, సైబర్ నేరాలు, వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి కి పరవాడ డిఎస్పి కేవీ సత్యనారాయణ, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పూల మొక్కలను అందజేసి సాధన స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 2022, 2023, 2024, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయిని అడిగి తెలుసుకున్నారు, అదే విధముగా క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలగు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి ,పెండింగ్ కేసులు దర్యాప్తు, గంజాయి కేసులో పురోగతి, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ ఇతర కేసులు యొక్క సీడీ ఫైల్స్, పెండింగ్ ట్రైల్ కేసులు ఫైల్, స్టేషన్లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్టుకు సంబంధించిన రికార్డ్స్, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గురించి ఆరా తీసి, సదురు కేసుల చేదింపునకు దోహదపడే దర్యాప్తు విధివిధానాలపై దిశా నిర్దేశం చేసి, వీలైనంత తొందరగా చార్జిషీట్ ఫైల్ చేసి కేసుల్లో కోర్టుల్లో ట్రెయిల్ త్వరత గతిన పూర్తిచేసి, ముద్దాయిలకు శిక్ష పడేటట్లు ఉండేందుకు సూచనలు ఇచ్చారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వాట్సాప్ గ్రూపు ద్వారా వారిది సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించాలని, నాటు సారా తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్, ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రత పెద్దపీట వేస్తూ వారి రక్షణకే మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు అండగా పోలీస్ శాఖ ఉందని భరోసా వారికి కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించే గ్రామస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నుండి జాగ్రత్త గా ఉండుటకు ప్రజల వారి తాలూకా బ్యాంక్ అకౌంట్ సురక్షితంగా ఉంచుకొనుటకు, అదే విధముగా ఆర్థిక మోసానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలు చెప్పుటకు ఉద్దేశం చేశారు, అనంతరం పోలీస్ సిబ్బందితో మమేకమై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబద్ధత, క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ విధులు నిర్వహించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, గ్రామాలలో జరుగుతున్న నేరాలు అనుమానిత వ్యక్తుల కదలికలను సేకరించుటకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది సమస్యలను గురించి అడిగి తెలుసుకుని వాటిని పరిక్షించుటకు హామీ ఇచ్చారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, టౌన్ ఎస్ఐ సావిత్రి, ఒరల్ ఎస్సై ఉపేంద్ర, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఏపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ప్రమాణ స్వీకారం

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ గా మల్ల సురేంద్ర ప్రమాణస్వీకార మహోత్సవం జరిగింది బీసీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ భీమ్ శంకరరావు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ ఎస్ యుబి సి డి ఉమాదేవి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సోదరులు బండారు సత్యనారాయణ మూర్తి చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ రాజు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బొత్తుల తాతయ్య బాబు, ఎస్ కోట ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా పార్వతిపురం ఎమ్మెల్యే బోనాల విజయ్‌చంద్ర మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగాఢ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పార్వతీపురం ఎమ్మెల్యే బోనాల విజయ్‌చంద్ర అనకాప్లి జనసేన ఇన్చార్జ్ బేమరిశెట్టి రాంకి , అరుకు టిడిపి ఇన్చార్జ్ దన్ను దొర కూటమి పార్టీ నాయకులు అధిక స్థాయిలో పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మొదట నుంచి గవర జాతీయుల్ని రాజకీయంగా గుర్తిస్తుంది తెలుగుదేశం పార్టీ అని గవర కార్పొరేషన్‌చైర్మన్ గా నియించినందుకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి , జనసేన అధినేత పవర్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.

## విశాఖలో 7రెట్లు పెరిగిన వాయు కాలుష్యం

7వ పేజీ తరువాయి..

చేపడతాం గ్రీన్ ఎనర్జీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంప్రెస్ట్ బయోగ్యాస్ వినియోగంతో కాలుష్యం తగ్గిస్తాం థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ల ఫ్లైయాష్ కూడా పోల్యూషన్‌కు కారణం సిమెంట్ తయారీకి ఫ్లైయాస్ వాడి దీన్ని కట్టడి చేస్తాం. విశాఖ , గుంటూరులో ఘన వ్యర్థాలతో విద్యుత్ తయారీ చేపడుతున్నా ం, దీన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాం ఎన్డీ వోల భాగస్వామ్యంతో కాలుష్య నివారణకు చర్యలు చేపడతాం డిసెంబర్ లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం విశాఖలో కాలుష్య నివారణ చర్యలపై సమీక్షించి తగు చర్యలు తీసుకుంటాం అని పవన్‌కళ్యాణ్ చెప్పారు.

## డిసెంబర్ 2 నుంచి 30 వరకు మార్గశిర మాసోత్సవాలు

7వ పేజీ తరువాయి..

విశాఖపట్టణం, నవంబర్ 21 ః డిసెంబర్ 02 నుంచి 30వ తేదీ వరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పరిధిలో జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పలు అంశాలపై ఆయన మార్గదర్శకాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు, ఇతర దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రతి గురువారం ఏవీఎన్ కళాశాల దిగువ నుంచి వాహనాలు దారి మళ్లించుట, శుక్ర, శనివారాల్లో టౌన్ కొత్త రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ట్రాఫిక్ మళ్లించాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సరిపడా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఎక్కడికక్కడ డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ సూచనల మేరకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని ఆలయ అధికారులను ఆదేశించారు. నిత్యాన్నదానం, ప్రసాదం కౌంటర్, క్యూలైన్ల వద్ద సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడికక్కడ సూచిక బోర్డులు, వికలాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులతో ఆలయ సమీపంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న దుకాణాలను వెనక్కి జరపాలని, ట్రాఫిక్ అంతరాయం, భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేవా సంఘాలు, ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. వాలంటీర్లను వినియోగించుకోవాలని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ప్రతి రోజూ అన్నదానం, డిసెంబర్ 26న మహాన్నదానం

భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజూ ఉదయం 11.00 గంటల నుంచి జగన్నాథ స్వామి ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ ఉంటుందని, అలాగే డిసెంబర్ 26వ తేదీన సున్నపువీధి దిగువ నుంచి కొత్తరోడ్డు వరకు గల రోడ్డులో మహాన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఉప కమిషనర్, ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. ఉచిత, సర్వ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తూ వీఐపీ పాసులను పరిమితం చేశామని, దర్శన వేళలను కూడా కుదించామని చెప్పారు. ఉదయం 6.00 నుంచి 8.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 4.00 గంటల వరకు వీఐపీ దర్శనాలు ఉంటాయని వివరించారు. విశిష్ట దర్శనం రూ.500, రూ.200, ప్రత్యేక దర్శనం రూ.100గా కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

### దర్శన వేళలు... అభిషేకాలు

మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా నాలుగు గురువారాలు డిసెంబర్ 05, 12, 19, 26వ తేదీల్లో వస్తున్నట్లు ఈవో వెల్లడించారు. ఈ దినాల్లో బుధవారం తెల్లవారు ఝాము నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సాధారణ రోజుల్లో ఉదయం 6.00 నుంచి 11.30, మధ్యాహ్నం 12.00 నుంచి సాయంత్రం 5.30 వరకు, రాత్రి 7.00 నుంచి 9.00 గంటల వరకు సర్వదర్శనం ఉంటుందని చెప్పారు. భక్తులు ఈ వేళల్లో అమ్మవారిని దర్శించుకోవాలని సూచించారు. త్రికాల సమయాల్లో అభిషేకాలు జరుగుతాయని వెల్లడించారు. ఉప కమిషనర్, ఆలయ ఈవో కె. శోభారాణి, సహాయక ఈవో టి. అన్నపూర్ణ, కార్యనిర్వహక అధికారి సి.హెచ్.వి. రమణ, సహాయక ఈవో తిరుమలేశ్వరరావు, అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 24న శ్రీకుసుమ హరనాథ ఆశ్రమంలో కార్తీక సమారాధన

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

మహానగర విశాఖ దువ్వాడ రాజీవ్‌నగర్లో గతల శ్రీకుసుమ హరనాథ ఆ శ్రమంలో కార్తీక మాసం సందర్భంగా ప్రేమమూర్తులు శ్రీకుసుమహరనాధుల సన్నిధిలో కార్తీక సమారాధన, భక్తి జా క్షన సంకీర్తన యాజ్ఞం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ అధ్యక్షులు బి.వి.బాబాజీ తెలిపారు. ఈ సందర భంగా భక్తి గీతాలాపన, ప్రవచన, నమా సంకీర్తన నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు పై కార్య క్రమంలో పాల్గొని మాతా ప్రభువుల దివ్య అనుగ్రహాన్ని పొందాలని ఆశ్రమ కార్యదర్శి ఆర్‌విఎస్ రమేస్ కోరారు.

## సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పి కోసం సీఐఈఎల్‌హెచ్ఆర్ సర్వీసెస్

**ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త**

సీఐఎల్‌హెచ్ఆర్ సర్వీసెస్ భారతదేశంలోని ఏకైక కంపెనీ. జూన్ 30 2024 నాటికి ఉద్యోగి జీవిత చక్రంలోని ప్రతి భాగాన్ని ప్రభావితం చేసే మొత్తం మానవ వనరుల గొలుసుకలో సాంకేతికతతో నడిచే మానవ వనరుల పరిష్కారాల సమగ్ర సూట్‌ను అందిస్తుంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం సెబితో హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. పబ్లిక్ ఆఫర్‌లో ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ రూ. వరకు ఉంటుంది. 335 కోట్లు, ప్రతి ఈక్విటీ షరుకు రూ.2 ముఖ విలువతో 4,739,336 ఈక్విటీ షేర్లను విక్రయించే షేర్ హూల్డర్‌లు సీఐఈఎల్‌హచ్ఆర్ సర్వీసెస్ లిమిటెడ్ నికర ఆదాయాన్ని అనుబంధ సంస్థలలో అదనపు వాటాల కొనుగోలు, అనుబంధ సంస్థలలో పెట్టుబడి, కంపెనీ యొక్క పెరుగుతున్న వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు గుర్తించబడని అకర్బన సముపార్జనలు, సాధారణ కార్పొరేట ప్రయోజనాల కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తుంది.

## భీమిలి క్లస్టర్ ఇంచార్జి ఆనంద్‌బాబు లైఫ్ మెంబర్షిప్

**మధురవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త**



విజయవాడ మంగళగిరి టీడీపీ సెంట్రల్ ఆఫీస్ లో తెలుగుదేశం పార్టీ శాస్వత సభ్యత్వం భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో భీమిలి నియోజకవర్గం క్లసర్ ఇంచార్జి ఆనందబాబు గొల్లంగి లక్ష రూపాయలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి లైఫ్ టైమ్ మెంబర్‌షిప్ తీసుకున్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా మెంబర్డ్ిప్ కార్డ్‌ను అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితాంతం టీడీపీ యావత్తు కేడర్ ను కాపాడు కొంటూ ప్రజా సేవ చేస్తానని గంటా శ్రీనివాసరావుకి మాట ఇచ్చారు.

## రేపే కమలహాసన్ నటించిన సినీ గీతాలతో గీత్-సంగీత్ సంగీతవిభావరి

### పోస్టర్ ఆవిష్కరించిన ప్రముఖడెంటిస్ట్ డాక్టర్ మనోహార్

**జగదాంబ, నవంబర్ 21, ప్రభాతవార్త**




అందాల నటుడు కమలహాసన్ నటించిన చిత్ర గీతాలతో ఈనెల 23వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ద్వారకా నగర్ పౌరగ్రంథాలయంలో 'ఆకాశం నీ హద్దురా' శీర్షికన సంగీత విభావరిని నిర వ్వహిస్తున్నట్టు గీత్ -సంగీత్ సంస్థ అధినేత, ప్రముఖ గాయకుడు, మాజీ ఎడిసిపి మహమ్మద్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని గురువారం గీత్ సంగీత్ కార్యాలయంలో కార్యక్రమం పోస్టర్‌ను ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ మనోహార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి కమల్‌హాసన్ అభిమానులు, సంగీత ప్రియులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాయకుడు మహమ్మద్‌ఖాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుకొండ రంగారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాంబేకాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు

**మధురవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త**



వాంబే కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మొదలుపెట్టి సరిగ్గా నేటికి 20సంవత్సరాలు వసంతోత్సవాలు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా వాంబే కాలనీ లో 1 2, 3, 4, 5 బ్లాక్‌ల దగ్గర పార్టీ సభ్యత్వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెవెంట్ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ వెంకట్రావు వార్డు ప్రధాన కార్యదర్శి కానూరు అచ్చుతరావు రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగోతి ప్రకాష్ భీమిలి ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి జేపీ రాజు వాంబే కాలనీ టీడీపీ సీనియర్ నాయకులు శంకర్ కొమర కోటేశ్వరరావు సత్యవతి, పిన్నింటి మురళి కొమర, రామారావు గుడివాడ విజయ ఎన్ వెంకటరమణ బమ్మిడి బుచ్చయ్య వై రాము తదితరులు పాల్గొన్నారు.

### ఆరిలోవ పోలీసులకు 'సవాల్'గా మారిన

## క్యారేజీ బాక్సులో గంజాయి క్యారీ

### సెంట్రల్ జైల్లోకి గంజాయి సరఫరా కేసులో ఎన్నో అనుమానాలు...!

**ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త**



విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీలకు గంజాయి సరఫరా చేస్తూ జైలు ప్రధాన ద్వారం వద్ద జైలు శాఖ అధికారులకు పట్టుబడ్డ ఫార్మాసిస్ట్ కడియం శ్రీనివాస్‌ను ఆరిలోవ పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచిన నంతరం బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసు ఆరిలోవ పోలీసులకు సవాల్‌గా మారడమేకాక ఈ కేసులో ఎన్నో అనుమానాలు లెవనెత్తుతున్నాయి. డిఎం అండ్ హెచ్ఓ ద్వారా ఒక ఏడాది కాలంగా కేంద్రకారాగారంలో ఫార్మాసిస్ట్‌గా ఉద్యోగం చేస్తున్న కడియం శ్రీనివాస్ సెంట్రల్‌జైల్లో ఉన్న ఖైదీలకు గంజాయి సరఫరా ఎప్పటి నుంచి చేస్తున్నారో.. అన్నవిషయంతో పాటు బుధవారం క్యారేజీ బాక్సులో సరఫరా చేస్తూ దొరికిన గంజాయి 90 గ్రాములు మాత్రమేనా..! ఆరిలోవ పోలీసులు ఫార్మాసిస్ట్‌పై జాలి చూపి 200 గ్రాములను తారుమారు చేసి 90 గ్రాములే పట్టుబడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ వెంటనే స్పందించి ఈ కేసు విషయమై ఉన్నతధికారులతో విచారణ జరిపి నిజాలను వెలికితీసి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంఘాలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం

### -మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్

**జగదాంబ, నవంబర్ 21, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా సంపద సృష్టిస్తామని మాయమాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అటువంటి కార్యాచరణ చేపట్టికపోగా ప్రజల సంపద దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరల గురించి అలాగే కొత్తగా ప్రతిపాదిస్తున్నటువంటి విశాఖపట్నంలో ఆర్కేబీచ్‌కి వెళ్తే ప్రవేశ టిక్కెట్లు గురించి పెంచిన విద్యుత్ చార్జీల గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జియస్‌టి మీద ఒక శాతం సెస్ విధించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసాఉ. రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్రం జిల్లాల ఇన్నర్‌రోడ్‌లో కూడా టోల్ వసూలుచేసే ప్రతిపాదన ఎంత వరకు సమంజసం అని తీవ్రంగా విమర్శించారు.

## వివిధ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలు

**మధురవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త**

కొమ్మాది సబ్‌స్టేషన్ నందు గల ఎన్టీఆర్ ఫీడర్ పై మరమ్మత్తుల నిమిత్తం పీహెచ్‌సి సెంటర్, కొమ్మాది, చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, చైతన్యటెక్నో స్కూల్ , కె 1, 2, 3 కాలనీ, నవోదయ స్కూల్ డిఆర్‌కె టౌన్‌షిప్, అన్నంరాజునగర్, సాయిచంద్ర లేఅవుట్ గాయిత్రి కాలేజీ కోఎడ్యుకేషన్ అష్ట లక్ష్మీటెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా వుండదు అని తెలిపారు. భక్కన్నపాలెం సబ్‌స్టేషన్ నందు 11కేవీ ఏపిహెచ్‌బి ఫీడర్ పై శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు 33/11కేవీ చెట్టు కొమ్మలు తొలగించుటకు గాను విద్యుత్ నిలుపుదల చేయబడును అని ఏపిహెచ్‌బి కాలనీ, ఆర్‌హెచ్ కాలనీ, ఎఫ్‌సిఐ లేఔట్ షుగర్ కేన్ కాలనీ 3ఆర్‌డి పీఎంపాలెం బస్‌స్టాప్ వరకు విద్యుత్ సరఫరా ఉండదు అని ప్రజలు సహకరించవలసిందిగా ఆపరేషన్ జోన్ 3విశాఖపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అప్పుఘర్ బీచ్ రోడ్డులో రోబరీ గ్యాంగ్ హల్చల్

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

రోబారీ గ్యాంగ్ ఆగడాలు పెరిగిపోతున్నాయి. బుధవారం రాత్రి అప్పుఘర్ బీచ్ రోడ్డులో ఇద్దరు యువకులపై రోబారీ గ్యాంగ్ తెగబడి వారి వద్ద నుండి సోమ్ములు, చేతి గడియారం తీసుకొని పరారైపోయారు. ఇద్దరు స్నేహితులు అప్పుఘర్ బీచ్ ఏరియా కు బీర్లు త్రాగడానికి వెళ్ళారు. అయితే అక్కడికి గుర్తు తెలియని వ్యక్తులు నలుగురు వచ్చారు. వారిని బీర్ బాటిల్ పగలగొట్టి బెదిరించి వారి వద్ద నుండి చేతి గడియారంతోపాటు 320 రూపాయల సోమ్ములు కూడా తీసుకొని పరారైపోయారు. బీర్ సీసాలతో బెదిరించినప్పుడు కొంత గాయాలు కూడా వారికి అయ్యాయి. ఈ మేరకు ఎంపీపీ పోలీసులు కేసు నమోదు చేసి బాదితులను చికిత్స నిమిత్తం కేజిహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై గీతంలో అంతర్జాతీయ సదస్సు

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా నవంబర్ 28నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు వ్యర్థాల నిర్వహణ సర్క్యులర్ ఎకానమి పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నాయని సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘోష్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పి పప్పు తెలిపారు. వివిధ రకాల పరిశ్రమల నుంచి వెలువచే వ్యర్థాలు పట్టణాలు రోజువారి జీవితంలో వినియోగించే ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అసుపత్రి వ్యర్థాలు వంటివి తిరిగి వినియోగించే రీసైకిలింగ్ పద్ధతులతో కొత్త ఆర్థిక వ్యవస్థను సృష్టించడాన్ని సర్క్యులర్ ఎకానమి అంటారని తెలిపారు. సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్క్యులర్ ఎకానమి ఐపిఎల్ఎ గ్లోబల్ ఫోరమ్, 2024 పేరిట జరిగే మిగతా 6లో



# ఐటీలో 5లక్షల ఉద్యోగాలే మా లక్ష్యం

మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

మూడునెలల్లో విశాఖకు టీసీఎస్ వస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఐదు సంవత్సరాల్లో 5లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం తెదేపా హయాంలో 2014 నుంచి 2019 మధ్యలో సుమారు 150కంపెనీలు 50వేల మందికి ఉద్యోగాలు కల్పించాయి. ఈ పరిశ్రమలను ఆనాడు చొరవతో తీసుకొచ్చాం అనేక సదస్సులు ఏర్పాటు చేసి విశాఖపై దృష్టిసారించాం అని అన్నారు. ముందుచూపుతో ఆనాడు డేటా సెంటర్ పాలసీ తీసుకొచ్చి ఆదానీ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం భూములు కేటాయించి శంకుస్థాపనలు చేశాం... అని అన్నారు. కానీ అది మిగతా 6లో

# మహా నిర్లక్ష్యం





రాష్ట్ర పరువు గంగలో కలిపిన అధికారులు -చేతులెత్తేసిన ఏపీఐఐసీ ఇంజనీరింగ్ విభాగం -కొనసాగుతున్న ప్రతిష్టంభన -దిక్కులు చూస్తున్న ఫార్మా కంపెనీలు

6లో

# విశాఖలో 7రెట్లు పెరిగిన వాయు కాలుష్యం

## శాసన మండలిలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖ తీరంలో వాయు కాలుష్య స్థాయి 7రెట్లు పెరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. విశాఖ తీరంలో వాయు కాలుష్యంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి పవర్‌కళ్యాణ్ సమాధానమిచ్చాడు. వాయు కాలుష్యం జరగకుండా పరిస్థితి మెరుగుకు చర్యలు చేపట్టామన్నారు. పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సహమందిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో భారీ పెట్టుబడులు ఆకర్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. పర్యావరణ క్షీణత కాలుష్య ప్రభావం తగ్గించేందుకు చర్యలు చేపట్టాం. దీనిపై పీసీబీ అధ్యయనం చేస్తోంది 2025 జనవరిలో ఈ నివేదిక వస్తుంది. అది రాగానే విశాఖలో తగిన కార్యాచరణ

# ఉన్నత సౌకర్యాలతోనే విశాఖ ఐటీ అభివృద్ధి

## అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా



భీమిలి, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐటీకి విశాఖను గమ్యస్థానంగా చెయ్యడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. 10వలే మందికి ఉపాధి కల్పించే టీసీఎస్ కంపెనీని విశాఖ కు తీసుకు వస్తున్నందుకు ఐటీ మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలియజేస్తూ బెంగళూరు, హైదరాబాద్ తదితర నగరాల్లో మాదిరిగా ఉన్నత స్థాయి సౌకర్యాలను ఇక్కడా కల్పించాలన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఐటీపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రుషికొండ ఐటీ హిల్స్ పరిసరాలు సాయంత్రం 6-7గంటల సమయానికే నిర్మానుష్యంగా మారుతున్నాయని తెలిపారు. రోడ్లు మిగతా 6లో

ఐటీ రంగం అభివృద్ధిపై

# అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఐటి రంగంలో పెను మార్పులు చేపట్టి ఉద్యోగ కల్పన కృషి చేయాలి -ప్రపంచంలో టాప్ 10 కంపెనీలు విశాఖకు వచ్చే విధంగా మంత్రి నారా లోకేష్ కృషి చేయాలి -ఇతర దేశాల ప్రజల అలవాట్లకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలి -ప్రపంచ మొత్తం ఐటి రంగంలో విశాఖ వైపు చూసే విధంగా కృషి చేయాలి -రానున్న రోజుల్లో 20వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి



6లో

# ఏపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ప్రమాణ స్వీకారం





6లో

# డిసెంబర్ 2 నుంచి 30 వరకు మార్గశిర మాసోత్సవాలు

పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ..ఆలయం వద్ద ప్రతి రోజూ అన్నదానం, డిసెంబర్ 26న మహాన్నదానం : ఆలయ ఈవో




6లో



తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ భేటీ అయ్యారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిత్యం పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండాలని జగన్మోహన్‌రెడ్డి సూచించారు. ఈ భేటీలో పార్టీ సీనియర్ నాయకులు దాడిశెట్టి రాజా, గడికోట శ్రీకాంత్ పాల్గొన్నారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# గంజాయి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

## రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి





6లో

వాల్తేరు తాత్కాలిక డీఆర్ఎంగా

# మనోజ్‌కుమార్ సాహు

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్ తాత్కాలిక డిఆర్ఎంగా మనోజ్ కుమార్ సాహూను నియమిస్తున్నట్లు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో డిఆర్ఎంగా ఉన్న సౌరబ్ ప్రసాద్ సిఐడి దాడిలో నిందితులుగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



నాటి ప్రతిపక్ష నేతగా విశాఖ వచ్చిన

# చంద్రబాబుపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలి

## టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో రాష్ట్ర ప్రతిపక్ష నాయకునిగా విశాక పర్యటనకు వచ్చినప్పుడు నాటి వైసిపి నాయకులు, విమానాశ్రయం నుంచి వెలుపలకు రాకుండా ఆయనకు వ్యక్తిగత నినాదాలతో విశాఖ విమానాశ్రయం ప్రాంతాన్ని ముట్టడించి విమానాశ్రయంకు వచ్చే ప్రయాణీకులను భయభ్రాంతులకు గురిచేసి జెడ్ కేటగిరి వున్న చంద్రబాబునాయుడు ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినా నాటి వైసీపీ ప్రభుత్వం అండతో అంతటి దారుణానకి ఒడిగట్టిన వైసీపీనాయకులు కె కె రాజు, అతని అనుచరుడు ఆల్ల శివగణేష్ సేనాపతి అప్పారావు, బాణాల శ్రీనివాసరావు, కోలాగురువులు తదితర రౌడీషీటర్లు పేర్లు ఎఫ్ఐఆర్ నందు చేర్చకుండా కేసు రిజిష్టార్ చేసినారు. నేటికి కూడా ఆ కేసుపై ఎటువంటి విచారణ జరగక దిక్కుదివానా లేకుండా పోయింది. అప్పటి కేసు పురోగతి లేదు అని నేను విశాఖ ఏయిర్‌పోర్టు పోలీసు స్టేషన్ నుందు ఫిర్యాదు చేస్తే తూ తూ మంత్రంగా నాడు కట్టిన ఎఫ్ఐఆర్ కాపీని నాకు అందించారు. ఇప్పటికైనా విశాఖ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి నాటి ఆటవిక చర్యలు పాల్పడిన వారిని అతని అనుచర గనాన్ని అరెస్టు చేయాలని డిమాండ్‌చేసారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. జరిగిన సంఘటనపై ఇప్పటికైనా సమగ్ర విచారణచేసి దోషులను శిక్షించాలని కోరారు. న్యాయం జరిగేంతవరకు పోరాడతానని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ప్రత్తిసాగును సందర్శించిన


# నెదర్లాండ్ శాస్త్రవేత్తలు



10లో

## నేడు శివపార్వతుల కళ్యాణం

### ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ



మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాధవధార లో వెలసిన శ్రీ భ్రమరాంకా మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం శివ పార్వతి కళ్యాణం ఉదయం 8 గంటలు నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. గురువారం ఉదయం ఆలయ ఆవరణంలో మాట్లాడుతూ సింహాచల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాథ్ దంపతులు పూజలో పాల్గొంటారని పేర్కొన్నారు. భక్తులు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చినట్టు తెలిపారు.

## సీతం గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించిన పుస్తక ప్రదర్శన

మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాల గ్రంథాలయంలో పుస్తకపఠనం మరియు జీవితకాల అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను గొప్ప పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనలో ఇంజనీరింగ్, కంపిటేటివివ్, గేట్, సాహిత్యం మరియు ప్రాచీనమైన పుస్తకాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఆహ్లాదకరంగా తిలకించారు. కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ మజ్జి శశిభూషణరావు పుస్తకం చదవడం వలన మేధో వృద్ధిని ప్రోత్సహించడం మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో గ్రంథాలయాలు పోషించే కీలక పాత్రను గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరి ఆలోచనలు, స్ఫూర్తికి ఎంతో దోహదపడతాయని ఎటువంటి పుస్తక ప్రదర్శనల వలన విద్యార్థులు మరియు అధ్యాపకులకు కొత్త దృక్కోణాలను అన్వేషించడానికి, వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతున్న పోకడలను కనుగొనడానికి, అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి చాలా ఉపయోగకరం అని అభిప్రాయం తెలిపారు. ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, గ్రంథాలయాధికారిణి డా.ఎల్.సత్యవతి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వయో వృద్దులకు వీల్ చైర్ పంపిణీ

గాజువాక,నవంబర్21,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు అధ్యక్షులు జిలకర్ర రమణ చొరవతో శ్రీనగర్‌కి చెందిన వయో వృద్దులు వీరభద్రరావుకు గురువారం గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్ చేతులమీదుగా వీల్ చైర్ అందజేయడమైనది. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన వయోశ్రీ పథకం ద్వారా వయో వృద్దులకు అవసరమైన చేతి కర్ర,కమోడ్,వినికిడి మెషీన్ ,కళ్లజోడు వంటి ఉపకరణాలు జిలకర్ర రమణ ద్వారా ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి రోహిణి శ్రీనగర్ ప్రాంతంలో వున్న వయో వృద్దులను గుర్తించి వారికి సహాయం చేసినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిలకర్ర భువనేశ్వరి , బొత్స దిలీప్ ,రంగనాయకులు , మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో నాణ్యత పాటించాలి

ఆనందపురం, నవంబర్ 21, ప్రభాతవార్త



వివిధ గ్రామాలలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డైరెక్టర్ వైవికే షణ్ముఖ కుమార్ సూచించారు. మండలంలోని కణమాం, శొంట్యాం పంచాయతిల లో అమలు జరుగుతున్న ఊటగుంటలు, మొక్కల పెంపకం, నీటి నిల్వలు కోసం నిర్మిస్తున్న చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా షణ్ముఖ రావు మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యం నివారణ చర్యలు చేపట్టడం ఈ పనులు ముఖ్య ఉద్దేశమన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలన చేసి నిధులు దుర్వినియోగ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమాదేవి, ఏపిడి ఆంజనేయులు, ఎంపీడీవో డాక్టర్ వి.జానకి తదితరులు పాల్గొన్నారు.

## అందరి హీరోల అభిమానులు చూడాల్సిన సినిమా మెగా స్టార్ ఫ్యాన్

### నవంబర్ 29న విడుదల - దర్శకుడు కిరణ్ వారియర్

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త



అల్లు ప్రొడక్షన్స్‌బ్యానర్ పై కిరణ్ వారియర్ దర్శకత్వంలో లుక్స్ రాజ్ హీరోగా సై ఫేమ్ సూర్య ప్రధాన పాత్రలో సోనిరెడ్డిహీరోయిన్ గా అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాతగా, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావుసమర్పణలో నిర్మించిన మెగాస్టార్ ఫ్యాన్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా గురువారం పెద వాల్తేరు లో గల అన్నపూర్ణ కాంప్లెక్స్ లో మీడియా సమావేశం జరిగింది. డైరెక్టర్ కిరణ్ వారియర్ మాట్లాడుతూ, మెగాస్టార్ అభిమానిగా సినిమా తీశాను. అందరు హీరోల అభిమానులు చూడాల్సిన సినిమా అన్నారు. సాండి అద్దంకి , లీలా శివ అద్భుతమైన సంగీతం అందించారు అని ప్రశంసించారు. లుక్స్ రాజ్ మంచి నటన హైలైట్ అవుతుంది అన్నారు. హీరోయిన్ సోని రెడ్డి బాగా నటించారు.. హీరో, విలన్ పరస్పరం ఆటంకాలు వారికి తెలికుండా కథ నడుస్తుంది. ఫ్రైడే నుంచి ఫ్రైడే 150 మధ్యలో వచ్చిన సినిమాలు నేపథ్యం ఇందులో వుంటుంది. ఈ సినిమా 41 రోజులు పాటు యలమంచిలి, తుని వంటి ప్రాంతాల్లో షూటింగ్ చేశాం అన్నారు. ఎవరినో స్ఫూర్తిగా తీసుకుని ఎదిగిన హీరో కథే ఈ సినిమా అన్నారు. యువ హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ, ఈరోజుల్లో సినిమా తీయడం కన్నా విడుదల కష్టం అన్నారు. ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ పతాకంపై తన తండ్రి అచ్యుత రావు సినిమాలు తీస్తున్నారు అని తెలిపారు. ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు సహకారంతో ఈ సినిమా ఈనెల 29 న విడుదల అవుతుంది అన్నారు. ట్రెండ్ బట్టి థియేటర్లు లో సినిమాలు విడుదల సంఖ్య పెరిగాయి అన్నారు. అందరూ హీరో అభిమానులు చూడదగ్గ సినిమా అన్నారు. నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ, గతంలో కలియుగ భగవాన్ సినిమా తీశాను అని గుర్తు చేశారు. చిత్రం టైటిల్ ను తిరస్కరించడంతో చిరంజీవి కార్యాలయం నుంచి ఎన్ వో సి తీసుకోవాల్సి వచ్చింది అని గుర్తు చేశారు. ఇందులో నటులందరు బాగా కష్టపడి పని చేశారు అన్నారు. ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్లతో కథ నడుస్తుంది అన్నారు. లుక్స్ రాజ్ డ్యాన్సులు అదర గొట్టారు అని ప్రశంసించారు. భవిష్యత్ లో తెలుగు చిత్ర పరిశ్రమ విశాఖలో స్థిర పడుతుంది అన్నారు. ప్రభుత్వం చిన్న సినిమాలకు ప్రోత్సాహం ఇవ్వాలి అని కోరారు. అద్భుతమైన రీతిలో (గ్రాఫిక్స్) అందించిన శ్యామ్ గారికి ధన్యవాదాలు తెలిపారు.. అదేవిధంగా ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు ప్రోత్సాహం మరువలేనిది రిలీజ్ చేసేందుకు ఆయన చేసిన సహాయం కృతజ్ఞతలు తెలిపారు. హీరో లుక్స్ రాజ్ మాట్లాడుతూ, మెగాస్టార్ కథ చెప్పగానే తాను చేయలేను అని చెప్పేసాను అన్నారు. చివరకు డైరెక్టర్ మీద నమ్మకంతో సినిమా చేశాను. పాటలు ప్రేక్షకులని బాగా ఆకట్టుకుంటాయి అన్నారు. నటుడు సూర్య మాట్లాడుతూ, ఇందులో తాను ఒక మంచి పాత్ర చేసాను. డైరెక్టర్, నిర్మాతలకు ధన్య వాదాలు తెలిపారు. హీరో లుక్స్ రాజ్ నటన ఆకట్టుకుంటుంది. సినిమా విడుదల కావాలి అంటే ఎంతో కష్టపడాలి అన్నారు. ప్రేక్షకులు, మీడియా చిన్న సినిమాలను ప్రోత్సహించాలి అని కోరారు. కొన్ని ప్రొడక్షన్ హౌస్ పనులు కారణంగానే సినిమాలు తక్కువ చేస్తున్నాను. ఇందులో తాను హీరో స్నేహితుడు పాత్ర చేశాను అని వివరించారు. ఇది పూర్తిగా ఫ్యామిలీ డ్రామా సినిమా అన్నారు. రెండో హీరోయిన్ భవన సీత మాట్లాడుతూ, అందరూ కష్టపడి పని చేసిన సినిమా అన్నారు. తనకు ఇది తొలి సినిమా అన్నారు. ఈ సినిమాలో తాను సూర్య కి జంట గా నటించాను. మీడియా సమావేశంలో ఎడిటర్ శ్యాం కుమార్, నటుడు గణేష్ పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండపై జాతీయ జెండాతో పర్యాటకులు సందడి

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాలకొండకు ప్రతీ రోజూ పర్యాటకులు తాకిడి ఎక్కువ అవుతుంది.దీంతో వంజంగి మేఘాల కొండ ప్రాంతం అంతా పర్యాటకుల కేరింతలు కొడుతూ మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుని కిరణాలు ప్రత్యక్షంగా తిలకిస్తూ తన్మయం చెందుతూ వారి ఫొటోలు ఉన్న సెల్ ఫోన్ల కెమెరాలతో సెల్ఫీలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు.గురువారం వంజంగి మేఘాల కొండలు యదేచ్ఛగా పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంది.వంజంగి మేఘాల కొండ ప్రకృతి ప్రసాదించే అందమైన దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు వచ్చారు.పర్యాటకులు భారతీయ మువ్వన్నెల జాతీయ జెండాను తీసుకు వచ్చి వంజంగి మేఘాల కొండపై జాతీయ జెండాతో సందడి చేసారు.జెండాను కొండపై నుంచి చూపుతూ సెల్ కెమెరాలతో ఫోటోలు తీసుకుంటూ పర్యాటకులు అందర్నీ ఆకర్షించారు.తెల్లవారు జామున మంచు మేఘాల మధ్యనుంచి ఉదయించే సూర్య కిరణాలు తిలకిస్తూ చలిని సైతం లెక్కచేయకుండా పర్యాటకులు ఎంజాయ్ చేసారు.

## కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు



ఆనందపురం నవంబర్ 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని పలువురు సర్పంచులు, నాయకులు చెప్పారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. గండిగుండం నుంచి రామవరం మీదుగా కొత్తవలస వరకూ ఉన్న తారు రోడ్డు పూర్తిగా శిథిలమై నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వం హయాంలో కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 7 కోలో మీటర్లు పొడవైన రోడ్డు పునర్నిర్మాణానికి రూ.1.60 కోట్ల నిధులు మంజూరు చేయించారని నాయకులు తెలిపారు. దీంతో 10 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. అలాగే మండలంలోని దబ్బంద, అరిగిమెరక, దొంతల వారి కళ్ళాలు, ఆకులవారి కళ్ళాలు, గంగసాని అగ్రహారం, రామవరం పాలవలస, లొడగలవాని పాలెం, తర్లువాడ, గంభీరం, పేకేరు, వేములవలస తదితర గ్రామాలలో తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు నిర్మాణానికి రూ. 5.77 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. దీంతో మండలంలోని చాలా గ్రామాల రోడ్ల సమస్య పరిష్కారం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, సీనియర్ నాయకుడు తాట్రాజు అప్పారావు, రామవరం, కనమామ్ సర్పంచ్ లు యర్ర పైడిరాజు, ఆబోతు అప్పలరాము, నాయకులు గంట్రెడ్డి రమేష్, పప్పల శ్రీకాంత్, బంటు చిన్న, పాండ్రంకి అప్పల రాజు, కట్టమూరి స్వామి నాయుడు, మద్ది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగున 'కార్పొరేటర్ గోవిందరెడ్డి'కి ఆశీర్వాదాలు

గాజువాక, నవంబర్ 21, ప్రభాతవార్త




మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి అధికారం చేపట్టాలని మ్రొక్కుకున్న మ్రొక్కు తీర్చుకోవడం కోసం జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర రెండో రోజుకు చేరుకుంది. విశాఖ జిల్లా తుంగ్లాం నుంచి భద్రాచలం వరకు కొనసాగే ఈ పాదయాత్ర మొదటి రోజు 30కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. తిరిగి గురువారం ఉదయం అచ్చుతాపురం గొర్లి ధర్మవరం నుంచి ప్రారంభమై మధ్యాహ్నంకి యలమంచిలి మీదుగా నక్కపల్లి వరకు పాదయాత్ర కొనసాగింది. చంద్రబాబు కోసం చేపట్టిన ఈ పాదయాత్రకు అడుగడుగునా తెదేపా శ్రేణులు,అభిమానులు ఆశీర్వాదాలు అందించారు. పూల వానతో స్వాగతం పలికారు. గత వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కేసు పెట్టి జైలుకు పంపించారని, కలత చెందిన తాను తిరిగి అధికారం చేపట్టేలా భద్రాద్రి రాముడు కరుణించాలని మ్రొక్కున్నానని ఆ మ్రొక్కు తీర్చుకునేందుకు తాను పాదయాత్ర చేపట్టినట్లు ఎం బి సి మాజీ చైర్మన్, జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి తెలిపారు. ఈ యాత్ర సుమారు 360కిలోమీటర్లు కొనసాగుతుందని ఇప్పటికె 65కిలోమీటర్లు పూర్తి అయిందని అన్నారు. ప్రజలకోసం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు చంద్రబాబును ఎవరు ఏమి చేయలేరని కాకి గోవిందరెడ్డి తెలిపారు. ఆయన వెంట వరహాల రాజు,నర్సింగ్ ,కోన హరి గజిని శ్రీను,ఎ వి వి సత్యనారాయణ,ముప్పిడి చంటి,అప్పారావు ఉన్నారు.

## రవాణా శాఖలో ఆధ్వర్యంలో వాహనాల వేలం

మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త



వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాహనాలన్ని నవంబర్ 30వ తేది మధ్యాహ్నం 4:00 గంటలకు ఉప రవాణా కమీషనర్ కార్యాలయములో వేలం వేసేందుకు నిర్ణయించామని జిల్లా రవాణా శాఖ ఉప రవాణా కమీషనర్ జి ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గడువు పూర్తయినా, నిబంధనల మేరకు అపరాధ రుసుము మరియు పన్నులు చెల్లించకుండా వాహనాలను వదిలివేసిన వారి నుంచి స్పందన లేక పోవడంతో బహిరంగ వేలానికి నిర్ణయించామని తెలియజేశారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం వేయబడును.వేలం రోజునకు ముందు సదరు యజమానులు/ ఫైనాన్సియర్స్ కట్టవలసిన పన్నులు మరియు అపరాధ రుసుము చెల్లించి వాహనాన్ని తీసుకు వెళ్ళవచున్ని తెలిపారు.లేనిచో తదుపరి ఎటువంటి తాఖీదు లేకుండా వాహనములను వేలం వేయబడును అని అన్నారు.ఇతర అంశాలన్ని నోటీసు బోర్డులో పరిశీలించుకోవాలన్నారు సీజు చేసిన వాహనములను మద్దిలపాలెం, మధురవాడ, సింహాచలం ఆర్ టి సి డిపోలలో, గంభీరం, ఆఫీసు డ్రైవింగ్ ట్రాక్ నందు ఉంచామన్నారు. వేలములో పాల్గొనదలచిన వారు ధరావత్తు మొత్తము పది వేలు రూపాయలు చెల్లించి వేలము పిదప పాట మొత్తము సొమ్ము అదే రోజు చెల్లించి వాహనములను 3 దినములలో తీసుకొని వెళ్ళనిచో పాటదారుని సొమ్ము ప్రభుత్వంనకు జమచేయబడును తిరిగి ఇవ్వబడదు అని తెలయజేయడమైనది అన్నారు.మరిన్ని వివరాలకు రవాణా శాఖ కార్యాలయం, విశాఖ పట్నం నందు పని వేళల్లో సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చునన్నారు. విశాఖపట్నంలోని మాధవధారలో గల ఉప రవాణా కమీషనర్ కార్యాలయములో వేలం ఉంటుందని తెలిపారు.

## నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకిలో ఉన్న 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలోని లైన్లులో మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జోన్-3 ఈ ఈ పోలాకి శ్రీనివాస రావు తెలిపారు. గంభీరం ఏపీఐఐసి, వెల్లంకి బొడ్డపాలెం, గారిపేట తదితర గ్రామాలలో గల గృహ, పారిశ్రామిక, వ్యవసాయ మోటార్ల వినియోగదారులకు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పోలాకి శ్రీనివాస రావు తెలిపారు.

## ప్రేమను కొనసాగించలేదని యువతిపై ఓ యువకుడు దాడి

గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త

తాను ప్రేమించిన యువతి తనతో ప్రేమను కొనసాగించటం లేదని కోపంతో ఓ యువకుడు యువతి పై దాడికితెగబడ్డాడు. చేసి గాయపరిచాడు. ఏకంగా ఇంటిలోకి ప్రవేశించి మరి దాడి చేసిన ఘటన మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబందించిన వివరాలు......మర్రిపాలెం ప్రాంతానికి చెందిన పుట్టా సాయితేజ అనే యువకుడు డాబాగార్డన్ వద్ద సూర్య మొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. బేహరా పాలిటెక్నిక్ కళాశాలలో యువకుడు డిప్లొమా చేస్తున్న సమయంలో తనతోపాటు 60వ వార్డు పరిధి ఎక్స్సర్విస్మెన్కాలనీ ప్రాంతంలో తన తల్లిదండ్రులతో ఉత్తరప్రదేశ్ ప్రాంతనికి చెందిన ఉశ్వహకాజల్ అనే యువతి చదువుకునేది. ఆ సమయంలో ఒకరిపై ఒకరు ఇష్టం పెంచుకోవడంతో ప్రేమకు దారితీసింది. గత 8 ఎళ్ల నుండి ప్రేమించుకుంటున్నారు. కొంత కాలం సరదాగ గడిపిన సాయితేజ ఇటివల ప్రతి విశయంలో కోపగించుకొవటం, ఆ ఆవేశంలో ఆమె పై దాడి చేస్తుండటంతో పెళ్లికి ముందే ఇలా ఉంటే పెళ్లి అనంతరం మరేల ఉంటాడో అని ఉహించుకున్న కాజల్ సాయితేజను దూరం పెట్టింది. ఇది సహించలేని సాయితేజ ఆమెను వెంబడించటం, మర్యదగా తనతో వస్తావా, రావా అనటం, రాకపోతే తాను ఏమిటో చూపిస్తా అని బెదిరించటం చేసే వాడు. ఇది ఇలా ఉంటే బుధవారం ఉదయం కాజల్ తన ఇంటి నుండి తను పని చేస్తున్న ఆఫీస్కు వెళ్లేందుకు ఇంటి నుండి వస్తున్న సమయంలో అక్కడ మాటు వేసిన సాయితేజ వెంబడించడంతో గమనించిన కాజల్ అక్కడ నుండి తన ఇంటికి పరుగు తీసింది. ఆ యువతితో పాటు సాయితేజ వెంబడించి తన ఇంట్లోకి బలవంతంగా వెళ్లి ఆ యువతిని బైటకు లాగి జట్టు పట్టుకుని లాగి దాడి చేశాడు. అనంతరం సాయితేజ అక్కడ నుండి పరార్ అయ్యే సమయంలో గాయపడిన యువతి పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న మల్కాపురం పోలీసులు కోరమాండల్ బస్టాప్ వద్ద మాటు వేసి సాయితేజ అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి విచారించారు. విచారణలో యువతిపై దాడి నిజమే అని తెలుసుకొని గురువారం రిమాండ్కు తరలించారు. వచ్చే నెల 5వ తేది వరకు సాయితేజకు కోర్టు రిమాండ్ విధించినట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు.

## ఇళ్ల నిర్మాణాల పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, నవంబర్ 20, ప్రభాతవార్త



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనుల్లో మరింత పురోగతి సాధించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాల మేరకు ఇండ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ఇండ్ల నిర్మాణాల పనుల్లో వెనుకబడిన మండల అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందిస్తూ అప్రమత్తం చేస్తూ పనుల్లో జోరు పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో డిస్టిక్ హౌసింగ్ హెడ్ ఏ శ్రీనివాసరావు.,డి.ఈ కే సూర్యరావు, పిడి యు సి డి సత్యవేణి, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ బివి రమణమూర్తి, మండల్ ప్రత్యేక అధికారులు, ఏఈ లు ఇతర జిల్లా అధికారులుపాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే



కూనవరం, నవంబర్ 21, ప్రభాతవార్త

కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామంలో బుధవారం తెల్లం ముత్తయ్య నివాస గృహం అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధం అయ్యింది. సుమారు రూ.4 లక్షల వరకు ఆస్థి నష్టం సంభవించింది. కట్టుబట్టల తో కుటుంబ సభ్యులు బైటపడ్డారు. ప్రమాద సంఘటన తెల్సుకున్న వెంటనే బాధిత కుటుంబానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషాదేవి దంపతులు తక్షణ సహాయం క్రింద 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపడం జరిగింది. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా నివాస గృహం మంజూరు చేయడం జరుగుతుందని సమాచారంగా తెలియజేశారు. గురువారం రోజున బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తెల్లం నిరోషా, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, కూనవరం మండల పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు నోముల సత్యనారాయణ, సాయిల రాజేష్, నలజాల శ్రీకాంత్, సాయికిరణ్, వినోద్, శ్రీను, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బాధిత కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షులు కాకునూరి కృష్ణార్జునరావు బియ్యం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

## విశేషంగా స్వర్ణపుష్పార్చన



సింహచలం, నవంబర్ 21, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారికి ఆదివారం స్వర్ణపుష్పార్చన విశేషంగా జరిగింది. ఉదయం 7గంటల కు ఆలయ కల్యాణమండపం లో స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేశారు. 108 స్వర్ణసెంపెంగపుష్పాలతో అర్చకులు స్వామికి ఆష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలును అందజేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు ఈ పూజ నిర్వంహిచారు.

## సింహాద్రినాథుని దీక్షలు తేదీలు ఖరారు

### డిసెంబర్ 2,12వ తేదీల్లో ప్రారంభం -జనవరి 12న ముగింపు



సింహచలం, నవంబర్ 21, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహాలక్ష్మి నృసింహాస్వామివారి దేవస్థానంలో ప్రతి ఏటా జరిగే నృసింహా దీక్షలు డిసెంబర్ 2వ తేది నుండి ప్రారంభంకానున్నట్లు వి.త్రినాధ్‌రావు తెలిపారు. 40రోజుల మండల దీక్షలు 2వతేదిన 32రోజుల దీక్షలు 12వ తేదీన రెండు విడతలుగా ప్రారంభించిచున్నట్లు వెల్లడించారు.జనవరి 12వ తేదిన దీక్షలు విరమణ వేడుక జరుగుతుందని తెలిపారు. దీక్షలు ఆచరించిన భక్తులు తులసిమాల, స్వామివారి ప్రతిమ ,దేవస్థానం అందజేస్తుం దని తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు బాగాస్వాములై సింహాద్రి నాదుని కృపకు పాత్రులు కావాలని ఇవో విజ్ఞప్తి చేశారు.

## అడవివరం హైస్కూల్‌లో ఫిజికల్ సెన్స్‌కాంప్లెక్స్



సింహచలం, నవంబర్ 21, ప్రభాతవార్త

98వార్డు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫిజికల్ సెన్స్ కాంప్లెక్స్ కార్యక్రమాన్ని డిఇవో ప్రేమ్ కుమార్ సందర్శించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉన్న ప్పుడే విద్యార్థులకు పూర్తి న్యాయం చేయగలరు అని నిరంతర పాఠనా ఆసక్తి ,నైపుణ్యము విలువ తో కూడిన విద్యను బోధించనప్పుడే ఉపాధ్యాయు లు కృషి చేయాలని, ప్రపంచంలో దేశంలోను అమలు అవుతున్న మానవ వనరులను ప్రతి ఉపాధ్యా యుడు ఆప్డేటెడ్‌గా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రవేటు కార్పొరేట్ పాఠశాలలు దీటుగా తిర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని విశాఖపట్నం డిఈవో ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమంది పైడిరాజు తదితరలు పాల్గొన్నారు.

## యూపీఐపై ఎఫ్‌డీను తీసుకువచ్చిన సూపర్‌డాట్ మనీ

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

సూపర్ మనీ సూపర్ ఎఫ్‌డిని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది పూర్తి డిజిటల్ పొదుపు ఉత్పత్తి ఇది ఫిక్స్‌డ్ డిపాజిట్లకు యూపీఐ సౌలభ్యాన్ని అందిస్తుందని ఆసంస్థ ప్రతినిధి ప్రకాష్ షికారియా చెప్పారు. ప్రక్రియగా పూర్తిగా డిజిటల్ గా అనువైనదిగా అత్యంత రివార్డింగ్‌గా మార్చడం ద్వారా ఎఫ్‌టీలను పునర్నిర్వచించడం కంపెనీ లక్ష్యం అన్నారు. సూపర్ డాట్ మనీ లోని వినియోగదారులు ప్రస్తుతం ఆర్బీఐ చే ఆమోదించబడిన ఐదు బ్యాంకుల నుంచి ఎంచుకోవచ్చునన్నారు. సూపర్ మనీ పై అన్ని ఎఫ్‌డీలు డీఐసీజీసీ ద్వారా 5లక్షల వరకు బీమా చేయబడతాయన్నారు. పరిశ్రమ మొదటగా సూపర్ ఎప్‌డి అనేది యువ భారతీయలలో పొదుపులను ప్రోత్సహించే లక్ష్యంతో ఉన్న ఉత్పత్తి అని సూపర్ ఎఫ్‌డితో వినియోగదారులు రూ. కంటే తక్కువ ఎఫ్‌డి లను బుక్ చేసుకోవచ్చునన్నారు. వేయి , 9.5 శాతం వరకు వడ్డీ ని కూడా పొందవచ్చున్నారు. డిజిటల్ స్దానికుడు ఆర్థికంగా అవగాహన ఉన్న కొత్త యుగం భారతీయ పెట్టుబడిదారుని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి రూపొందించబడిందని తెలిపారు.

## 25 నుంచి సహకార సంస్థ ఐరాస అంతర్జాతీయ దినోత్సవం 2025

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభిస్తారని ఇఫ్కో లిమిటెడ్ భారత సహకార మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార కూటమి సంయుక్తంగా ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో అంతర్జాతీయ సహాకర ఉద్యమానికి ప్రధాన సంస్థ అంతర్జాతీయ సహకార కూటమి 130సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రలో మొదటిసారిగా ఇఫ్కో చొరవతో ఐసీఏ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ సహాకర సదస్సు భారతదేశంచే నిర్వహించబడుతోందని భారత ప్రభుత్వ సహాకర మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. ఆశిష్‌కుమార్ భూటనీ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ సహాకార మంత్రి అమిత్‌షా నవంబర్ 25 మధ్యాహ్నం 3గంటలకు పాల్గొంటారని తెలిపారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొంటారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025పై స్మారక స్టాంప్ కూడా విడుదల చేయబడుతుందన్నారు. ఈకార్యక్రమానికి భూటాన్ ప్రధాన మంత్రవి దాషో షెరింగ్ టోబ్గే జీ ఫిజీ ఉప ప్రధాన మంత్రి మనోవా కమికామికా కూడా హాజరవుతారని ఎండి డాక్టర్ యూఎస్ అవస్తి మీడియాకు వివరించారు. నవంబర్ 25నుంచి 30 వరకు న్యూఢిల్లీలోగల ప్రగతి మైదానంలోని భారత్ మండపం ఐటీసీఓలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



## ప్రగడను సన్మానించిన జనసేన నాయకులు

అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావును నాగులాపల్లి జనసేన నాయకులు సన్మానించారు. ఈ సందర్భం గా కర్రి వాసు, మొల్లేటి రాంజీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పార్టీ అభివృద్ధి, జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గెలుపు కు మంచి కృషి చేసినందుకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టారని అన్నారు. ఎమ్మెల్యే సీటు దక్కకపోయినా చిత్తశుద్ధితో ఎమ్మెల్యే సుందరపు గెలుపుకు కృషి చేసారని, ఇద్దరు నాయకులు ఐకమత్యంగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## యువత మాదకద్రవ్యాల మత్తులో పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

### శ్రీ ప్రకాష్‌లో జరిగిన సంకల్పం కార్యక్రమంలో విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి

పాయకరావుపేట, నవంబర్ 21,ప్రభాతవార్త




యువత మాధకద్రవ్యాల మత్తులో పడి తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి విద్యార్థులకు సూచించారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సంకల్పం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, నష్టాలు తదితర కీలక అంశాలపై అవగాహన కలిగించారు. సందర్భంగా డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ నేడు నేరప్రవృత్తి సమయానుగుణంగా, కాలానుగుణంగా మారుతుందని అంటూ ఆయన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత మాదక ద్రవ్యాలను రవాణా చేయడం, వాటిని అమ్మడం వంటివి చేపట్టి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. యువత ఇటువంటి చర్యలలో పాల్గొన్న ట్లయితే వారికి 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందన్నారు. ఇటువంటి అనాలోచిత నేరాల వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారమయమవుతుందన్నారు. టెక్నాలజీ పెరగడం ద్వారా సోషల్ మీడియాలో నేరాలు చేయడం, తప్పుడు సందేశాలు ప్రచారం చేయడం, సైబర్ నేరాలు పెరుగు దల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలకు దగ్గరలో ఉన్న మనం వీటిని అరికట్టవలసిన బాధ్యత ఈ ప్రాంత యువతపై ఉందని, మాదకద్రవ్యాల కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలపడంలో అందరూ సహకరించాలని, వారి విషయాలు గోప్యంగా వుంచబడతాయని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు జరిగినపుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి తెల్పడం ద్వారా వాటిని అరికట్టవచ్చని, వీటిని నివారిం చడానికి పోలీస్ వ్యవస్థ నిత్యం తమ సామర్థ్యాన్ని పెంపొందించుకొంటూ, ప్రజలకు, యువతకు అవగా హన కల్పించడం పోలీస్ వ్యవస్థ బాధ్యతగా తీసుకొని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో నిత్యం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ అఫ్ పోలీస్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఒక్కసారి సరదాగా చెయ్యాలని అనిపించే అలవాట్లు, స్నేహితుల ప్రోద్బలంతో పార్టీలలో సరదా కోసం మొదలుపెట్టి దురలవాట్ల జోలికి వెళ్లకూడ దని విద్యార్థులకు ఆయన హితబోధ చేశారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత గమ్యాలను చేరుకోవడానికి నిత్యం శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలు, నష్టాలు గురించి శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ఆవరణలో సమావేశ వేదిక వద్ద వీడియోల ద్వారా ప్రదర్శిం చారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని రూపొందించడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. సంకల్ప సభలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిఐజి గోపినాథ్ జట్టి ని, సూపరిండెంట్ అఫ్ పోలీస్ తుహిన్ సిన్హాలకు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ జ్ఞాపిక ను బహూకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పోలీస్ డిప్యూటీ సూపరెండెంట్ జిఆర్ఆర్. మోహన్,పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి.అప్పన్న, కూమారస్వామి, రామకృష్ణ,ఎస్సై పురుషోత్తం,ఏఎస్ఐ జే.గోవిందరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కుళాయి కనెక్షన్ కావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే..!

### కాంట్రాక్ట్ సిబ్బంది మాట.. ఆందోళన చెందుతున్న గ్రామస్తులు...

నక్కపల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త



ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా వారి నివసి స్తున్న ఇంటికి డబ్బులు కుళాయి కనెక్షన్ కావాలంటే డబ్బు తెలిస్తే అవుతుందని.. లేకపోతే కనెక్షన్ ఉచితంగా కనెక్షన్ కావాలంటే కొంత సమయం ఆగాల్సిందేనని.. వేగంగా కనెక్షన్ కావాలంటే కొంత డబ్బులు చెల్లించి కనెక్షన్ పొందండి.. అంటూ గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో కొంతమంది కాం ట్రాక్టు సిబ్బంది ప్రవరిస్తున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటిం టికీ కుళాయి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి పైపులైన్లు వేసి ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేయాలన్నది ఈ పథకం ఉద్దేశ్యం. గత ప్రభుత్వంలో నియోజకవర్గా నికి సుమారు రూ.200 కోట్లు కేటాయించారు. సుమారుగా రూ.133 కోట్ల విలువైన పనులు పూర్త య్యాయి. ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్లు నిర్మించి, ప్రధాన వీధుల్లో పైపులైన్లు వేసి, మెయిన్ పైపులైనుకు కుళాయి పాయింట్లు ఏర్పాటు చేశారు. ఆపై మెయి న్లైను నుంచి లూపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. మండలంలోని గొడిచర్ల గ్రామంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులు కొద్ది రోజులుగా జరుగుతు న్నాయి. మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్నవారికి, మెయిన్లను నుంచి మూడు మీటర్ల దూరంలో ఉన్న లూపు

**గొడిచర్ల గ్రామంలో ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయి పాయింట్లు వద్ద గ్రామస్తులు**

లైన్లలో ఉన్నవారికి కనెక్షన్ ఉచితంగానే ఇస్తున్నారు. మూడు మీటర్లు దూరం దాటి ఉన్నవారికి మాత్రం కనెక్షన్ ఇవ్వడం లేదు. ఇదేమని కాంట్రాక్టర్లను అడిగితే ఫ్రీగా ఇప్పుల్లో వేసే ప్రసక్తి లేదని, రెండో విడత లోనో, మూడో విడతలోనో వేస్తామని, డబ్బులు ఇస్తే ఇప్పుడే వేసేస్తాం అని చెబుతున్నా రంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే వెయ్యి రూపాయిల నుంచి రూ.2వేల వరకు వసూలు చేస్తున్నారని, పైపులు, ట్యాపులు తెచ్చుకుంటే రూ.500 నుంచి వెయ్యి వసూలు చేస్తు న్నారని మహిళలు వాపోయారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద ప్రతి గ్రామానికి సగటున రూ.60 లక్షల నుంచి కోటి రూపాయిల వరకు ప్రభుత్వం విడుదల చేసింది. మెయిన్ పైపులైను. లూపులైన్లు, ట్యాపులు సైతం ఈ నిధుల నుంచే ఖర్చు చేయాలి. కానీ ఉచితంగా ఇవ్వాల్సిన కనెక్షన్లను కూటమి ప్రభుత్వం వచ్చేక డబ్బులు వసూలు చేసే ఏర్పాటు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ విషయంపై ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ నాగ భూషణం వద్ద ప్రస్తావించగా కుళాయి పైపులైన్లు మేము ఏర్పాటు చేసి పనులు కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగిందని, పర్యవేక్షణ మాత్రం ఆర్ డబ్ల్యుఎస్ శాఖదేనన్నారు. ఈ డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనల వెల్లువ



నక్కపల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త

నక్కపల్లిలో బియస్ హాకీ క్రీడాకా రులు జాతీయ హాకీ పోటీలకు ఎంపిక అయ్యారని బియస్ హాకీ ఫౌండర్ డైరెక్టర్ బలిరెడ్డి సూరి బాబు గురువారం తెలిపారు. అధ్య క్షులు దన్నా అప్పారావు, కోచ్ రాం బాబు ఆధ్వర్యంలో అభినందనల కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు పతకాలతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. చిన్న అప్పారావు,సూరిబాబులు సంయుక్తం గా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో ఈ నెల 2నుండి 4వరకు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల బాలికల హాకీ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చడం తో జెట్టి గాయత్రి జాతీయ హాకీ పోటీలకు ఎంపిక కావడంతో హర్యానాలోని రోహతక్ లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనబోతున్నట్లు చెప్పారు. అండర్ 14 విభాగంలో ఈనెల 8నుండి 10 వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన హాకీ పోటీల్లో బాలికల విభాగంలో జి.జ్యోతి,ఆర్. చైతన్య, సూరిబాబు విభాగంలో కె.నాగరుకర్, ఎం.దిలీప్ కుమార్, ఏ.దేవేంద్ర వెంకట్ జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని వారిలో బాలికలు మధ్య ప్రదేశ్ మందసోర్లో డిసెంబర్ 9నుండి 13 వరకు జరిగే జాతీయ హాకీ పోటీల్లో పాల్గొంటారని బాలురు విభాగంలో మధ్య ప్రదేశ్ భోపాల్ లో డిసెంబర్ 25 నుండి 31 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. అండర్ 19 బాల బాలికల విభాగంలో ఈనెల 16 నుండి 18 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో బాలికల విభాగం లో ఎం. పూజిత బాలురు విభాగం లో కె. సాయిరామ్. ఎం. మణికంఠ. కె. అనిల్ కుమార్.జాతీయ పోటీలకు ఎంపిక అవ్వడం తో వీరు డిసెంబర్ 9నుండి 13 వరకు జార్ఖండ్ లో రాంచీలో జరిగే జాతీయ హాకీ పోటీలలో పాల్గొంటారని అన్నారు.జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు నక్కపల్లి పేరును దేశం నలుమూలల వినిపించేలా విజయం సాధించాలని ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాణి లలిత. పీఈటీ బిబిగర్ల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర రావు, పీడీ లక్ష్మి,గురు స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ మహబూబ్ సుభాని,చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మాణిక్యాల రావు, బియస్ హాకీ క్లబ్ కార్యదర్శి కొల్లాటి తాతాజీ.జాతీయ సీనియర్ క్రీడాకారుడు గాజులు రామచంద్ర రావు, కొల్లాటి నానాజీ. గ్రామ పెద్దలు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు.క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పడమటమ్మ పుట్టుక మహోత్సవం



కసింకోట, నవంబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలోని గురువారం శ్రీ పాండు మా పుట్టుక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. కసింకోటకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న విస్సన్నపేట కొండల మధ్య లోవలో పెట్ట మర్రిచెట్టు వద్ద వేంచేసియున్న శ్రీ పడమటమ్మ ఆలయ వద్ద మండల ప్రజలు, భక్తులు పాల్గొని గురువారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద నుండి భక్తులు అమ్మవారి పల్లకిని కసింకోటకు తీసుకువచ్చారు. అమ్మవారు కుం కుమ భరణిలో బంతి పువ్వులలో గొల్లభామ, మిడత రూపాలలో దర్శన మిచ్చింది. అమ్మవారి దర్శనాన్ని భక్తులు వీక్షించారు. కసింకోట గ్రామం లో ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నేల వేషాలు, తప్పిడి గుళ్ళు, కోలాటాలు, భజనలు, స్టేజ్ ప్రోగ్రాములు, డాన్స్ బేబీ డాన్స్, బుర్రకథలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇంకా మిరిమిట్లు కొలిపే విద్యుత్ దీప అలంకరణలో శ్రీ పడమటమ్మ పుట్టుక మహోత్సవం కన్నులు విందుగా, అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి పుట్టుక మహోత్సవంలో పలువురు రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనకాపల్లి డిఎస్పి సారధ్యంలో కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు, ఎస్సైలు మనోజ్ కుమార్, లక్ష్మణరావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులను పరిశీలించిన ఎండిఓ 'దెందుకూరి'

నక్కపల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త



మండలంలోని ప్రతిష్టాత్మంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులు విజయవంతంగా కొనసాగుతున్నా యి. ఈ మేరకు ఎండి వద్ద ఎందుకు సీతా రామరాజు వాటిని ఆ కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉందని ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు నక్కపల్లి జూనియర్ కళాశాలలో ఉన్న సెంటర్‌ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన ప్రజలను సెంట్రల్ నిర్వహణ విషయాలు అడిగి తెలుసుకున్నారు. వాటితోపాటు మండలంలో జరుగుతున్న కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు ఈవో మూర్తితోపాటు కార్యదర్శులు కిరణ్, సత్యనారాయణ, పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

## భూములు సర్వేను అడ్డుకున్న రైతులు..

నక్కపల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు, నెల్లిపూడి రెవిన్యూ పరిధిలో గురువారం ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు సర్వే ప్రారంభించేందుకు ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే విభాగానికి చెందిన గోపాల రాజు నేతృ త్వంలో ప్రారంభమైంది. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామాల రైతులు భూముల వద్దకు చేరుకొని తక్షణమే సర్వే నిలుపుదల చేయాలని, ఎందుకు సర్వే చేస్తున్నారని అధికారులు నిలదీశారు భూములు తీసుకోవాల్సి వస్తే ముందుగా రైతులకు తెలియజేయకుండా ఎటువంటి గ్రామసభలు నిర్వహించకుండా మా సొంత భూమిలో ఏ విధంగా మీరు సర్వే చేస్తారని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో సర్వే చేయడం వీలు లేదని ఎందుకోసం సర్వే చేస్తున్న తెలియజేస్తే రైతుల అభిప్రాయం చెబుతామని అధికారులను ప్రశ్నించగా సర్వే నిలిపి చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పి వెళ్లిపోయారు. ఈ మేరకు రైతులు అయినంపూడి రవి రాజు పేరూరు బాబ్జి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్యాయంగా రైతులకు తెలియకుండా మా భూములను సర్వే చేయడం దారుణమని పూర్తిస్థాయిలో రైతులతో సంప్రదించి ఎందుకోసం చేస్తున్నారని తెలియ జేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ సర్వేకు గోపాల రాజు తో పాటు మండల సర్వేలు సత్తిబాబు, విఆర్వోలు ఉన్నారు.

## అంతర్ కళాశాలల పోటీలలో ఎలమంచిలి విద్యార్థుల ప్రతిభ...

ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల మధ్య ఈనెల 19, 20 తేదీలలో జరిగిన చెస్ టోర్నమెంట్లో ఎలమంచిలి శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి వెండి పతకాలు సాధించారు. విద్యార్థులకు అభినందన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.విద్యార్థులు పి. దుర్గాప్రసాద్, వై.సింహాద్రి, వి.పవన్ దత్త, పీ.కౌశిక్, జె.శ్రీను, టి.వాసులు చక్కని ప్రతిభను కనబరిచి ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాయిలో వెండి పథకాన్ని తీసుకొని రావడం గొప్ప విషయమని ప్రిన్సిపాల్ అభినందించారు. అతి తక్కువ సమయంలోనే వీరికి శిక్షణ ఇచ్చి పోటీలకు సన్నద్ధం చేసిన ఫిజికల్ డైరెక్టర్ వై.పోలిరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, స్పోర్ట్స్ కమిటీ మెంబర్లు జగ్గారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఈ నెల 25 తేదీలోపు పూర్తి చేయాలి

ఎలమంచిలి, నవంబర్21, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ సమావేశం పట్టణ అధ్యక్షులు రాజన సత్యనారాయణ ఆధ్వ ర్యములో నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు వుడా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ ప్రాథమిక సభ్యత్వం పూర్తి చేశామన్నారు. క్రియాశీలక సభ్యత్వం ఈ నెల 25 లోపు పూర్తి చేసి సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నక్క శివ శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా దాసు బాబు, సీనియర్ నాయకులు పప్పు ఈశ్వరరావు, చరకం నాగేశ్వరరావు, జి.రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన ప్రగడ

ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భజ వనరుల శాఖ మంత్రి అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ కొల్లు రవీం దర్ మర్యాద పూర్వకంగా కలిసిన ఎలమంచిలి నియో జకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు. త్వరలో విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని ఆహ్వానించారు.




## పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన విశాఖ డిఐజి గోపీనాథ్ జట్టి

పాయకరావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



విశాఖపట్నం రేంజి పోలీస్ డిఐజి గోపీనాద్ జట్టీ, అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హాలు పాయకరావు పేట పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులను చైతన్యపర్చుడంతో పాటు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే సంకల్పం కార్యక్రమంలో భాగంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆవరణలో గురువారం విద్యార్థులతో ఏర్పాటుచేసిన సంకల్పం సభలో పాల్గొనడానికి ఇక్కడికి విచ్చేసిన డిఐజి గోపీనాథ్ జట్టి స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. నిత్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుల వివరాలు సహా నమోదు అవుతున్న నేరాల సంఖ్య, జనరల్ డైరీ నమోదుతో పాటు వివిధ నేరాలకు సంబంధించి నమోదైన వివరాలను డిఐజి గోపీనాథ్ జెట్టి పరిశీలించారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ తీరుతెనులు, అమలు జరుగుతున్న విధి విధానాలు, నేరాల సంఖ్య క్రమబద్ధీకరణ తదితర అంశాలను పరిశీలించిన మీదట డిఐజి గోపీనాథ్ జట్టి సహా జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. నర్సీపట్నం పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ జిఆర్ఆర్.మోహన్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి.అప్పన్న, కూమారస్వామి, రామకృష్ణ, ఎస్సై పురుషోత్తం, ఏఎస్ఐ జే.గోవిందరావు, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 9 కేసుల్లో నిందితుల అరెస్టు

### 188 గ్రాముల బంగారం, మోటార్ సైకిళ్ళు స్వాధీనం

అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



తొమ్మిది కేసుల్లో నిందితులను అరెస్టు చేసి 188 గ్రాముల బంగారం, మోటార్ సైకిళ్ళు ను జిల్లా పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరాలు వెల్లడిం చారు. ఎలమంచిలి రూరల్ పోలీసులు 4 కేసుల్లో సుమారు రూ.11,30,000 విలువ గల 45 గ్రాముల బంగారు హారం, 4 ద్విచక్ర వాహనాలు, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులు అరెస్ట్ చేసారని అన్నారు. అచ్యుతాపురం, పరవాడ పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన 5 చోరీ కేసుల్లో సుమారు రూ.10 లక్షల విలువగల 143 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 9 కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, సుమారు రూ.21,30,000 లక్షల విలువగల 188 గ్రాముల బంగారం, మోటార్ సైకిల్స్ తదితర చోరీ సొత్తును జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

పై కేసుల్లో నిందితుడిని అచ్యుతాపురం, గాజువాక రోడ్, నాలుగు రోడ్ల జంక్షన్, వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అరెస్ట్ చేశారు. ఎ 2ను పట్టుకునే క్రమంలో తప్పించుకుని పారిపోయాడు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు ఎలమంచిలి రూరల్ ఎస్సై ఎం.ఉపేంద్ర, సీసీఎస్ సిబ్బందిని, క్లూస్ టీం, ఐటీ కోర్ సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, సీసీఎస్ ఎస్సైలు పి.రమేష్ మరియు ఎన్.సత్యనారాయణ, ఎలమంచిలి రూరల్ ఎస్సై ఎం.ఉపేంద్ర, అచ్యుతాపురం ఎస్సై కె.సుధాకర్ రావు, సీసీఎస్ ఏస్సై కుమార్, హెచ్.సీ అప్పలరాజు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొత్తూరు, పిసినికాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

కశింకోట సబ్ స్టేషన్ 33/11 కేవీ మరమ్మతులు కారణంగా శుక్రవారం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ తెలిపారు. గృహ అవసరాలకు, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలుపు చేయడం జరుగుతుంది అని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో కొత్త చెరువు పరిధిలో ఉన్న రైతులతో పాటు తెలుగుదేశం, జన సేన, బిజెపి నాయ కులతో వైబోయిన రమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశా నికి నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు బాగా వుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గత ప్రభుత్వం నీటి సంఘాలను,వ్యవసాయం పట్ల నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతో నీటి సంఘాలు ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.నీటి సంఘాల ఎన్నికలలో సమర్థులు, కాలువల మీద పూర్తి అవగాహన ఉన్న వారిని ఏకగ్రీవంగా ఎన్నుకో వాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగడ మాణిక్యం, ప్రగడ బుజ్జి,దార్ల కృష్ణ,గెద్దమూరి రమణ,కృష్ణమూర్తి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## 23న నక్కపల్లిలో సామాజిక తనిఖీల ప్రజా వేదిక

నక్కపల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త

మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీల పూర్తయిన సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఈనెల 23వ తేదీన మండల పరిషత్ కాంప్లెక్స్ సవరణలు జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఏపీఓ భాగ్యలక్ష్మి సంయుక్తంగా గురువారం తెలిపారు. ఈ వేదికలో ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనాలని కోరారు. క్లస్టర్ వారిగా నవంబర్ ఐదో తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగిన సామాజిక తనిఖీల నివేదికను ఈ ప్రజా వేదికలో ప్రజల ముందు ఉంచబోతున్నామని పేర్కొన్నారు.

## గవర, వెలమ, కార్పొరేషన్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ

ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, వెలమ కార్పొరేషన్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేందర్‌కి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చింతూరు సిహెచ్‌సిలో నవజాత శిశు సంరక్షణపై అవగాహన సదస్సు

చింతూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నవజాత శిశువు సంరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నవజాత శిశువు సంరక్షణ వారోత్సవాలు ఈనెల 15 నుండి 21 వరకు నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో నవజాత శిశు కేంద్రం వైద్యాధికారి హర్ష, ధర్మ తేజలు శిశు భద్రత, నాణ్యత, పోషణ "సంరక్షణ, ప్రతి నవజాత శిశువు, ప్రకాశవంతమైన హక్కు" గురించి వివరించారు. ఏయన్‌సి (యాంటెనాటల్ కేర్) వార్డు పిఎంసిపి (ప్రసవానంతర సంరక్షణ) వార్డు ఎస్ఎన్‌సియు (ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్)లో ఉన్న తల్లి బిడ్డలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి సంరక్షకుడు నవజాత శిశువు సంరక్షణ గురించి సమగ్ర సమాచారాన్ని అందించారు. ఈ ఏడాది భద్రత, నాణ్యత మరియు పోషణ సంరక్షణ లక్ష్యంతో సమలేఖనం చేయబడింది. నవజాత శిశువులు, వారి సంరక్షకుల ప్రత్యేక అవసరాలను తీర్చే అధిక-నాణ్యత, ప్రభావవంతమైన సిసిపి సెషన్‌లను నిర్ధారించడంలో మేము విశ్వసిస్తున్నాము. నవజాత శిశువు సంరక్షణ వారాన్ని ప్రతి కుటుంబానికి విలువైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చడానికి మనం కలిసి పని చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎంవి కోటిరెడ్డి డా.హర్ష, చిన్నపిల్లవైద్యని పుణ్యలు, డాక్టర్ శశికళ, గైనకాలజిస్ట్, డా.ధర్మ తేజ ఎస్ఎన్‌సియు మెడికల్ ఆఫీసర్, కుమారి హెడ్ నర్సు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో సరసరా.. అధికారంలో అరకొర..!

### మందకొడిగా సాగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



ప్రజలతో మమేకం కాని నాయకుల తీరు కారణమా? లేక నాయకుల మధ్య గ్రూపు తగాదాల ప్రభావమా? తెలియదు గాని టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం ఆశించిన స్థాయి కంటే బాగా మందకొడిగా సాగుతోంది. టీడీపీ ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలోనే నియోజకవర్గంలోనూ, మండలంలోనూ సభ్యత్వ నమోదు జోరుగా సాగేది. నమోదు ప్రక్రియ ప్రారంభించిన వారం వ్యవధిలోనే వేల సంఖ్యలో సభ్యత్వాలు నమోదయ్యాయి. పార్టీ అధికారంలోనికి వస్తే ఈ సభ్యత్వ నమోదు మరింత ఊపందుకుంటుందని పార్టీ పరిశీలకులు భావించారు. అయితే ఇందుకు భిన్నంగా ప్రస్తుత టీడీపీ సభ్యత్వ నమోదు ఆశించిన స్థాయిలో జరగలేదు. గత నెలలో సభ్యత్వ నమోదు ప్రారంభించినప్పటికీ కొయ్యూరు మండలంలో నేటికీ 1400 కు మించి దాటలేదు. కొన్ని మండలాలలో ఈ స్థాయిలో కూడా సభ్యత్వ నమోదు జరగనట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. నామినేటెడ్ పదవులు నియోజవర్గానికి చెందిన నాయకులకు కట్టబెట్టడపడంతోనే, వారు నిరాశతో సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోనట్టు కనిపిస్తోంది. ప్రమాద బీమా పెట్టి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్టు కార్యకర్తలు ప్రచారం చేసినప్పటికీ సభ్యత్వ నమోదు ఆశించిన స్థాయిలో జరగకపోవడానికి నాయకుల మధ్య గ్రూపు తగాదాలు, నాయకుల్లో నెలకొన్న నిరాశ నిస్పృహలే కారణంగా కనబడుతోంది. మరి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకునేందుకు పార్టీ అధిష్టానం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## కండ్రుమ్‌లో పశువైద్య శిబిరం

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని కండ్రుమ్ పంచాయతీ బిడ్డగుడ, దండగుడ, కండ్రుమ్ గ్రామల్లో పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆదేశాల మేరకు కండ్రుమ్ సర్పంచ్ హరి ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 330 పశువులకు పశువు వ్యాధి నిర్మూలకి వ్యాధి నిరోధకటీకలు వేశారు. వ్యాధులు రాకుండా జాగ్రత్తలు ఉండేందుకు ముందస్తుగా టీకలు వేయించుకోవాలని వారు అన్నారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు వైద్య శిబిరం పరిశీలించారు.పశువులకు ఎటువంటి వ్యాధులు సంభవించిన సమాచారం అందించి చికిత్స పొందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సంజీవ్, జయరాజు, త్రినాథ్, అప్పారావు, ఆనంద్, ప్రకాష్, జి. మహేష్, రత్నం, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి సిబ్బందికి సమాచారం అందించాలని వైస్ ఎంపీపీ ఆనందరావు ఆదేశించారు.

## గిరిజన యువతకు హస్తకళలో శిక్షణ : జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు, నవంబర్21, ప్రభాతవార్త




అల్లూరి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో డెస్టినేషన్ అభివృద్ధి అధారిటీని ఏర్పాటు చేసేమన్నారు. గిరిజన యువతకు హస్తకళలో శిక్షణ అందించడానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని పర్యాటక అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పి.ఓలు, సబ్ కలెక్టర్లు, పర్యాటక అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రాలలో ప్లాస్టిక్ నిషేదం, పారిశుద్యంపై అవగాహన కల్పించాలని జిల్లాలోని ఏ పి.ఓలకు సూచించారు. వారపు సంతల్లో ప్లాస్టిక్ నిషేధానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డతో తయారు చేసిన సంచులు వారపు సంతల్లో విక్రయించాలని అన్నారు. అరకు వ్యాలీ, మారేడు మిల్లి పర్యాటక కేంద్రాలలో పర్యాటక ఉత్సవాలు నిర్వహణకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. గిరిజన యువతీ యువకులు, టూరిజం, ఆతిథ్యరంగాలలో తగిన శిక్షణ అందించడానికి ప్రతిపాదించాలని చెప్పారు. అదేవిధంగా ఉత్సవాల నిర్వహణకు అవసరమైన క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలపై షార్ట్ ఫిలిం తయారు చేసి సామాజిక మాధ్యమాలలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న వారపు సంతలపై సమగ్రమైన సర్వే చేసి నివేదించాలని అన్నారు. వారపు సంతల్లో స్వయం సహాయక సంఘాలతో దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వారపు సంతల్లో నకిలీ వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. హోటల్స్ లేని పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులు ఉండి బస చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తుల ఆమోదం తీసుకోవాలన్నారు. దీని వలన ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని చెప్పారు. ఏజెన్సీ సందర్శనకు వచ్చే పర్యాటకుల వివరాలను సేకరించాలని అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలలో సాహస క్రీడలను ఏర్పాటు చేయాలని వాటిని ఏర్పాటు చేసే ముందు గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆమోదం తీసుకుని వచ్చిన ఆదాయంలో కొంత భాగం ఆదాయాన్ని సంబంధిత పంచాయతీలకు కేటాయించాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పర్యవల్లు ఐటిడిఏ పి.ఓలు వి.అభిషేక్, కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా పర్యాటక అధికారి జి.దాసు, అరకు మ్యూజియం మేనేజర్ మురళీ కృష్ణ, టూరిజం కన్సల్టెంట్ రత్నరాజు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు లేక...

## కొయ్యూరు, కాకరపాడు గురుకులాల్లో 'బోధన' బంద్

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



ఈ నెల 15 నుండి గురుకుల పాఠశాల, కళాశాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల తమ సమస్యలపై నిరసన దీక్షలకు దిగడంతో గురుకుల పాఠశాల, కళాశాలల్లో బోధన బంద్ అవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు మండలంలోని కొయ్యూరు గురుకుల పాఠశాల, కాకరపాడు జూనియర్ కళాశాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు అధ్యాపకులు పోరు నిరసన దీక్షలకు వెళ్లిపోవడంతో బోధన సాగక విద్యార్థులు అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. వేతనాలు పెంచాలని, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని, సీఆర్టీలుగా మార్పు చేయాలని, నిర్దిష్ట పనివేళలు నిర్ణయించాలని కోరుతూ అవుట్సోర్సింగ్ సిబ్బంది నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు పలువురు ప్రజాప్రతినిధులు నేతలు ఔట్సోర్సింగ్ గురుకులాల మద్దతు తెలుపుతున్నారు.

## రావిమానుపాలెంలో మంచినీటి బోర్లకు మరమ్మత్తులు

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



వారం రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్న రావిమానుపాలెం గ్రామానికి ఎట్టకేలకు సర్పంచ్ స్పందనతో మంచినీటి సౌకర్యం కలిగింది. సర్పంచ్ జడవాద రత్తకుమారి సత్యనారాయణ చొరవతో బుదవారం ఇక్కడ ఉన్న ఒకే బోరును మరమత్తు చేయించి నీటి సౌకర్యం కల్పించారు. వారం రోజుల క్రితం ఇక్కడ బోర్ మరమత్తుకు గురయ్యింది. దీంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది.దీంతో సర్పంచ్ ప్రత్యేక చొరవతో ఇక్కడ పాడైన బోరును యుద్ధప్రాతిపదికన మరమత్తు చేయించి మంచినీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సమస్య తెలిసిన తక్షణమే స్పందించి పాడైన బోరును బాగుచేయించి తాగునీటి కల్పనకు చర్యలు తీసుకున్న సర్పంచ్, రత్నకుమారి, సత్యనారాయణలకు ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కాఫీ పళ్లు సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించండి: ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ ఆదేశం

పాడేరు, నవంబర్ 21, ప్రభాతవార్త




కాఫీ పళ్లు సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. కాఫీ ఎఇఓలు, ఫీల్డు కన్సల్టెంట్లు, హార్టీ కల్చర్ కన్సల్టెంట్లు, చింతపల్లి మాక్స్ సొసైటీ ప్రెసిడెంట్, బోర్డు డైరెక్టర్లతో గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాల నుండి రెండు వేల టన్నులకు తగ్గకుండా కాఫీ పళ్లను సేకరించాలని స్పష్టం చేసారు. 350 టన్నుల పార్చ్మెంటును ఉత్పత్తి చేయాలని పేర్కొన్నారు. మాక్స్ సంస్థ బోర్డు డైరెక్టర్ల సంఖ్యను పెంచి 11 మండలాలకు విస్తరించామని చెప్పారు. అన్ని మండలాల రైతులకు భాగ స్వామ్యం కల్పించామన్నారు. కాఫీ సేకరణలో బోర్డు డైరెక్టర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాఫీ పళ్లు రవాణా వాహనాలకు మండలాలు, దూరాన్ని దృష్టిలో పెట్టుకు రవాణా చార్జీలను నిర్దేశించారు. మండల కేంద్రాల నుండి వాహనాలు అద్దెకు తీసుకోవాలన్నారు. ఆమేకు వాహనాలకు రవాణా చార్జీలు చెల్లిస్తామన్నారు. గత ఏడాది కిలో కాఫీ పళ్లుకు ముందుగా రూ.43 లు రెతులకు చెల్లించిన అనంతరం మూడు రూపాయలు బోనస్ చెల్లించామని అన్నారు. ఈ ఏడాది రూ.44 ధరను రైతులకు చెల్లించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. 60 శాతం పళ్ల సేకరణ డిసెంబరు నాటికి పూర్తి చేయాలని చెప్పారు. పాత తోటల కాఫీ పునరుద్ధరణకు 400 మొక్కలు ఉన్న తోటలను గుర్తించాలని అన్నారు. కాఫీ మొక్కల పునరుద్ధరణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వేంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్, మాక్స్ సంస్థ అధ్యక్షులు సెగ్గి కొండలరావు, వైస్ ప్రెసిడెంట్ గాం సింహాచలం, కాఫీ ఎఇఓలు, ఫీల్డు కన్సల్టెంట్లు, హార్టీ కల్చర్ కన్సల్టెంట్లు, చింతపల్లి మాక్స్ సొసైటీ ప్రెసిడెంట్, బోర్డు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలి

పాడేరు, నవంబర్21, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు గురువారం పాడేరు ఐటిడిఏ కర్యాలం ఎదుట తమ సమస్యలు పరిష్కరం చేయాలని 6వ రోజు దీక్ష కూర్చున్నారు. వారికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, బృందం వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయ విధానం అనేది ఎక్కడ లేదు కానీ గిరిజన గురుకుల విద్యాసంస్థలలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని చట్టం ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందాన్నారు. మిగత విద్య సంస్థల్లో పనిచేస్తున్నా ఉపాధ్యాయులకు నెలకు 50 వేలు నుంచి లక్ష వరకు జీతాలు ఇస్తున్నారు. కానీ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు కాపాలా కాస్తూ మంచి విద్య బోధన చేస్తున్నా గిరిజన గురుకుల ఉపాధ్యాయులకు నెల సరిపడా జీతం ఇవ్వకుండా ప్రభుత్వం అదనపు భారం మోపుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 4వ తరగతి ఉద్యోగుల కోసం ఏర్పాటు జి.ఓ. నెం.7 నుంచి గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను తప్పించి ఉద్యోగ భద్రత కల్పించలన్నారు. అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి సిఆర్టి విధానం అమలు చేయాలన్నారు. 2022 పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలనీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అల్లూరి జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తనీష్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వేని ఎంపీడీఓ తనిఖీలు

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త



గురువారం జడ్డంగి గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటా సర్వేని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు పరిశీలించారు. ఇంటిపన్నులు సర్వేను పూర్తి చేయాలని ఇన్ ఛార్జి కార్యదర్శి రొంగల కిషోర్‌కు సూచించారు. ప్రతీ ఒక్కరూ ఎన్.పి.సి.ఐ లింకును చేయించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, రొంగల కిషోర్, డిజిటల్ అసిస్టెంట్ ప్రసన్న, మహిళా పోలీస్ నాగమణి, మనోహర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త



ఈనెల నవంబరు 9, 10వ తేదీలలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. దీనిలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని గోల్డ్ మెడల్ అండ్ కాంస్య పథకాలను సాధించారు. జి.అశోక్ ద్వితీయ సంవత్సరం బి.కాం, పి.బుజ్జి బాబు ప్రథమ బిఏ స్పెషల్ తెలుగు వీరిద్దరూ గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే కే. దేవమ్మ సెకండ్ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ జి.రమణ బాబు సెకండ్ బిఏ వీరిద్దరూ కాంస్య పథకాలను సాధించారు. ఈ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టిఅబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి.రమేష్ బాబు, డాక్టర్ డిగణేష్, జి.దామోదర్ రావు జి గౌరీ శంకర్రావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, కళాశాల అధ్యాపక, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## 'అగ్ని' బాధితకుటుంబానికి 'శ్యామల' ఆర్థికసాయం

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



అగ్ని ప్రమాదంలో పూరిల్లు, అందులోని సర్వం కాలి బూడిదై నిరాశ్రయంగా మారిన బాధిత కుటుంబానికి ఓ దాత అండగా నిలిచారు. అల్లూరి సీతారామరాజు సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ బుధవారం మండలంలోని చింతలపూడి లో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన పుట్టా సత్యనారాయణ పూరిల్లు, అందలి సమస్త సామాగ్రి, కొంత నగదు కాలి బూడిదైన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ మేరకు శ్యామల వరలక్ష్మి తనవంతు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. టిడిపి నేత కొర్రు రామమూర్తి, గ్రామస్తులు గద్దయ్య పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలల పనివేళల మార్పు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరణ చేయాలి : యు.టి.ఎఫ్

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

ఉన్నత పాఠశాలల పని వేళల మార్పు నిర్ణయం ఉపసంహరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజవొమ్మంగి మండల శాఖ అధ్యక్షా ప్రధాన కార్యదర్శి పరిషిక సుబ్బారావు, కానెం శ్రీనులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తుందని ఇటీవల పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు పాఠశాలల పని వేళలను ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5:00 వరకు పెంచుతూ ప్రతి జిల్లాలోని 20 ఉన్నత పాఠశాలలు ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదికను అమలు చేసి ఉన్నారని పాఠశాలల పని వేళలు విద్యార్థులు మానసిక స్థితి, అభ్యాసన, ఏకాగ్రత, సమయము మరీ ముఖ్యంగా, రవాణా, స్థానిక పరిస్థితులు, విద్యార్థుల భద్రత తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని మానసిక శాస్త్రవేత్తలు, విద్యావంతులు, వివిధ కమిటీల సిఫార్సు మేరకు విద్యార్థులు త్వరితగతిన సురక్షితంగా ఇంటికి చేరాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి పని గంటల పెంపు నిర్ణయం పరిశీలన చేయాలని యుటిఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని. ప్రస్తుతం అమలులో ఉన్న పాఠశాల పని వేళలని కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు శ్రీను, మహిళా సహాధ్యక్షురాలు లోవరాజు, కోశాధికారి సతీష్, ఎఫ్‌డబ్ల్యూఎస్ కార్యదర్శి శ్రీనుబాబు, పత్రికా కార్యదర్శి మూర్తి, మహిళా కార్యదర్శి ప్రసన్న, మండల ఆడిటర్ చంద్రశేఖర్, జిల్లా కౌన్సిలర్స్ రమేష్ బాబు, రమణ, పైడిమల్లి, బొజ్జియ్య, వెంకటలక్ష్మి, రాధ, మండల కార్యదర్శులు రాజబాబు, రాంబాబు మురళీ కృష్ణ, సత్యవతి, లక్ష్మి రామకృష్ణ, సత్య బాబు, గోపి పాల్గొన్నారు.

## జీవో నెం.3పై అసెంబ్లీలో చర్చ జరపాలి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



జీవో నెం.3పై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరపాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శాంతకుమారి డిమాండ్ చేశారు. మండలంలోని అరకు గ్రామంలో గురువారం సందర్శించినట్లు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో గిరిజనులకు వంద శాతం ఉద్యోగాలు కల్పించేందుకుగాను గతంలో జీవో నెంబర్ 3ను తీసుకొచ్చారన్నారు. అయితే ప్రస్తుతం ఆ జీవో రద్దు చేయడంతో గిరిజనులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అరుకులో పర్యటించిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తానని బహిరంగంగా హామీ ఇచ్చారని అయితే ఇప్పటికి ఆరు నెలల గడుస్తున్న దానిపై చర్చ జరపకుండా ఉండడం విచారకరం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిహెచ్ సాయిబాబా, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ సోమేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు చిన్నస్వామి, కార్యకర్తలు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయ ప్రత్తిసాగును సందర్శించిన నెదర్లాండ్ శాస్త్రవేత్తలు

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

మండలంలో గల చిన్నయ్యపాలెం గ్రామంలో రాడీస్ సంస్థ ప్రోత్సాహంతో గిరిజన రైతు గూడెం బాలమ్మ పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ప్రత్తి పంటతో అంతర పంటల సాగును గురువారం నెదర్లాండ్ కు చెందిన అవన్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కరిన్ జసిన్, తహసీమార్క్, హావేఫ్ సంస్థ కు చెందిన కేస్ టిమీర్ మన్స్, ఎల్స్‌డిరిద్దర్‌లు సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ పద్దతిలో వ్యవసాయాన్ని మరింతగా విస్తృతం చేస్తూ గిరిజన రైతులు పండించే పంటలులో గిట్టుబాటు ధర, తుకాల్లో మోసాలు జరగకుండా రాడీస్ సంస్థ కృషి చేస్తుందని అనిల్ కుమార్ నెదర్లాండ్ నుండి వచ్చిన బృందాలకు వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటలను తక్కువ పొలంలో సాగు చేసి లబ్ది పొందటంపై వివరించారు. రైతు గూడెం బాలమ్మ ఎకరం పొలంలో ప్రత్తి పంటతో బాటు బొబ్బర్లు, కందులు, కూరబొబ్బర్లు, చోళ్ళు పంటలను చూపుతూ ఈపంటలు చీడ పీడలు బారిన పడకుండా పొలం చుట్టూ వేసిన ఆముదం మొక్కల ఆకులను పురుగులు తినడంపై వివరించారు. గిరిజన రైతులతో కలిసి ప్రత్తిని తీసారు. ఈసందర్భంగా అనిల్ కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ అల్లూరిజిల్లా లో 4 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతి ప్రత్తిసాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్తితో రక్షణ గల దళసరి దుస్తులు తయారీ చేస్తున్న హవెఫ్ సంస్థ వారు ఇక్కడ ప్రత్తితో దుస్తులు తయారీకి పరిశీలనకు వచ్చారన్నారు. ఈకార్యక్రమంలో అనిల్ కుమార్, రాడీస్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ విజయరెడ్డి, సంస్థ సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## కిలగాడలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు, నవంబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో కిలగాడ పంచాయతీ కేంద్రంలో ఆర్టికల్ 275 నిధులు రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో ఇంగ్లీష్ మీడియం పాఠశాల భవన నిర్మాణ పనులకు కిలగాడ పంచాయతీ సర్పంచ్ కే.శివశంకర్ గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ కిలగాడ గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల మంజూరైనప్పటికీ సరైన భవనం లేక విద్యార్థులంతా గిరిజన సంక్షేమ వసతి గృహాల్లోనూ, పురాతనమై పాడుబడిన భవనాల్లో బిక్కుబిక్కుమంటూ విద్యను అభ్యసించే వారిని, ఈ విషయంపై స్పందించిన కూటమి ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ పనులు చేపట్టాలంటే నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. కిలగాడ గ్రామంలో ఉన్న పురాతనమైన ఈ పాఠశాలలో ఎంతోమంది విద్యను అభ్యసించారని, వారంతా ఇప్పుడు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని అటువంటి మంచి గుర్తింపు కిలగాడ పాఠశాలకు ఉందన్నారు. భవన నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ పడవద్దని, అదేవిధంగా గుత్తిందారు నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నూతనంగా చేపట్టి ఈ పాఠశాల భవనం రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టాలని గుత్తిందారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ రాము, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేష్, కూటమి జనసేన యువనాయకులు పి.మురళి, ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్డెన్ చంటిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అరకు డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ నెల 14 నుంచి 20 తేదీ వరకు జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలు సందర్భంగా కళాశాలలో వివిధ రకాల పోటీలు, డిబేట్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు కార్యక్రమం రోజున ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా మరింత జ్ఞానం సంపదించవచ్చునన్నారు, అలాగే గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా భావించాలని అన్నారు. ప్రతి విద్యార్థి కూడ పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానము పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే లైబ్రరీ ఇంచార్జి పీ కొండబాబు మాట్లాడుతు తరచుగా లైబ్రెరీలకు వెళ్లి పుస్తకాలతో పాటు న్యూస్ పేపర్స్ కూడ చదవలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజు మాట్లడుతూ గ్రంథాలయాల ఉపయోగాలు గురించి తెలియచేశారు. లైబ్రేరియన్ కామేశ్వర రావు మాట్లాడుతు వివిధ కంపిటేషన్ పోటీలకు ఎలా సిద్ధం కావాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కృష్ణ మోహన్, ఎల్ ఏం ఎస్ గణేష్, ఎస్ సుందరి రాణి, ఎన్ఎస్ఎస్ పిఓ వై విజయ లక్ష్మి, ఏం.అనిత కుమారి, ఎస్. రాజు, బి.లచ్చన్న, ఎస్ అప్పారావు, కె.సునీల్ కుమార్, ఎస్ సొంబాబు, పి దొన్ను, ఎస్ భవాని, ఎస్ అంబికా పాల్గొన్నారు.

## గ్యాస్ అక్రమాలపై విచారణ

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త:



పాడేరు గ్యాస్ అక్రమాలపై విచారణ పాడేరు తహసిల్దార్ కార్యాలయ అర్ఐ భాస్కరరావు, వీఆర్వో రవి ఆధ్వర్యంలో గ్యాస్ గోడౌన్ కార్యాలయంలో గురువారం విచారణ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా సంవత్సరానికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి ఒక్క లబ్ధిదారుడు కి ఇస్తామన్న విషయం విధితమే, ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకునేందుకు ముందుగా ఈ కేవైసీ చేసుకోవాలని, గ్యాస్ గోడౌన్ అధికారులు లబ్ధిదారులకు పిలిచి ఈ కేవైసీ చేయకుండా గ్యాస్ పైపులు వంద రూపాయలు ఎంఆర్పి రేటు ఉండగా అదనంగా ఇంకొక వంద రూపాయలు మొత్తం రూ.200 వసూలు చేయటంతో పాటు, అవసరం ఉన్నా లేకపోయినా బలవంతంగా పైపులను కొనిపించడం, ఫోన్ నెంబర్ యాడ్ కానీ వాళ్లకు ఒకసారి పైపు విక్రయిస్తూ, ఫోన్ నెంబర్ యాడ్ అయింది ఈ కేవైసీ చేయమని ఆఫీస్‌లో వెళ్తే మరొకసారి పైపు కొనవాల్సిందేనంటూ, మేం మొన్న వచ్చినప్పుడు పైపు కొనుక్కున్న ఇప్పుడు అక్కర్లేదు అన్న మీరు కొన్నట్టు ప్రూఫ్ ఏంటని లబ్ధిదారులకు బలవంతంగా పైపులు కొనిపించిన గ్యాస్ గోడౌన్ అధికారులపై గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం వరుసగా అన్ని పత్రికల్లో కథనాలు రావడం జరిగింది. దాంట్లో భాగంగా ఈరోజు విచారణ నిమిత్తం నన్ను కూడా విచారణ సమయంలో ఉండాలని అధికారులు సమాచారం ఇవ్వడంతో జరిగిన ఘటనపై సాక్షాలతో వాంగ్మూలం ఇవ్వడం జరిగింది. అధికారులు ఇప్పటికైనా లబ్ధిదారుల దగ్గర వెళ్లి విచారణ జరిపితే అసలు నిజాలు బయటకు వస్తుందని, అదనంగా వసూలు చేసిన డబ్బులు లబ్ధిదారులకు తిరిగి ఇప్పించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పీవిటిజి "గ్రామాల్లో గృహనిర్మాణశాఖ వారోత్సవాలు

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



"జన్ మన్ పథకం ఇళ్ల నిర్మాణాల వేగం పెంచండి – వారం రోజుల్లో పేమెంట్ పొందండి " అంటూ గృహ నిర్మాణ శాఖ వినూత్న రీతిలో అవాస్ –దివాస్ వారోత్సవాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా మండలంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ గోవింద్, డిజిటల్ అసిస్టెంట్ దినేష్‌ల ఆధ్వర్యంలో రెండు రోజులుగా అవాస్ ధివాస్ లబ్బిదారులతో అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం భూదరాళ్ళ పంచాయితీలో మారుమూల గ్రామాలలో సైతం ఆదివాసీ లబ్బిదారులతో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జన్ మన్ పథకంతో ఆవాస్ దివాస్ గృహాలను వేగంగా నిర్మించాలని, పరిశీలించిన రెండు రోజుల్లోనే తగిన పనికి తక్షణ పేమెంట్ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామంటూ ఆయా లబ్దిదారులకు ఈ వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మించుకోవాలని ఏఈ కోరారు. మండలంలో ఉన్న అన్ని పివిటిజి గ్రామాల్లో లబ్దిదారులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 24 వరకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఏఈ గోవింద్ డిజిటల్ అసిస్టెంట్ దినేష్ లు తెలియజేసారు.

## పదోతరగతిలో.నూరుశాతం ఉత్తీర్ణతను సాధించాలి : మండల గిరిజన సంక్షేమాధికారి కృష్ణ మోహన్

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతను సాధించాలని మండల గిరిజన సంక్షేమాధికారి కృష్ణ మోహన్ సూచించారు. గురువారం మండలంలో బోర్నగూడెం, జడ్డంగి, సింగంపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలను ఆయన తనిఖీలను చేశారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టిని సారించాల న్నారు. విద్యార్థులు అనారోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను చేయించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, శైలజ, ఇన్‌చార్జ్ హెచ్.యం.శాంతిపాప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మజ్జిగూడ గ్రామంలో మంచినీటి బోరుకు శంకుస్థాపన



ముంచంగిపుట్టు, నవంబర్ 21, ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా లోని ఏనుగు రాయి పం చాయితీ మజ్జి గూడ గ్రామంలో ప్రజల సౌక ర్యార్థం జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా 1 లక్ష 50 వేల రూపాయల వ్యయం తో నూతన బోరు నిర్మాణానికి గురువారం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి .చిన్ని ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి లు కొబ్బరికాయ కొట్టి నూతన బోరు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జి.చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి 105 రోజులు అయిందని ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే గురువారం గ్రామంలో నూతన బోరును మంజూరు చేసి బోరు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని గ్రామ ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చనున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి పక్కా రహదారితో పాటు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి రహదారి విద్యుత్తు విద్య వైద్యం పక్కా పాఠశాల భవనాలు నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి తో పాటు బి. దామోదరం, ఎం.బలరాం, ఎం.అర్జున్, ఎం.పీతాంబరం, ఎం. నాగరాజు, ఎం. సింహాచలం, ఎం. దేవేంద్రుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరకులోయలో చలి పంజా - వణుకుతున్న గిరిజనం

అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయలో గత మూడు రోజులుగా చలి తీవ్రస్థాయి లో పెరిగింది. రోజురోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతుం డడంతో గిరిజను లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఉద యం, రాత్రి సమయంలో పొగ మంచు దట్టంగా కురు స్తుండడం, దానికి తోడు చలి గాలులు వీస్తుండడంతో స్థానికులు, పర్యాటకులు గజగజలాడుతున్నారు. పెరిగిన చలి నుండి ఉపసమనం పొందేందుకు మన్య ప్రాంత ప్రజలు చలి మంటలను ఆశ్రయిస్తున్నారు. పొగ మంచు దట్టంగా కురుస్తుండడంతో వాహన చోదకులు పగటి సమయంలో కూడా లైట్ వేసుకుని తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం అరకులోయ లో వేకువ జామున 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రత మరింత తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు చలి బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు చెబుతున్నారు. కాగా అరకలోయ అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకుల మాత్రం దట్టంగా కురుస్తున్న పొగ మంచుకు, వణికిస్తున్న చలి వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.

## ప్రభుత్వం దృష్టికి గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు

### జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య


పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త



జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు. గంగులయ్యకి గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు..నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ దీక్ష శిబిరంలో గంగులయ్యకి వినతి పత్రం అంద జేశారు. వివరాల్లోకి వెళితే పాడేరు నియోజకవర్గం ఐటీ డీఏ దగ్గర 6వ రోజు నిరశన దీక్ష అనంతరం గంగుల య్య పాల్గొని వాళ్ళ సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అవినీతి పాలన వళ్ళ రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని వ్యవస్థలు అన్ని పడైపోయిందని దానికి నేటి కూటమి ప్రభుత్వం దిద్దు బాటు చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, మీ సమస్యను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఈ సమస్య కోసం వివరణ ఇచ్చి తెలియపరుస్తానని అన్నారు మీ సమస్య న్యాయ బద్ధమైనదని, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తోంది అని ఎవరు ఆందోళ చెందవలసిన అవసరం లేదని, ఇది ప్రజల ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. మీ ఆవేదన తెలియజేయడానికి ప్రజా సౌమ్యంలో హక్కు ఉందని తెలిపారు. మీదీక్షలో న్యాయం ఉందని తప్పకుండా మీకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు నేను మీ యొక్క సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి మీకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వంలో బాగాసౌమ్యం అయిన నాయకుడిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అయన హామీ ఇచ్చారు. మా నమ్మకం నువ్వే చంద్రన్న మా నమ్మకం నువ్వే పవనన్న అని నిరశన దీక్ష చేపట్టిన మీకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ. విద్యా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు వర్తింప జేయలేదు, రేషన్ కార్డు తొలగించారు, తల్లిదండ్రుల పెన్షన్ తొలగించారు, వాళ్ళ పిల్లలకు సరైన విద్య అందించలేక వారి ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు... వాళ్ళ పోరాటంలో న్యాయం ఉందని వాళ్లకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి మీకు న్యాయం చేస్తాం అని వివరించారు. గిరిజన గురుకులం లేదా ఆశ్రమ పాఠశాలలో జాయినింగ్ చెయ్యాలంటే వాళ్ళను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నారు.. కానీ వాళ్ళ జీతాలు రూ.9,500 వాళ్ళు ఎలా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడ తారు. మీ యొక్క సమస్య పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి మీకు సానుకూల స్పందన కలిగేలా చేస్తామని చెప్పారు. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఏస్. భూపాల్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ చర్యలు : ఎస్సై జె.రామకృష్ణ

ముంచంగిపుట్టు, నవంబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఎవరైనా అక్రమంగా గంజాయి సాగు చేసిన కలిగి ఉన్న అక్రమ రవాణాకు పాల్పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ముంచంగిపుట్టు ఎస్సై జె.రామకృష్ణ గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో గల 23 పంచాయతీలలో గల ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి చేస్తున్నామని గత కొన్ని సంవత్సరాల నుండి గం జాయి పంట సాగుపై అనేక రకమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రజల సహకారంతో పంటను ధ్వంసం కూడా చేయడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఎవరైనా సరే అవగాహన రహిత్యంతో గంజాయి సాగు కొనసాగించినట్లయితే వారు సదరు పంటలను స్వచ్ఛందంగా ధ్వంసం చేయాలని పోలీస్ శాఖ తరఫు నుంచి కోరుతున్నామని,గాంజా పంటలకు సంబంధించిన పూర్తి సమాచారం పోలీస్ శాఖ వద్ద ఉన్నద ని, ఎవరైనా సరే స్వచ్ఛందంగా ధ్వంసం చేయని యెడల వారిపై ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారంగా చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హెచ్చరించడం కూడా జరుగుతుందన్నారు. పోలీస్ శాఖతో పాటు పంచాయతీ, రెవిన్యూ శఖలు కూడా సదరు సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించాలని కోరారు. గంజాయి సమాచారం ఉన్నట్లయితే 9440904233 నంబర్కు తెలియజేయాలని కోరారు. యువత కూడా సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు, అక్రమ రవాణాకు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు ముంచంగి పుట్టు ఎస్సై జె రామకృష్ణ సూచించారు.

## బరడా పంచాయతీ అంటా బొంగు గ్రామంలో పొలం పిలుస్తోంది...



ముంచంగిపుట్టు నవంబర్ 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచన పుట్టు మండలం బరడా పంచాయతీ అంటా బొంగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించి వ్యవసా యంలో అనుసరించాల్సిన మెలకువలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామ సభలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.శ్రీనివాసబాబు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని నూతన సాగు పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు అదేవిధంగా వరి రాగులు సామలు వంటి పంటల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువలు జోడించి అధిక లాభాలు పొందాలన్నారు. రైతులు పండించే ఉత్పత్తులను అమ్ముకోవడంలో అంతర్జాతీయ మార్కెట్లను చేరగలిగితే అధిక లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బరడ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో, ఎం.పీ.ఇవో లోకేష్, గ్రామ పశు వైద్య సహాయకులు అప్పలరాజు, ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్ పి.అద్దు, ప్రకృతి వ్యవసాయ సహాయకులు ఐసిఆర్ పి వెంకట్రావు, కాఫీ లైసెన్ వర్కర్ శంకర్ గ్రామ రైతులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



వి.ఆర్.పురం, నవంబర్ 21, ప్రభాతవార్త

డిసెంబర్ 5.వ తేదీన జరగనున్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పి.డి.ఎఫ్ ఉపాధ్యా య ఎమ్మెల్సీ నియోజక వర్గ ఉప ఎన్నికల్లో, మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపిస్తే, ఉపాధ్యాయ సమస్యలపై శాసన మండలిలో గళం విప్పుతానని, ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా.గోపిమూర్తి స్పష్టం చేశారు. గురువారం గోపి మూర్తి మండలంలోని సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠాశాల, సున్నాంవారిగూడెం బాలుర ఆశ్రమ పాఠాశాల, రేఖపల్లి కస్తూర్బ గాంధీ గురుకుల పాఠశాల, వి.ఆర్.పురం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడారు. తాను ఎన్నికల్లో విజయం సాధించి, శాసన మండలిలో అడుగు పెడితే, అమరజీవి శాబ్జి స్ఫూర్తితో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానన్నారు. తాను స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా భాధ్యతలు నిర్వహిస్తున్నానన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారానికై జరిగిన అనేక పోరాటలలో పాల్గొన్నానన్నారు. అప్రాంటీస్ రద్దు, సిపిఎస్ రద్దు కోసం జరిగిన పోరాటాలలో తాను జైలుకు సైతం వెళ్ళానని,ఆయన గుర్తు చేశారు.

## చౌడుపల్లిలో క్రైస్తవ చర్చి ప్రారంభం

చింతపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని చాడేపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో క్రైస్తవ చర్చిని ఆదివాసి ప్రభావిత పదం డైరెక్టర్ పాస్టర్ డి.ఈనక్ ప్రారంభిం చారు. గురువారం చౌడేపల్లి గ్రామ క్రైస్తవులు నిర్మించుకున్న చర్చిని ప్రారంభిం చారు. ఆదివాసి ప్రభావిత పదం డైరెక్టర్ మాట్లాడుతూ, చౌడుపల్లి ప్రాంతానికి 1953లో క్రైస్తవ సువార్తను పాస్టర్ డి.స్వామి నాథం తీసుకువచ్చార న్నారు. నాటి నుంచి ఈ ప్రాంతంలో చోట్ల చర్చిలు నిర్మించినప్పటికీ చౌడుపల్లిలో నిర్మాణం జరగలేదన్నారు. స్థానిక క్రైస్తవుల సంకల్పంతో సువార్త వచ్చిన 73 సంవత్సరాల కి నూతన చర్చిని నిర్మించుకోగలిగామన్నారు. ఆదివాసి ప్రభావిత పదం సీనియర్ పాస్టర్ వి,సోమరాజు, పాస్టర్ డి. దేవిడ్, సత్యం, ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ, ఎల్ యేసు రత్నం, చర్చి నిర్మాణానికి విశిష్ట కృషి చేసిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉగ్రంగి కళ్యాణి, రీమల రూపవాణి వండలం చంద్రావతి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయండి ..



చింతపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయా లని చింతపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీక రించిన శ్రీనివాసరావును తెదేపా నాయకులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు కు పుష్పగుచ్చం అందించి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడచిన వైకాపా ప్రభుత్వంలో (ఐదేళ్లలో) మండలంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని, అటువంటి సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులతో సహా ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి సమన్వయం చేసుకొని మండల అభవృద్ధికి కృషి.చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవోకు వారు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడు తూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ను కలిసిన వారిలో తెదేపా సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, దేపూరు వెంగళయ్య, గంగరాజు, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, మైనార్టీ విభాగం నాయకుడు షేక్ కాసిం వలి, కేశవ్, యశ్వంత్, వెంకట రమణ, వెంకట్రావు, అర్జున్, ఉపేంద్ర, పౌల్, అప్పారావు, కొండబాబు తదితరులు ఉన్నారు.

## కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి బోల్తాపడిన బైక్

### వి.మాడుగులకు చెందిన వ్యక్తి మృతి

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త

కుక్క అడ్డురావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో బైక్ వెనుక కూర్చున్న వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న వ్యక్తి స్వల్పంగా గాయాలు తగిలాయి.వివరాల్లోకి వెళితే..గురువారం మధ్యాహ్నం వడ్డాది మాడుగుల చెందిన నామగిరి రంగాచారి (60) విశాఖపట్నం చెందిన మురళి వెల్డింగ్ పనులు చేస్తున్న ఇద్దరు ఒక వ్యక్తి వారి వద్ద నుంచి యాభై వేలరుపాయలు డబ్బులు తీసుకుని ఇవ్వకపోవడంతో హుకుంపేటలో ఆవ్యక్తి ఉన్నట్టు సమాచారం తెలుసుకుని బైక్ పై ఇద్దరు వ్యక్తులు హుకుంపేట బయలు దేరారు. పాడేరు మండలం ఫంతాడపల్లి చెక్ పోస్టు ప్రధాన రహదారిలో వస్తుండగా అకస్మాత్తుగా కుక్క బైక్‌కు అడ్డంగా రావడంతో అదుపుతప్పి బైక్ బోల్తా పడింది.ఈ ప్రమాదంలో వడ్డాది మాడుగులకు చెందిన నామగిరి రంగాచారి (60) తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న మురళికి స్వల్పంగా తగిలాయి.మృతి చెందిన నామగిరి రంగాచారికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఆన్నారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి మృతదేహం ఈ పోస్టు మార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు పాడేరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ సూర్యనారాయణ తెలిపారు.

## అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలకు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు



అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ లో నేటి నుండి రెండు రోజులు పాటు జరగనున్న అంతర్ కళాశాలల అథ్లెటిక్ చాంపియన్షిప్ లో స్థానిక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుని లు పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో రెండు రోజులపాటు అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు జరగనున్నాయని, ఈ పోటీల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థినీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. రన్నింగ్, ట్రిపుల్ జంప్, షార్టుపుట్, డిస్క్ త్రో మరియు జావెలిన్ త్రో విభాగాలలో పోటీ పడేందుకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సిద్ధమయ్యారన్నారు. అంతర్ కళాశాలల పోటీల్లో పాల్గొనే విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపాల్ పి చలపతి రావు, స్థానిక క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, డాక్టర్ బలరాం, క్రీడల ఇంచార్జ్ డాక్టర్ సుభాన్, డాక్టర్ లక్ష్మి, పి డి అప్పారావు, రోజారాణి, అఖిల్, శోభన్ అధ్యాపకేతర సిబ్బంది గోపాలకృష్ణ, సుందర్రావు, రీచ, చంటి, సంగీత, సునీల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు..




రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని జడ్డంగి ఎస్.ఐ.చిన్నబాబు అన్నారు. గురు వారం రాత్రి పెదగర్రంగి గ్రామంలో పోలీసు జనమైత్రిని నిర్వహించారు. గం జాయి, సారా జోలికి పోవద్దని అన్నారు. పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణు లను వేటాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైవే విస్తరణ పనులు నిమిత్తం నేడు పాడేరు -జి.మాడుగుల విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త

ఈ నెల 22 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడ నుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఏం అప్పారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాడేరు నుండి జి .మాడుగుల వరకు నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు నిమిత్తం జి.మాడుగుల మండలం లో అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. 33/11 కేవీ పాడేరు సబ్ స్టేషన్‌లో 11 కేవీ బొక్కెళ్ల ఫీడర్ పరిధిలో బొక్కెళ్ల ఇరాడపల్లి, వంజంగి, కించూరు, దోకులూరు, డి.గొందూరు, బడిమెలా గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరిం చవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవిఎన్‌ఏం అప్పారావు కోరారు.

## 28వ పాడేరు డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాడేరు డిగ్రీ కాలేజీ నందు ఈనెల 28న (గురువారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 4 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.రోహిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, అపోలో ఫార్మసీ, రుద్ర కార్పొరేట్ సర్వీసెస్, మదర్ అండ్ ఫాథర్ హోమ్ కేర్ సర్వీసెస్ కంపనీలు పాల్గొంతున్నాయని కావునా కావున జిల్లాలోని 18 సం. నుండి 30సం, మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆమె తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000 నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుంద న్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రోహిణి సూచించారు. ఏపిఎస్ఎస్‌డిసి తెలిపారు. మరిన్ని వివరాలకు 6302 636 174లేదా 9398338105 సంప్రదించాలన్నారు.

## గుడుంబా హెూరు.. మద్యం జోరు...అడ్డు అదుపు లేదు...

### ముడుపుల మత్తులో అధికార యంత్రాంగం..

ఎటపాక, నవంబర్ 21, ప్రభాతవార్త



ఏజన్సీ ప్రాంతాల్లో వాసులు పేద మధ్యతరగతి కుటుంబీకులు రోజంతా కష్టం చేసి వచ్చిన కూలి సొమ్ము ల తో పూట గడవమే చాలా కష్టంగా దయనీయ స్థితిలో జీవనం సాగిస్తారు ఇది జగమెరిగిన సత్యం... అటువంటి దయనీయ పరిస్థితుల్లో మందు బాబులు మద్యానికి బానిసలు అయి వచ్చిన సొమ్మును అంత మద్యానికి అగం చేస్తే వారి కుటుంబం యొక్క పూట గడవడం ఎలా? ఐదు వెళ్ళు నోటిలోకి వెళ్ళేది ఎలా? వారికి పూట గడవడం ఎంత కష్టంగా ఉంటుంది. దీంతో ఎంతో మంది పేద కుటుంబాలు రోడ్డు నా పడుతున్నాయి అని మా బ్రతుకులు ఇంతేనా మార్పు రాదా అంటూ అంతో మంది అభాగ్యులు అవేదన చెందుతున్నారు. కొందరు కన్నీటి ఘోష పెడుతున్నారు.

### నాటుసారా తయారీ కేంద్రాలు..

మండల పరిధిలోని ప్రధానంగా గుండివారి గూడెం,పిచ్చుకులపాడు,తయారీ కింద్రాలు నుంచి రెండు రాష్ట్రాలకు గుడుంబా సరఫరా చేస్తున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ స్థాయి లో నాటు సారా తయారు చేస్తే రెండు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతుందో అర్థం అవుతుంది.అలాగే మండల పరిధిలోని ఏర్రబోరు,తాటాకుల గూడెం, బండిరేవు, పండువారి గూడెం,తదితర గ్రామాల తో పాటు అనేక మారుమూల ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలు భారీ స్థాయి లో నడుస్తున్నాయి అన్న విమర్శలు కూడా లేకపోలేదు.అసలు నాటు సారా తయారీకి వాడే ముడి పదార్థాలను సరఫరా చేసేది ఎవరు? అసలు ఎక్కడ నుంచి సరఫరా అవుతుంది అన్న దాని పై దృష్టి పెట్టీ వాటిని నియంత్రించే బాగుంది అని కొందరి వాదన. ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని ఇల్లందు, గుండాల, కొత్తగూడెం,పాల్వంచ,ఇలా పలు ప్రాంతాలకు భారీ స్థాయిలో నాటు సారా అక్రమ రవాణా జరుగుతుంది అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి..అధికారులు పలుమార్లు తనిఖీలు చేసిన నాటు సారా తయారీదారుల పరిపాటిగా మారింది.ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడేది ఎప్పుడు అని మద్యానికి బానిసై రోడ్డున పడ్డా కుటుంబాలు ఎన్నో ఎదురుచూస్తున్నాయి.

### అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా...

మండల వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఎక్కడా చూసినా అక్రమ అమ్మకాలు దర్శనం ఇస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ అక్రమ మద్యం రవాణా జరుగుతుంది అని విశ్వసనీయ సమా చారం. అర్థ రాత్రి సమయంలో ఈ మద్యం రవాణా వివిధ రకాల వాహనాల్లో జరుగుతుంది అని పలు వురు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ మద్యం రవాణాకు వ్యూహ కర్త ఎవరు...అధికారుల అండదండల తోనా ? లేక రాజకీయ నాయకుల అండతోనా? అనేది ప్రశ్నగా మారుతుంది..

### రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు...

ఎన్నో పేద మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఇంటి యజమాని పనికి వెళ్లి పూట గడుపుతు న్నాడు అనుకుంటే రోజు అంత కాయకష్టం చేసి ఇంటి తిరిగి వచ్చిందాక నమ్మకం లేదు.ఎక్కడ త్రాగి ఉన్నాడేమో అని గంటలు తరబడి ఇంటి ఇల్లాలు ఎదురు చూడవలసిన దుస్థితి నెలకొని ఉంది.పిల్లలు ఆకలితో అలమటిస్తూ గుక్క పెట్టి ఏడుస్తుంటే గుండెలు తరుక్కుపోతున్నాయి .చేసేది ఏమి లేక ఇంటి ఇల్లాలు ఓపిక సహనం తో బ్రతుకు బండి బుజాలు మీద మోస్తూ బరువు ఎక్కిన గుండె తో బాధ తో జీవనం సాగిస్తున్న మహిళలు ఎందరో. పచ్చని సంసారం లో చిచ్చు పెడుతున్న నాటు సారా ను అరికట్టాలి అని ఎందరో కోరుతున్నారు.


IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

Between: O.S.36/2023

M/s. Lalam Constructions Pvt. Ltd., Rep. by its Managing Director Sri Lalam Srinivasa Rao ...Plaintiff

And

Sri Shanmukha Rao Guna Sekhar & others ...Defendants

SUMMONS

To,

D-3: Sri Periya Swamy Sundaram, S/o. Veera Swamy Periya Swamy, R/at. D.No.2-7, Baji Junction, Visakhapatnam.

D-5: Smt. Srinivasan Varalakshmi, D/o. Veera Swamy Periya Swamy, Rest-do-

D-6: Smt. Rajamani Uma Devi, D/o. Veera Swamy Periya Swamy, Rest-do-.

D-7: Smt. Murgesan Kasthuri, D/o. Veera Swamy Periya Swamy, Rest -do-.

Take notice that the above-named plaintiff filed the above suit seeking a direction to the defendants to execute a registered sale deed in respect of the schedule property and for other reliefs. Therefore, please take notice that the above matter stands posted to 06-12-2024 for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about 10:30 A.M. in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence and necessary orders will be passed. (By Order of the Hon'ble Court)

V.S. PAVAN & P. REKHA RANI
Advocates Visakhapatnam.
Cell: 9848119594

## ఇంకా ఎన్నాళ్లు ఈ అవస్థలు



చీపురుపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త

నిర్మాణం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న చీపురుపల్లి రైల్వే వంతెన నిర్మాణ పనులు నత్తనడకగా కొనసాగుతుండటంతో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు పలు రాష్ట్రాల ప్రయాణీకులు రవాణా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చీపురుపల్లి పాలకొండ ప్రదాన రహదారితో 2022 ఆగస్టు 16న రైల్వే శాఖ 12.92 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులను రైల్వే నూతన వంతెన నిర్మాణం కోసం మంజూరు చేసింది. గతంలో ఇదే ప్రాంతంలో గల బ్రిటీష్ కాలం నాటి పాత వంతెన శిధిలావస్థకు చేరుకోవడంతో అంతర్ జిల్లాలకు రాష్ట్రాలకు నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు కానీ వాహనాలు కానీ ఏ క్షణంలో కూలిపోతాయన్న భయంతో ప్రజా రవాణా సౌకర్యార్థం నూతన వంతెన నిర్మాణం కోసం అప్పటి పాలకులు నిధులను మంజూరు చేయించారు. పనులు ప్రారంభం నుంచి నత్తనడకగా కొనసాగుతుండటంతో ప్రయాణీకులు వస్తు రవాణా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకొండ-రాజాం, చీపురుపల్లి మీదుగా నిత్యం ప్రయాణించే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు గత రెండేళ్ళుగా నిలిచిపోవడంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. కొనిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పాలకొండ నుంచి రాజాం ఉత్తరాపల్లి గర్భం గరివిడి మీదుగా విజయనగరం విశాఖపట్నం వైపు తిప్పుతున్నప్పటికీ ప్రయాణీకులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది. అదేవిధంగా పాలకొండ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు రాకపోకలు సాగించే ప్రయాణీకులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వస్తు రవాణా జరుపుతున్న వాహనాలు సైతం శ్రీకాకుళం జిల్లా సుభద్రాపురం, చిలకపాలెం మీదుగా బొబ్బిలి మీదుగా ఇతర రాష్ట్రాలకు రవాణా వాహనాలను నడుపకుంటూ నానా అవస్థలు పడుతున్నారు. రానున్నది పండుగ రోజులు కావడంతో నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తి చేయకపోతే చీపురుపల్లి పట్టణ ప్రదాన కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు అదిగమయ్యే ప్రమాదం ఉందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు నత్తనడకగా కొనసాగుతున్న రైల్వే వంతెన పనులపైన దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేడు పవర్ కట్ : ఏఈ

సాలూరు, నవంబరు 21 ప్రభాతవార్త

సాలూరు పట్టణ పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఉదయం ఏడు నుంచి మద్యాహ్నాం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ కె.గోపాలరావు నాయుడు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పాలిటెక్నిక్ 11 కెవి పీడర్ అలాగే సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి బాగువలస పీడర్ మరమ్మతులు చేపట్టి మరమ్మతు చేయిస్తామన్నారు. అంతేకాకుండా లైన్‌కు దగ్గరగా ఉన్న చెట్టు కొమ్మలు సిబ్బందితో తొలగించే పనులు ఉంటాయని తెలిపారు. అందువలన చంద్రంపేట పలు గ్రామాలలో అలాగే పట్టణంలో కొన్ని ప్రాంతాలలో వద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్యంపై, తాగునీటిపై దృష్టిసారించండి

రామభద్రపురం, నవంబరు 21 ప్రభాతవార్త



రామభ ద్రపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డిపిఆర్‌ఒటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి పనులపై పలు సూచనలు చేశారు. గ్రామస్థాయిలో సిబ్బందిని బలోపేతం చేయాలనాన్నారు.

## ఇంకా సమస్యలు ఉన్నాయి



శృంగవరపుకోట, నవంబరు 21 ప్రభాతవార్త :

ఎస్.కోట నియోజకవర్గంలో ఇంకా సమస్యలున్నాయని అసెంబ్లీలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రస్తావించాలని గిరిజనులు కోరుతున్నారు. ఎస్.కోట మండలంలోని బొడ్డవర ప్రాంతంలో మరోక పిహెచ్‌సిను ఏర్పాటు చేయాలని గత 30 ఏళ్ళుగా బొడ్డవర ప్రాంతంలోని కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులతో పాటు మైదాన ప్రాంతంలో ఉన్న ప్రజలు కూడా విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. అది నేటికి అమలు కాలేదన్నారు. ఉన్న ఒక్క పిహెచ్‌సి కొట్టాం రగామంలో ఉన్నప్పటికీ ఇటు బొడ్డవర ప్రాంతంలో కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు గాని అటు మైదాన ప్రాంతంలో ప్రజలకు గాని ఎటువంటి ఉపయోగం లేదన్నారు. బొడ్డవర ప్రాంతం చుట్టూ సుమారు 60 కు పైగా గిరిజన మైదాన ప్రాంతాల గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ మరో పిహెచ్‌సి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఎస్.కోట, వేపాడ మండలాల్లో కొండ ప్రాంతాలతో పాటు మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రాంతాలను ఒకప్పుడు విజయనగరం ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు పార్వతీపురం ఐటిడిఎలో చేర్చాలని గత 30 ఏళ్ళుగా డిమాండ్ చేస్తున్నామనానరు. అది కూడా అమలు జరగలేదని గిరిజనులు వాపోతన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పిహెచ్‌సి ఏర్పాటు, ఐటిడిఏలో విలీనం ఈ రెండు సమస్యలను ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయాలని గిరిజనులు కోరుతున్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పలు సమస్యలపై ప్రస్తావించారు. ప్రభుత ంవ పెద్దలను మెప్పించారు. మరి గిరిజనుల వినతుల మేరకు ఈ రెండు సమస్యల పరిష్కారానికి కూడా ఎమ్మెల్యే ఏ మేరకు న్యాయం చేస్తారో చూడాల్సిందే.

## నూతనంగా తాగునీటి కొళాయిలు ఏర్పాటు



పాచిపెంట, నవంబరు 21 ప్రభాతవార్త

మండలంలో కోటికిపెంట పంచాయతీ కోటికి పెంట గ్రామంలో ఎస్.సి, బీసి కాలనీలో తాగునీటి కొళాయి నూతనంగా పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ప్రజలను కోరారు. నూతన కొళాయిలు నిర్మాణం 2 వీధుల్లో ఏర్పాటు చేయడం వల్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పండ్లు తోటలు వల్ల రైతులకు ఆదాయం

దత్తిరాజేరు, నవంబరు 21 ప్రభాతవార్త




ఉపాధి హామీ ద్వారా రైతులకు పండ్లు తోటలు పెంపకం వల్ల ఆదాయం సమకూరుతుందని జాతీయ ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముఖరావు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడేంద్రవలస పంచాయతీల్లో మూడు ఎకరాల్లో సపోటా పండ్లు తోటను గురువారం జిల్లా పిడి కల్యాణ చక్రవర్తి సీనియర్ క్వాలిటీ కంట్రోల్ శ్రీనివాసరావుతో కలిసి పండ్ల తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ సపోటా పెంపకానికి వాటి సరంక్షించానికి ప్రభుత్వం నుంచి మీకు డబ్బులు చెల్లిస్తుంది అన్నారు. దానివల్ల మీకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రతి పంచాయతీలో పండ్ల తోటలను పెంపొందించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి కిరణ్‌కుమార్ ఎంపిడివో వై.వి రాజేంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటప్పలనాయుడు, జెఈ పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు

గజపతినగరం, నవంబరు 21 ప్రభాతవార్త



ఈ నెల 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు గురువారం స్థానిక మండల రీసోర్స్ కేంద్రంలో మండలస్థాయి వ్యాసరచన, పాటలు, క్విజ్, వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఎంఈఓ 2 సాయి చక్రదర ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించినున్నట్లు ఎంఈఓ సాయి చక్రదర్ తెలిపారు. క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో పి.హాసిని, నీరజ, డిబేట పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో కె.రరేష్మ ఎ.జాహ్నవి, పాటల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, స్థానాల్లోకి సరస్వతి, ఏ చక్రవర్తి, వ్యాసరచన పోటీల్లో కె.శ్రీజ ఇలదీష్ ప్రథమ స్థానంలో నిలిచారు. 22వ తేదీన విజయనగరం ప్రభుత్వ సంస్కృత పాఠశాలలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎ.పైడితల్లి, వ్యాయామ ఉపాధ్యాయులు దారరాజు, సిఆర్పీలు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన దుకాణం

మక్కువ, నవంబరు 21 ప్రభాతవార్త

మండలంలోని నంద గ్రామంలో బుధవారం అర్ధరాత్రి వారణాసి వెంకటేష్‌కు చెందిన దుకాణం అగ్నికి ఆహుతైంది. ఒక్కసారిగా దుకాణానికి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో దుకాణం మొత్తం ఖాళీ బూడిదైంది. దుకాణం సమీపాన ఉన్న ఎస్.శ్రీను అనే గిరిజనుడు పెంకిటిల్లు కూడా సాక్షికంగా తగలబడింది. దుకాణదారునకు సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు బోరున విలపిస్తున్నారు.

## రైతన్న మోములో దరహాసం



గరివిడి, నవంబరు 21 ప్రభాతవార్త

ఈ ఏడాది వరి దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో రైతన్న మోములో దరహాసం వెల్లివిరిస్తోంది. ప్రకృతి కరుణించడంతో పంట దిగుబడి పుష్కలంగా పండేందుకు అవకాశం ఏర్పడింది. సకాలంలో వర్షాలు కురవడం నూర్పులు సమయంలో కూడా వరుణుడు కరుణించడంతో వరి రైతాంగానికి కలిసి వచ్చింది. ఇంటిల్లపాది అరుగాలం కష్టపడి పండించిన పంట తమ కళ్లెదుట దిగుబడి చూసిన రైతన్న మోములో ఆనందం తొంగి చూస్తోంది. ఆ కుటుంబాల్లో దరహాసం వెల్లివిరిస్తుంది. కోతలు, నూర్పులు చేసిన రైతు వెను వెంటనే దాన్యం నిల్వలు చేస్తూ ఉన్నారు. గత కొన్నేళ్ళుగా రాని దిగుబడి ఈ ఏడాది రావడం పట్ల అన్నదాత మోముల్లో చిరు మందహాసం సాత్కరిస్తోంది. ఇన్నాళ్ళు శ్రమించిన శ్రజీవులు దాన్యం పోగులను చూసి శ్రమను మరచి ఆనందంలో మునిగి తెలుపుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప దేవాలయం ప్రతిష్ట కార్యక్రమం



కురుపాం, నవంబరు 21 ప్రభాతవార్త

శ్రీదర్మశాస్త్రా అయ్యప్ప దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం స్వామి వారి మూల విరాట్, పూర్ణ కళశలతో శోభయాత్ర ఘనంగా వేదమంత్రాల మంగళవాయిద్యాలు నడుమ నిర్వహిం చారు. ఉదయం 8.55 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. సాయంత్రం 4 గంటల నుంచి వందలాది మహిళలతో నూతన అయ్యప్పగుడి నుంచి కలశలతో బస్టాండ్ వద్ద గల త్రినాధస్వామి ఆలయం వరకు వెళ్ళి మళ్ళీ అయ్యప్ప స్వామి దేవాలయం వరకు వెళ్ళారు. అలాగే 22న ఉదయం ఏడు గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభించి క్షరది వాసము, ధాన్యాది వాసం జరపబడును 23న ఉదయం 4.30 గంటలకు ప్రతిష్టాపన ప్రక్రియలు ప్రారంభమవుతాయి. ప్రప్రదమా సర్వదర్శనం చేసుకొనుటకు వీలు కల్పించారు. మధ్యాహ్నం స్వామి వారి అన్న ప్రసాద సంతర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇలా మూడు రోజులు కార్యక్రమాన్ని వీరఘట్టంకు చెందిన అగనిత యజుత యోగ కర్త ఎస్వీఎల శర్మయాజి, స్థానిక పూజారి ప్రభాకర్‌పాత్రో ఒక్క సమక్షంలో పూజా కార్యక్మాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని దర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మత్స్య దినోత్సవం వేడుకలు

పార్వతీపురం, నవంబరు 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ మత్స్య దినోత్సవం కలెక్టర సెల్లార్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధిగా పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఆశుతోష్ శ్రీవ్సాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలోనే అత్యం పొడవైన సముద్ర తీర ప్రాంతం మన రాష్టంలోనే ఉందని అన్నారు. జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయని స్థానికంగా ఉన్న వనరులకు ఉపయోగించుకోవాలని అన్నారు. మత స్యకారులకు అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని అన్నారు. మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా మత్స్యశాఖ అధికారికి సూచించారు. సంప్రదాయ పద్దతిలో చేపల వేట చేస్తున్నారని, టెక్నికల్‌గా కూడా చేపల వేటను చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ శిక్షణకు ప్రతిపాదనలు సమర్పించాలని మత్స్యశాఖ అధికారికి ఆదేశించారు. తోటపల్లి రిజర్వాయర్ లైసెన్స మంజూరుకు దరఖాస్తులు అందాయని, లైసెన్స్ మంజూరుకు సమగ్ర నివేదిక ఇవ్వాలని మత్స్యశాఖ అధికారికి పి.వో ఆదేశించారు. మత్స్యకార అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చేర్చిందని అన్నారు. మత్స్యకారులకు వలలు, వేటకు అవసరమైన పరికరాలను పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, సాలూరు, డివిజనల్ మత్స్యశాఖాధికారులు, పార్వతీ పురం మత్స్యశాఖ మహిళ సంఘ అధ్యక్షురాలు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైనా ఎలా ఫిర్యాదు చేశారని దివ్యాంగులు నిలదీత

గరుగుబిల్లి, నవంబరు 21 ప్రభాతవార్త



మండల పరిధిలో బుద వెంకటాపురం గ్రామ పంచాయతీలో పలువురు అనర్హులు పింఛణ్లు పొందుతున్నారని పేర్కొంటూ గడచిన కొద్ది రోజుల క్రితం అధికారులకు ఫిర్యాదు అందిన నేపథ్యంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అధికారులు దర్యాప్తు నిర్వహించారు. అధికారులకు పిర్యాదులు అందిన మేరకు వృద్దాప్య వితంతు ఒంటరి మహిళ పించన్లకు సంబందించి గ్రామానికి చెందిన దాదాపు 55 మందికి విచారణకు హాజరు కావాలని తెలియజేశారు. ఈ నేపథ్యంలో అధికారులు చేపట్టిన విచారణకు 55 మందిలో 48 మంది హాజరయ్యారు. ఇందులో 46 మంది పింఛన్‌దారులు అర్హులుగా తేలారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులు పన్షనన్లకు సంబందించి వైద్యాదికారులు ఇచ్చిన దృవీకరణ పత్రం అనంతరం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు ఇప్పటికే సంబందిత వైద్యాధికారుల వద్దకు వెళ్ళి దృవీకరణ పత్రాలు తీసుకురావాలని తెలియజేశామని పేర్కొనా న్రు. ఇదిలా ఉండగా తాము పింఛన్లు అర్హులైనప్పటికీ అనర్హులమని ఎలా ఫిర్యాదు చేశారని పలువురు పింఛన్ దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గరికివలస విద్యార్థులు

గుర్ల, నవంబరు 21 ప్రభాతవార్త :



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గరికివలస జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటి మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఈ మేరకు నడిపూరి కుసుమ, మండల ధనలక్ష్మిలు ఇద్దరు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పల్నాడు జిల్లా కారంపూడిలో ఈ నెల 23 నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక వడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని ప్రదానోపాధ్యాయురాలు శ్రీదేవి, పిఈటి, మల్లికార్జునరావు అన్నారు. విద్యతో పాటుగా క్రీడలు పట్ల యువత మక్కువ చూపాలని వాచ్‌మేన్ అన్నారు.



## దుప్పట్లు పంపిణీ

బొబ్బిలి, నవంబరు 21 ప్రభాతవార్త

శ్రీ విశ్వనాథ గురస్వామి వర్ధంతిని పురస్కరించుకుని గురువార బొబ్బిలి పట్టణంలో గల అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు హాజరై ముందుగా విశ్వనాథ గురస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విశ్వనాద్ గురుస్వామి వర్ధంతి సందర్భంగా పట్టణంలో పలువురు పేద ప్రజలకు ఆయన చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.

## డైరెక్టర్ గోవింద్‌ను సత్కరించిన మంత్రి కొండపల్లి

గజపతినగరం, నవంబరు 21 ప్రభాతవార్త



రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మండలంలోని తుమ్మికాపల్లి మాజీ సర్పంచ్ గుంట్రోతు గోవింద మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను గురువారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. తనకు ఈ పదవికి రావడానికి కారకులైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా గోవింద్ కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గోవింద్‌ను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, జనసేన నాయకులు త్రివేది, టిడిపి నాయకులు వైకుంఠం ప్రదీఫ్‌కుమార్, శీరంరెడ్డి రామ్‌కుమార్, తాళ్లపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఓటర్ల నమోదు ప్రత్యేక క్యాంపెయినింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల ఆధికారి ఆదేశానుసారం ఈ నెల 23.24 తేదీల్లో శని,ఆదివారాల్లో మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్లు నమోదు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయినింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపెయినింగ్ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రధానంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రతి పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు (బిఎల్‌ఓ)లు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. బిఎల్‌ఓలు ఆయా రోజుల్లో ఖచ్చితంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండి సమయపాలన పాటించాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన బిఎల్‌ఓల పై క్రమశిక్షణ చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ క్యాంపెయినింగ్ కార్యక్రమాన్ని ఆయా రోజుల్లో తమతో పాటు మండల, జిల్లా స్థాయి అధికారులు సందర్శించి కార్యక్రమం జరుగుతున్న తీరును సమీక్షిస్తారని సుదర్శనరావు, జగన్నాధరావు తెలిపారు. ఆ రెండు రోజుల్లో విధుల్లో ఉన్న బిఎల్‌ఓలకుగాని, సూపర్‌వైజర్లకు గాని, ఈ విధులకు సంబంధించిన ఏ ఇతర శాఖల సిబ్బందికి గాని శలవులు మంజూరు చేయడం జరగదని వారు స్పష్టం చేశారు. కేంద్రాలను సందర్శించిన ఇఆర్ఓ,ఎఇఆర్ఓలకు గాని, జిల్లా స్థాయి అధికారులకు గాని రికార్డులను చూపించేందుకు బిఎల్‌ఓలు రికార్డులను సిద్దంగా ఉంచాలని వారు సూచించారు. సాయంత్రం ఐదు గంటల సమయానికి వచ్చిన దరఖాస్తులు వివరాలు, అభ్యంతరాల వివరాలను ఎన్నికల విభాగానికి బిఎల్‌ఓలు తెలియజేయాలని సుదర్శనరావు, జగన్నాధరావు సూచించారు.

## పంచాయతీ పనులపై ఆడిట్



దత్తిరాజేరు, నవంబరు 21 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో 2023-24 సంవత్సరానికి సంబందించిన 15వ ఆర్థిక సంఘం నిధులు జనరల్ నిధులు ఖర్చులపై కార్యాలయంలో ఆడిట్ చేయడం జరిగిందని రాష్ట్ర ఆడిట్ అధికారి ఎం.వి.బి.ఎస్.రాజు పి.డి ఉమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పలువు రికార్డులు పరిశీలించి సిబ్బంది సర్వీసు రికార్డులు ఫైల్ రికార్డులు తనిఖీ చేసే సిబ్బందికి పలు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు మునగ మొక్కలు పంపిణీ



పాచిపెంట, నవంబరు 21 ప్రభాతవార్త

మునగ మొక్కలు పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల 140 కేంద్రాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రానికి పది మొక్కలు చొప్పున పంపిణీ చేసినట్లు ఎంపిడివో జనార్ధన పాత్రో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మునగాకు ఒక ఔషధంగా తీసుకుని మనం తినే కూరల్లో మునగాకును వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాఈ కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ మునగ ఆకును వినియోగించడం వల్ల రక్తహీనత నివారించవచ్చని అన్నారు. మునగ ఆకు వల్ల అనేక రకాలు రోగాలు నివారణకు దివ్య ఔషదమని ఆయన అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో మునగ మొక్కలను ఎంఇడివో, పివో మొక్కలు నాటారు. ఈమె వెంట సూపర్‌వైజర్ రాజి, ఇందిరా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి 104 సమస్యలు

చీపురుపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త



104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష 104 ఉద్యోగులకు హామీ ఇచ్చారు. దీర్ఘకాలింగా పరిష్కానానికి నోచుకుని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం నాడు నూట నాలుగు ఉద్యోగులు వలిరెడ్డి శిరీషకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు జడ్పీటీసీ పలు సమస్యలు వివరిస్తూ తమకి నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించక కుటుంబాలను పోషించడం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి పజా దనం వృదాకాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు డ్రైవర్ ఎ.రామరాజు, డిఈఓ కె.హేమలత కె.అలేఖ్య పాల్గొన్నారు.



## ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్

నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా 8 పశువుల ను అక్రమంగా తరలిస్తున్న టాటా ఏస్ వాహనాన్ని నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పూడమ్మతల్లి ఆలయ మార్గంలో ఈ వాహనాన్ని పట్టుకున్నా మని అన్నారు. వాహనంతో పాటు దొరికిన 8 ఆవులను గోశాలకు తరలించినట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు. ఆవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 'శివానందలహరి' పై వారం రోజులు ప్రవచనం



నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త

నెల్లిమర్ల మిమ్స్ గేటుకు సమీపంలో ఉన్న శ్రీరామకృష్ణ ధ్యాన మందిరంలో స్థానిక శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి వారం రోజుల పాటు శ్రీ ఆదిశంకరాచార్య విరచిత శివానందలహరి పై స్వామి విజయానంద సరస్వతి ప్రవచనం చేస్తారని రామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ ప్రవచనం ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. నవం బరు 30న సాయంత్రం 6 గంటలకు సామూహిక ప్రత్యేక కార్తీక దీపోత్సవం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమాలకు స్థానికులు, ఆధ్యాత్మిక ప్రియులు హాజరయి విజయవంతం చేయాలని కోరారు.


## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం : ఎంపీడీఓ రామకృష్ణరాజు



నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త

గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు అన్నారు. మండలంలోని ఎటి అగ్రహారం గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాదమిక పాఠశాలను, రేషన్ డిపోను అధికారుల బృందం పరిశీలించారు. అలాగే గ్రామస్తులతో మాట్లాడుతూ తాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ఆరా తీశారు. గ్రామంలో జరిగిన సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణరాజు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, అన్నారు. సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు వేగవంతం చేయాలని అన్నారు. ఇఓపిఆర్‌డి శంకర్ జగన్నాధం, తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్ కుమార్, మండల ఇంజినీరింగ్ అధికారి పాలూరి శ్రీనివాసరావు, హౌసింగ్ జెఇ రొంగలి పవన్‌కుమార్, ఉపాధి హామీ పదకం ఎపిఓ అరుణకుమారి, ఎఓ ఎం.పూర్ణిమ, వెలుగు ఎపిఎంలు సురేష్, లోపింటి పద్మ గ్రామ పెద్దలు మీసాల తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు



గజపతినగరం, నవంబరు 21 ప్రభాతవార్త

ఈ నెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు 132 కెవి గర్భాం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనులు నిమిత్తం గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బొండపల్లి మండలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ గజపతినగం ఎడిఇ శివకుమార్ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

## కవితల పోటీలో విజేతగా నిలిచిన కుదమ తిరుమలరావు మాస్టారు



కొత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రపంచంలో నిరంతర సాహిత్య సాంస్కృతిక ప్రభంజన సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల్లో కుదమ తిరుమలరావు విజేతగా నిలిచి మరో ఘనత సాధించారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన తొలి సాహితీ సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో తిరుమలరావు పాల్గొని విజేతగా నిలిచారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్‌కుమార్ నేతృత్వంలో ఢిల్లీ కేంద్రంగా అంతర్జాలం ద్వారా బాల్యం అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీలలో బొమ్మరిల్లు అనే కవితను పంపిన తిరుమలరావు విజేతగా నిలిచారు. 32 ప్రపంచ రికార్డులను సాధించిన ఏకైక సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీభూషణం, జాతీయ కో ఆర్డినేటర్ నూక సంపత్, జాతీయ సోషల్ మీడియా ప్రతినిధి నల్లా భాగ్యలక్ష్మి తదితరులు తిరుమలరావును అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని పంపారు. బొమ్మలకే పెళ్లి చేయు బొమ్మరిల్లు బాల్యదశ సొంతమని, పసితనాన చేసే చేష్టలు భోగభాగ్యాలకైనా సరితూగని అమూల్యమని తిరుమలరావు తన బాల్యం కవితలో రచించారు. దేవుడు చెక్కిన ఈ జీవకోటి అనేది బొమ్మలాంటి వింతాట అని నిజానికి జీవితమే అసలు సిసలైన బొమ్మలాట అంటూ కొసమెరుపుగా తన కవితలో చాటి చెప్పారు. తిరుమలరావు విజేతగా ఎంపిక పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరుల హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం

### తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్

రాజాం, నవంబర్ 21 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో బుచ్చంపేట సమీపంలో ఇనుప విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ స్తంభంపై హైటెన్షన్ విద్యుత్ తీగలు ఉండడంతో పాటు, ఆ ప్రాంతంలో పశువులు, మూగజీవులు సంచరిస్తూ ఉండడం చేత అక్కడ ప్రమాదం పొంచి ఉంది. అదే విధంగా అక్కడ ఇనుముతో తయారు చేయబడిన ఆ స్తంభం వెంబడి విద్యుత్ ప్రవహించే అవకాశం ఉండడంతో విద్యుత్ షాక తగిలే ప్రమాదం సంభవించే అవకాశం ఉండడంతో తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ఐరన్ విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరొక సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పిఆర్‌సి 2022 ప్రకారం జీతాలు పెంచాలి



సీతంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఐటీడీఏ కార్యాలయం ఎదుట గత రెండు రోజులుగా ధర్నా చేపడుతున్నారు. వీరికి సంఘీభావంగా గురువారం వైఎస్సార్‌సీపీ మాజీ శాసనసభ్యురాలు వి.కళావతి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు తక్షణమే క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. 2024 డిఎస్సీలో గురుకులాల్లో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ పోస్టులను మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ హిమరక మోహనరావు, జెడ్పీటీసీ ప్రతినిధి సవర రాము, సీతంపేట సర్పంచ్ ఆరిక కళావతి, బిడ్డిక ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువ మలుపు... ప్రమాదాలకు పిలుపు

### రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు -ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు -పట్టించుకోని ఆర్‌అండ్‌బి శాఖ

ఆముదాలవలస, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలో చిన్నజొన్నవలస గ్రామం సమీపంలో వంశధార కుడి కాలువ వద్ద అలికాం-బత్తిలి ఏబీ రోడ్డుపై ఉన్న ప్రధాన మలుపు పలు ప్రమాదాలకు కారణం అవుతుంది. ఈ మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద మలుపు ఉన్నందున వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణ కోసం మలుపు వద్ద ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలు కూడా పిచ్చి మొక్కల మధ్య కనిపించకపోవడంతో వాహనదారులు గమనించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ మలుపు వద్దనే చాలా వాహనాలు ఢీకొని ప్రాణాలను సైతం కోల్పోయారు. ఇటీవల ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఈ మలుపు వద్ద ఒక యువకుడు మృతి చెందాడు. గతంలో ఇదే మలుపు వద్ద ఇద్దరు యువకులు సాగునీటి కాలువ డివైడర్‌ను ఢీకొని మృత్యువాత పడ్డారు. ఈ రహదారి మలుపు వద్దనే చాలా మంది ప్రమాదాలకు గురి కావడంతో ప్రయాణీకులు సైతం ప్రాణాలను అరచేతిలో పట్టుకుని ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. ఇక్కడి ప్రమాదాలను నివారించాలంటే సంబంధిత ఆర అండ్‌బి శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ సమస్య గురించి పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి శాఖ జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలు పొందాలంటే పోస్టాఫీసులో ఎన్‌పీసీఐతో లింక్ చేసుకోండి : ఎంపీడీఓ

వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త



ఏదైనా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అర్హులకు చేరాలంటే ముందుగా సమీప పోస్టాఫీసులో ఎన్‌పీసీఐతో లింక్ చేసుకోవాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల యొక్క ఫలాలు సంబంధిత లబ్ధిదారులకు సక్రమంగా అందాలంటే, ప్రతి ఒక్క లబ్ధిదారులు భాతర తపాలా శాఖ ద్వారా ఎన్‌పీసీఐను లింక్ చేసుకోవడం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ విషయంలో ఏ ఒక్క లబ్ధిదారులు కూడా అశ్రద్ధ చేయకూడదని తక్షణమే పోస్టాఫీసుకి వెళ్లి ఈ లింకును ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఏపీఓజి సత్యంనాయుడు, ఏపీఎం కె.రాము, వీరఘట్టం సబ్ పోస్టుమాస్టర్ ఎస్.కృష్ణ, పోస్ట్‌మేన్ టి.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన సాత్విక్ ఎనర్జీ లిమిటెడ్

గార, నవంబర్ 21 ప్రభాతవార్త

సాత్విక్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మాడ్యూల్ తయారీ కంపెనీలలో ఒకటి మరియు భారతదేశ సోలార్ ఎనర్జీ మార్కెట్‌లో కీలక ప్లేయర్‌గా స్థిరపడింది. తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)లో ఫైల్ చేసింది. కంపెనీ ఈక్విటీ షేర్ల ఆఫర్ ద్వారా (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.2) ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా రూ.11,500 మిలియన్ల (రూ.1150 కోట్లు) వరకు నిధులను సేకరించాలని యోచిస్తోంది. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లను బీఎస్ఈ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ)లో జాబితా చేయాలని ప్రతిపాదించబడింది.

## దోనుబాబు ఆశ్రమ పాఠశాలలో మెనూ అమలు భేష్

### ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు

సీతంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త



దోనుబాబు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందించే మెనూ అమలు చక్కగా ఉన్నాయని ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం దోనుబాబు ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ వండిన ఆహార పదార్థాలు రుచికరంగా ఉండడం, పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచడం వంటి వాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ద్వారా నాణ్యమైన కూరగాయలు పెంపకం చేపట్టి వాటిని విద్యార్థులకు మెనూలో అందజేయాలన్నారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచి మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నార. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుకుమార్, పీడీ ఆర్‌సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్‌పై విద్యార్థులకు అవగాహన



వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త

భారత్ గ్యాస్‌ను వినియోగించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుపుతూ గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డిజిఎస్‌వి త్రినాథ్ మాట్లాడుతూ గ్యాస్‌నిర్వహణలో మెలకువలు పాటించాలని, గ్యాస్ ఆదా రావాలంటే గ్యాస్ ఏజెన్సీ రూపొందించే నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. అలాగే గ్యాస్‌ను వాడేటప్పుడు మహిళలు ముందుగా భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన చెబుతూ ఇందు కోసం గ్యాస్ ఏజెన్సీ వారు కూడా తరచూ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత్ గ్యాస్ మేనేజర్ సిహెచ్ ధనుంజయరావు మాట్లాడుతూ భారత్ గ్యాస్ లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడమే కాకుండా వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే తమ సిబ్బంది ఇళ్లకు గ్యాస్‌ను డెలివరీ చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలతో పాటు గ్యాస్ సిలెండర్‌ను ముందుగానే చెక్ చేసి వారికి అందజేయడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. అలాగే రెగ్యులేటర్‌తో పాటు రబ్బర్ ట్యూబ్‌ను నాణ్యమైనవే వాడాలని అంతే కాకుండా ఎప్పటికప్పుడు చెక్ చేస్తుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రూ.6లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త



కంచిలి మండలం అంపురం గ్రామపంచాయతీ పెద్ద అంపురం గ్రామంలో ఆరు లక్షల రూపాయలతో 180 మీటర్ల సీసీ రోడ్డు వేయడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి మాదిని రామారావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కురయ్య, రామారావు, పాపయ్య, మద్ది ఢిల్లీరావు, కామరాజు, హేమరాజు, శ్రీను, నీలకంఠం, కృష్ణారావు, కూర్మారావు, చంద్రయ్య, నారాయణ, పెద్దలు పాల్గొన్నారు.

## పెండింగ్ రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




శ్రీకాకుళం, నవంబర్ 21 ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తహాశీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆయన గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తహాశీల్దార్‌లను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలు, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికకు వచ్చే అర్జీలలో పెండింగ్‌లో ఉన్న అర్జీలు, లోకాయుక్త, కోర్టు కేసులు, వాటర్ ట్యాక్స్, నాలా, రీసర్వే, ఆర్ఓఆర్, సివిల్ సప్లయ్స్ తదితర అంశాలపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటర్ ట్యాక్స్ అంతా పరిశీలించి ట్యాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు. ట్యాక్స్ వసూలు చేసేందుకు సిబ్బంది అవసరం ఉంటే తెలియజేస్తే డిజిట్ అసిస్టెంట్‌ను ఇస్తామన్నారు. సీజ్ చేసిన ఇసుక ఎక్కడైనా ఉంటే తెలపాలని కలెక్టర్ చెప్పగా గార, ఆమదాలవలస, సరుబుజ్జిలి మండాల్లో ఉన్నట్లు తహాశీల్దార్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్‌డిఓ కె.సాయి ప్రత్యూష, ఉప కలెక్టర్లు పద్మావతి, లక్ష్మణమూర్తి, జెడ్పీ సీఈఓ ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజ, సర్వే అండ్ లాండ్ రికార్డులు శాఖ సహాయ సంచాలకులు విజయ్‌కుమార్, కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు సరోజిని, సూర్యనారాయణ, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, చక్రవర్తి, తహాశీల్దార్లు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పదవి పట్ల హర్షం



ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కి శాసనసభ ప్రభుత్వ విప్ పదవి లభించడం పట్ల 23వ వార్డు బెల్లుపడ కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు శాసన శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. అమరావతి చేరుకుని శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. విప్ అశోక్ నాయకత్వం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త

40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవని అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోరుభద్ర ఆవరణలో బుధవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఈ కంటి పరీక్షలు వల్ల కాటరాక్ట్, డయాబెటిక్, రెటినోపతి, గ్లోకోమా వంటి కంటి సంబంధిత వ్యాధులు ఉన్నట్లయితే ముందుగా తెలుసుకుని శాశ్వత అంధత్వం రాకుండా చూడవచ్చన్నారు. ఈ శిబిరంలో ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ 60 మందిని పరీక్షించి 12 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరికి జెమ్స్ ఆసుపత్రి రాగోలు వారు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి.పద్మావతి, ఆరోగ్య పర్యవేక్షకులు డి.కమలమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకవరం, కుంటిభద్ర గ్రామాల్లో పంటకోత ప్రయోగం



కొత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంటిభద్ర, మాకవరం గ్రామాల్లో ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది, కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ప్రకృతి వ్యవసాయపద్ధతుల్లో సేద్యం చేస్తున్న రైతు వరి పంటలో పంత కోట ప్రయోగం నిర్వహించారు. ఈ పొలంలో గత నాలుగు సంవత్సరాలుగా నవధాన్యాలు సాగు చేస్తున్నట్లు రైతులు తెలియజేశారు. ముఖ్యంగా ఈ పంట కోత ప్రయోగం రసాయన వ్యవసాయానికి మరియు ప్రకృతి వ్యవసాయానికి మధ్య దిగుబడులు తేడా ఉంటుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ తెలియజేశార. అదే విధంగా యూనిట్ ఇన్‌చార్‌లు కూడా ఈ పంట కోత ప్రయోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏ విధంగా చేయాలో కొలతలు తదితర అంశాలు గురించి రైతులకు అవగాహన పర్చడమైందని మాస్టర్ శిక్షకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, కుంటిభద్ర ఎంపీటీసీ నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు, పవన్, యూనిట్ ఇన్‌చార్జులు పెంటయ్య, గోవింద్, జనార్ధన, రవి, చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, ధనలక్ష్మి, మహాలక్ష్మిలతో సహా పలువురు రైతులు హాజరయ్యారు.

## డిసెంబర్ 3న స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్‌తో ఐక్యూ ఫ్లాగ్ షిప్ ఐక్యూ 13 ఆవిష్కరణ

టెక్కలి, నవంబర్ 21 ప్రభాతవార్త

హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ బ్రాండ్ ఐక్యూ డిసెంబర్ 3న ఐక్యూ 13న లాంచ్ చేయనుంది. స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన ఐక్యూ 13 అధునాతన కెమెరా సామర్థ్యాలు, అద్భుతమైన డిజైన్ పొడిగించిన బ్యాటరీ లైఫ్ ఇమ్మర్సివ్ డిస్‌ప్లే టెక్నాలజీతో మెరుపు వేగవంతమైన పనితీరును మిళితం చేస్తోంది. ఇది వారి స్మార్ట్‌ఫోన్‌ల నుంచి ఉత్తమ పనితీరు, డిజైన్ మరియు కార్యాచరణను ఆశించే వినియోగదారులకు సాటి లేని అనుభవాన్ని అందిస్తోంది.



కంచిలి మండలం ముండల గ్రామ పంచాయతీలో 120 మీటర్ల సిమెంట్ రోడ్డును నాలుగు లక్షల రూపాయలతో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, కురయ్య, పి.రామారావు, రామచంద్రరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

# శ్రీకాకుళం వార్త



## యువతకు ఉపాధి కల్పనకై అరబిందో ఫార్మా కృషి

### ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కార్పోరేట్ హెచ్‌ఆర్ యుఎన్‌బి రాజు

రణస్థలం, నవంబర్ 21 ప్రభాతవార్త



యువతకు ఫార్మా రంగంలో ఉపాధి కల్పించడంలో అరబిందో ఫార్మా ఎంతో కృషి చేస్తుందని ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ హెచ్‌ఆర్ యుఎన్‌బి రాజు అన్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేట్ ప్రోగ్రాంలో భాగంగా ఫార్మా సిటికాల్ క్వాలిటీ కంట్రోల్ అనలైటికల్ టెక్నిక్స్‌పై 6నెలల శిక్షణ పొందిన ఎమ్మెస్సీ చదివిన విద్యార్థులకు గురువారం ఆయన శిక్షణా సర్టిఫికెట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరబిందో ఫార్మా అర్హులైన యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. వివిధ ఫార్మా రంగాల్లో ఉపాధి పొందేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ అండ్ అడ్మిన్ సీనియర్ జనరల్ మేనేజర్ కమలాకర్‌రెడ్డి, అరబిందో ఫార్మా, అపిటోరియా ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీ కలిశెట్టిని కలిసిన రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రాము



రణస్థలం, నవంబర్ 21ప్రభాతవార్త

మండల కేంద్రం జెఆర్‌పురంలో తన క్యాంపు కార్యాలయం వద్ద విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన ఎంపీని ఘనంగా సన్మానించారు. రజక సంఘం నాయకులు శంకర్, రామారావు, భాస్కర్, మహాలక్ష్మినాయుడు, ప్రసాద్, కేశవ, పాపారావు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిది : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, నవంబర్ 21ప్రభాతవార్త



గత వైసీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు చేసి విధ్వంసాలు సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం సభలో ఆయన గత ప్రభుత్వ హయాంలో జరిగిన అనేకమైన దాడులు, విధ్వంసాల్లో అతి ముఖ్యమైన దేవాలయాలపై దాడుల అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటివరకు శాసనసభలో అన్ని దాడుల కోసం విధ్వంసాల కోసం చర్చలు జరుగుతున్నాయని కాని మన సనాతన ధర్మంలో మన హైందవ సాంప్రదాయాన్ని పాటిస్తున్న మన హిందువు దేవాలయాలైన సుమారు 250దేవాలయాలపై గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు జరగడం బాధాకరమన్నారు. అందులో ప్రత్యేకమైన రామతీర్థాలు శ్రీరాముని విగ్రహం శిరస్సును తుంచివేయడం అలాగే దుర్గాదేవి దేవాలయంలో రథంపై ఉన్న మూడు సింహాలను మాయం చేయడంతో పాటు పిఠాపురం, అంతర్వేధి, కాకినాడ దేవాలయాల్లో దాడులు, విధ్వంసాలకు పాల్పడటం ఎంతో బాధను కలిగించిందన్నారు. దేవాలయాలపై దాడులు ఎవరు చేసారూ... ఎవరు చేయించారూ... దీని వెనుక ఎవరున్నారనే కోణంలో చూస్తే దీని వెనుక పెద్ద మాఫీయా ఉందనే భావన కలుగుతోందని ఆయన పెర్కొన్నారు. మన సనాతన ధర్మమైన హిందూ సాంప్రదాయన్ని దెబ్బతీయాలని, అవమానించాలనే ఉద్ధేశ్యంతో చేసిన కుట్రగా భావించి మన సభలో ఈ అంశంపై ప్రత్యేకమైన చర్చ జరిపి దీనిపై ఒక కమిటీ వేసి సిఐడీ, సీబీఐకి అప్పగించి హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతీసేలా కుట్రపన్ని విధ్వంసాలు సృష్టించి దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## గంజాయి నియంత్రణకు జిల్లాల్లో పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, నవంబర్ 21 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాను మత్తు, మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్‌రెడ్డి గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు ఉత్పాదకాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, పోలీస్ జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు, నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా, సంకల్పం అనే పేరుతో అవగాహన కార్యక్రమాలు, ప్రధాన చెక్‌పోస్టులు ఏర్పాటు తదితర చర్యలపై గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా సరిహద్దుగా ఇచ్ఛాపురం పురుషోత్తపురం, పాతపట్నం, పైడి భీమవరం సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అన్ని విభాగాల సమన్వయంతో స్థానిక పోలీసులతో అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. గంజాయి మూలాలను కనిపెట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలో గంజాయి వినియోగం, క్రయ విక్రయాలు, అక్రమ రవాణా నిల్వలను గుర్తించేందుకు నిఘా ఉంచి నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. గంజాయి నిల్వలు గుర్తించేందుకు శ్రీకాకుళం టూటౌన్, ఆముదాలవలస, సోంపేట,ఇచ్ఛాపురం, పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక దృష్టి పెట్టి పోలీసు జాగిలాల సహాయంతో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శ్రీకాకుళం పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా జిల్లాలో నిర్మానుష్యమైన పట్టణ శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వినియోగం జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, నిశితమైన ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలు, పార్కులు, నదీ పరివాహక ప్రాంతాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాల గురించి క్షేత్రస్థాయిలో జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది వారి పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు గ్రామ, పట్టణాల్లో ప్రజలకు సంకల్పం పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు 40 కేసుల్లో గంజాయి రవాణాదారులకు 106గురిని అరెస్ట్ చేసి 1250.8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని గంజాయి వినియోగం, సేవించడం, క్రయ విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## 'కలమట'ను మర్యాదపూర్వకంగా కలిసిన భాస్కర్ గౌడ్

మెళియాపుట్టి, నవంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ల నియామకాలలో పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్‌కి డైరెక్టర్‌గా చోటు కల్పించడంతో మాతలలో గల కలమట క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తిని మండల నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. కలమట మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని పార్టీ అభివృద్ధికి మరింత సహకరించి ప్రజలకు చేరువలో ఉండాలని పిలుపునిచ్చారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం

మెళియాపుట్టి, నవంబర్ 21 ప్రభాతవార్త




మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం కోసం పోలీస్ శాఖ చేపట్టిన సంకల్పం కార్యక్రమంలో భాగంగా గురువారం పాతపట్నం సీఐ వి.రామారావు మెళియాపుట్టి మండలం కరజాడ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాలు, రోడ్డుప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు.

# చైనా వరల్డ్ టూర్‌లో భారత్ శుభారంభం

## బ్యాడ్మింటన్ టోర్నీలో మెరిసిన షట్లర్లు

**ఢిల్లీ:** చైనా ఓపెన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్లు మెరిశారు. బరిలోకి దిగిన వారందరూ విజయాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా మహిళల సింగిల్స్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్, ప్రపంచ మాజీ నంబర్ వన్ పీవీ సింధు, పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్యసేన్ శుభారంభం చేశారు. ఫలితంగా వీరంతా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి, ఫైనల్లోకి దూసుకెళ్లారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం కూడా గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాయి. ఇక ఈ టోర్నీలో ప్రపంచ 36వ ర్యాంకర్, భారత్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ సంచలన విజయం అందుకుంది. ప్రపంచ 21వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన లైన్ హోమార్క్ జార్స్‌ఫెల్డ్‌తో జరిగిన మ్యాచ్‌లో మాళవిక 20-22, 23-21, 21-16తో గెలుపొందింది. 74 నిముషాల పాటు జరిగిన ఈ పోరులో మాళవిక తొలి గేమ్‌ను కోల్పోయినా, ఆందోళన చెందకుండా అడి అ తర్వాత రెండు గేముల్లో నెగ్గి ముందంజ వేసింది. అలాగే ప్రపంచ 11వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్ బమ్‌రుంగ్‌ఫన్‌పై సింధు తన అధిపత్యాన్ని చాటుకుంది. అమె 21-17, 21-19తో బుసానన్‌ను ఓడించింది. 50 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు గట్టిపోటీ ఎదుర్కొన్నా కీలక దశలో పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ లక్ష్యసేన్ సంచలన విజయంసాధించాడు. ప్రపంచ7వర్యాంకర్, మలేషియాకు చెందిన జిజియాతో జరిగిన తొలిరౌండ్‌లో ప్రపంచ17వ ర్యాంకర్ లక్ష్యసేన్21-14, 13-21, 21-13తో గెలిచాడు. 57 నిముసాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అత డి అటలో నిలకడ లోపించింది. అయితే కీలక దశలో అతడు గాడిలో పడటంతో విజ యం దక్కింది. నిర్ణాయక మూడో గేమల్లఓ స్కోరు 15-11 వద్ద లక్ష్య సేన్ వరుసగా 5 పాయింట్లు గెలిచి 21-11తో విజయానికి చేరువై, తర్వాత రెండు పాయింట్లు కోల్పోయాక, మరో పాయింట్ నెగ్గి విజయాన్ని ఖరారు చేసకున్నాడు. కాగా మహి ళల డబుల్స్‌లో పుల్లెల గాయంత్రి-ట్రెసా జాలీ జోడీ 21615, 21-14తో చైనీస్ తైపీ హు లింగ్ ఫాంగ్-జెంగ్ యు చియె జంటను ఓడింది. పురుషుల డబుల్లఓ డిఫెండింగ్ జోడీ సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ 12-21, 21-19, 21-18తో లీజె హుయో-యాంగ్ సో సువాన్ జంటను ఓడించింది.







# ఆసియా ఛాంపియన్స్‌గా భారత్

**హాకీ జట్టును విజయ పథంలో నిలిపిన దీపిక**

**చైనాకు షాకిచ్చి మూడోసారి అరుదైన రికార్డు**



**ఢిల్లీ:** నరాలు తెగేనఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో భారత్ మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చూనాను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. తద్వారా ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా టోర్నీ భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగింది. అద్భుత విజయాలతో సెమీస్‌కు చేరుకున్న సలీమా బృందం అక్కడ జపాన్‌ను ఓడించి, ఫైనల్‌కు చేరుకుంది. వరుసగా ఆరో గెలుపు నమోదు చేసి తుది పోరుకు అర్హత సాధించింది, ఈ క్రమంలో జరిగిన ఫైనల్స్‌లో పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ విజేత, ఆసియా క్రీడల ఛాంపియన్ అయిన చైనాతో తలపడింది. ఆద్యాంతం ఆసక్తి రేపిన ఈ మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు చైనాను 1-0తో ఓడించి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలవడం ఇది మూడోసారి. దీంతో దక్షిణ కొరియాతో కలిసి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక టైటిళ్లు సాధించిన జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. ఇక చైనాతో ఫైనల్లో బారతన తరపున దీపికా చేసిన ఒకే ఒక్క గోల్‌తో సలీమా బృందానికి విజయం సొంతమైంది. మూడో క్వార్టర్‌లో ఆమె గోల్ కొట్టి భారత్‌ను విజయపథంలో నిలిపింది. కాగా ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో 2016, 2023లో భారత్ మహిళా హాకీ జట్టు ఛాంపియన్‌గా నిలవగా, 2013, 2018లో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది.

## ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్

**ఢిల్లీ:** ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్ అయింది. ఈ మేరకు సీనియర్, జూనియర్ జట్లను ప్రకటించారు. వీటికి అబ్దుల్ క్వాదీర్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మొత్తం 33 దేశాలు పాల్గొంటున్నాయి. ఈ ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్ టోర్నీకి టర్కీ వేదిక కానుంది. ఈ టోర్నమెంట్ 26వ వరకూ జరుగనుంది.

ఈ మేరకు సీనియర్స్ జట్టులో తెలంగాణ నుండి మహ్మద్ అబ్దుల్ రకీబ్ ఉద్దీన్, తోట భార్గవ రాకేశ్, సల్లా నేత్ర, గుజరాత్ నుండి బెత్వాల మహ్మద్ హంజా షాబొద్దీన్, ఆంధ్రప్రదేశ్ నుండి మహ్మద్ నసీరుద్దీన్ ఉన్నారు. ఇక జూనియర్స్ టీమ్‌లో తెలంగాణకు చెందిన మహ్మద్ అబ్దుల్ రెహమాన్, మహ్మద్ అలీ అక్బర్, భూసా అనంత లక్ష్మీ గంగా ప్రసాద్, మహామరియం, మిత్ర ఆరోష్, మహారాష్ట్ర నుండి ఆదిత్య అవినాష్ మోగ్రే, రోహిత్ తవాడే, గుజరాత్ నుండి వివేక్ పటేల్, ఆంధ్రప్రదేశ్ నుండి పుసర్ల అభిజిత్ ఉన్నారు.

**ఆట**

**టీమిండియా ప్లేయింగ్‌లో మార్పు**

# టాప్ 6లో కీలక మార్పులు

## గవాస్కర్ ట్రోఫీకై భారత్ వ్యూహం



**ఢిల్లీ:** అందరూ ఆసక్తికంగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ నెల 22 నుండి పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ఈ జట్టులో లేడు. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా గాయపడ్డాడు. ఈ క్రమంలో పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. టీ20 వరల్డ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరేందుకు ఈ గావస్కర్ ట్రోఫీ టిమిండియాకు కీలకం కానున్న దృష్ట్యా ఇందుకు గాను వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జట్టులో కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటికే టీమిండియా ఆస్ట్రేలియాలో ఈ నెల 19వ తేదీ నుండి మొదటిసారి ఇక్కడ ప్రాక్టీస్ చేసింది. ఈ సమయంలో ఫీల్డింగ్ కసరత్తుల నుండి నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ వరకూ ఇలా ఎన్నో సంకేతాలు వెలువడ్డాయి. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో ప్లేయింగ్ 11 ఎవరుంటారనేది సందిగ్ధమైంది. ఇదే సమయంలో ఈ ఇద్దరి స్థానాన్ని సరిగ్గా ఎవరు భర్తీ చేయగలదనేదానిపై సెలక్టర్ల కమిటీ కసరత్తు చేసింది. పెర్త్ టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరిని చేర్చాలనే విషయంలో టీమిండియా ముందు పెద్ద చిక్కు వచ్చి పడింది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో టీమిండియా కీలక ప్లేయర్లు లేకుండానే బరిలోకి దిగుతోంది. అలాగే ఇదే సమయంలో మరికొన్ని ప్రయోగాలకు సిద్ధమైంది. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ ఎలా ఉంటుందో అనేదానిపై మేనేజ్‌మెంట్ కొన్ని మార్పులు చేసింది. ఆప్టస్ స్టేడియంలో జరిగిన టీమిండియా తొలి ప్రాక్టీస్ సెషన్ నుంచే దీనికి సంబంధిం అమలు చేస్తోంది. ఈ క్రమంలో టీమిండియా ప్లేయింగ్‌లో దీంతో టాప్-6 ఎవరనేది ఖరారైంది. గావసక్‌ర్ ట్రోఫీ మ్యాచ్ ప్రారంభించే ముందు టీమిండియా ఫీల్డింగ్‌లో విభిన్నమైన కసరత్తులు చేసింది. ఈ సమయంలో మ్యాచ్ ఆడబోయే ప్లేయింగ్ 11పై పలు కీలక సూచనలు ఇచ్చింది. ముఖ్యంగా బ్యాటింగ్ లైనప్ గురించి సూచనలు ఇచ్చింది. దేవదత్ పడిక్కల్ మొదటి స్లిప్‌లో వికెట్ కీపర్ రిషబ్ పంత్‌తో పాటు, విరాట్ కోహ్లీ రెండవ స్లీప్‌లో, కెఎల్ రాహుల్ మూడో స్లీప్‌లో ఉండగా, యశస్వి జై స్వాల్ గల్లీ పొజిషన్లఓ ఉండనున్నారు. ఇక ధ్రువ్ జురెల్ సిల్లీ పాయింట్‌లో ఉండనున్నాడు. ఈ ప్లేయరున ప్లేయింగ్ 11లో చోటు సంపాదించడమే కాకుండా, ఫీల్డ్ పొజిషన్ కూడా అదేవిధంగా ఉండనుంది. బ్యాట్స్‌మెన్‌లను వేర్వేరు నెట్‌లలో జోడీగా పంపనున్నారు. ఇందులో కేఎల్ రాహుల్ మొదటి నెట్‌లో ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌తో ఉండాడు. పడిక్కల్ తదుపరి నెట్ సెషన్‌లో కోహ్లీతో ఉండనున్నాడు. ఇది శుభ్‌మాన్ గిల్ స్తానంలో పడిక్కల్ 3వ స్థానంలో ఆడతాడు. దీంతో రిషబ్ పంత్, జురెల్ తదుపరి లైన్‌లో అంటే నంబర్ 5, 6 స్థానాల్లో ఉంటారు. ఇక సర్ఫరాగంజ్ ఖాన్, రవీంద్ర జడేజాలు త్రోడౌన్ స్పెషలిస్ట్‌లను ఎక్కువగా ఎదుర్కేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే బ్యాకప్ ఓపెనర్‌గా ఆస్ట్రేలియాకు తీసుకెళ్లిన అభిమన్యు ఈశ్వరన్ పెర్త్ టెస్టులో అరంగేట్రం చేయబోడం లేదు. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఓపెనింగ్ చేయనున్నారు. మొత్తం మీద ఈ సారి గావస్కర్ ట్రోఫీని కైవసం చేసుకునే పట్టుదలతో టీమిండియా రంగంలోకి దిగుతోంది.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్‌పై నిషేధం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజను ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్ తగలింది. గత ఐపీఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆడిన



మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ మెయిన్‌టెయిన్ చేసినందుకుగాను కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం విధించారు. గత సీజన్‌లో అదే చివరి మ్యాచ్ కావడంతో రానున్న ఐపీఎల్ సీజనులోని తొలిమ్యాచ్‌లోనే నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహక బోర్డుప్రకటించింది. ఒకమ్యాచ్ నిషేధంతో పాటు, హారిర్ధక్‌కు రూ. 30లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. అంతేకాకుండా తదుపరి మ్యాచ్‌లో హార్థిక్ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానూ బరిలోకి దిగకూడదని కండిషన్ పెట్టింది. హార్ధిక్‌తో పాటు, నాటి మ్యాచ్‌లోని సభ్యులైని ప్రతీ ఆటగాడికి రూ. 12 లక్షలు, లేదంటే మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా వర్తిస్తుందని స్పష్టం చేసింది.

# ఎస్ఎంఎస్‌లను మాయం చేయడమే గూగుల్ టార్గెట్!

**వాషింగ్టన్, నవంబరు 21:** అంతర్గత కంప్యూటర్‌లో భాగంగా పంపిన కొన్ని రకాల సందేశాలను డిలీట్ చేసేయాలని టెక్ దిగ్గజం గూగుల్ తన ఉద్యోగులకు కొన్నేళ్లుగా చెబుతోంది. అంతేకాదు, కొన్ని రకాల పదాలను వినియోగించడం మానివేయాలని సూచించింది. కంపెనీపై యాంటీ ట్రస్ట్ కేసులు రాకుండా ఈ చర్యలను తీసుకుంటుంది. కానీ, న్యాయస్థానాల్లో అభ్యంతరాలు రావడంతో తన విధానాలను మార్చుకుంది. తన ప్రత్యర్థిగా యాహూ ఉన్న రోజుల్లో ఓ యాంటీ ట్రస్ట్ దర్యాప్తును ఎదుర్కొంది. దీనితో 2008నుంచి గూగుల్ తన ఉద్యోగులకు ఇలాంటి మెమోలను పంపి అప్రమత్తం చేయడం ప్రారంభించినట్లు కథనంలో వెల్లడయింది. ఊహాగానాలు, వెక్కిలింతలకు ఉద్యోగులు దూరంగా ఉండాలి. హాట్ టాపిక్స్ అయిన సందేశాలు ఒకరి నుంచి మరొకరికి పంపే సమయంలో ఒకటికి, రెండుసార్లు ఆలోచించుకోవాలి. అంతేకాదు, మెమోలో వాస్తవాలు తెలియకుండా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మెమోలో పేర్కొంది. అదే సమయంలో గూగుల్ తన ఇన్‌స్టెంట్ మెసేజింగ్ యాప్ టెక్నాలజీని కూడా మార్చింది. కొన్ని రకాల పదాలను మర్నాటికల్లా తొలగించేటట్లు ఏర్పాట్లు చేసింది. అంతేకాదు, వీటిపై అటార్నీక్లైంట్ ప్రివిలైజ్డ్ అని ఉంచమని ఉద్యోగులను ప్రోత్సహించింది. అప్పుడు దానిని రహస్య సమాచారంగా భావించి బహిర్గతం చేయరు. గూగుల్ మొత్తం మూడు యాంటీట్రస్ట్ కేసులను ఎదుర్కొంది. అంతర్గత కమ్యూనికేషన్లలో ఇలాంటిచర్యలతో అన్నిచోట్లా న్యాయమూర్తుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. 2008లో పంపిన మెమోలపై ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్‌లో వాకర్, బిల్ కొహ్రాన్ సంతకాలు చేశారు. విచారణ ఓ కేసు విషయంలో వాకర్ న్యాయమూర్తి ఎదుట కనిపిస్తున్నారు. 'ఇదేమీ రహస్య సంస్కృతిని ప్రోత్సహించడం కాదు' అని పేర్కొన్నారు. గూగులర్లకు కొన్ని అర్థాలు తెలియక పోవడమే సమస్యగా మారిందని పేర్కొన్నారు.



# అదానీ ఇన్వెస్టర్లకు రూ.2.80 లక్షల కోట్ల నష్టం

**ముంబై, నవంబరు 21:** భారీ కాంట్రాక్టులు దక్కిం చుకొని లాభపడేందుకుగానూ భారతీయ అధికారులకు దాదాపుగా రూ.2,236 కోట్ల భారీ లంచాలు చెల్లించడానికి అంగీకరించారంటూ అదానీ గ్రూప్ అధినేత గౌతమ్‌అదానీపై అమెరికాలో లంచం, మోసపూరిత కుట్ర కింద నేరాభియోగాలు నమోద యిన విషయం విదితమే. అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందంటూ వార్తలు వెలు వడడం అదానీ గ్రూప్ కంపెనీ ల షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గురు వారం మార్కెట్ ప్రారంభ సెషన్‌లో అదానీ గ్రూపునకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు అమాంతం పతనమయ్యాయి. దాదాపు అన్ని కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ స్థాయులకు పడిపోయాయి. సుమారు 20 శాతం మేర షేర్లు క్షీణించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీగ్రీన్‌తో పాటు అన్నికంపెనీల షేర్లు ఈ జాబితా లో ఉన్నాయి. తీవ్ర అమ్మకాల ఒత్తిడితో అదానీ గ్రూప్ నకు చెందిన 10లిస్టెడ్‌కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు నిమిషాల వ్యవధిలోనే ఏకంగా రూ.2.80 లక్షల కోట్లకుపైగా నష్టపోయారు. 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ మంగళవారం రూ.14,24,432.35 కోట్లుగా ఉండగా, గురువారం రూ.11,91,557.79 కోట్లకు దిగజారింది. దీనిని బట్టి గురువారం ఆరంభ సెషన్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.2.80 లక్షల కోట్ల మేర నష్టపోయారు. అదానీ గ్రూప్‌కు చెందిన తొలి కంపెనీ అదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ అత్యధికంగా వాల్యుయేషన్‌ను కోల్పోయింది. ఈ కంపెనీ షేర్లు 20 శాతం దిగజారాయి. దీంతో మంగళవారం రూ.2,820.2వద్ద షేరు విలువ గురువారం రూ.2,256.2 స్థాయికి పతన మైంది. దీంతో ఈకంపెనీ మార్కెట్ విలువ ఒక్కరోజే రూ.61,096.85 కోట్లు తగ్గి రూ.2,60,406.26కి పడిపోయింది. అదానీపోర్ట్స్ షేర్లు 20శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు 19శాతానికిపైగా, అదానీ పవర్ లిమిటెడ్ షేర్లు 18శాతం, అదానీఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు 20శాతం, అదానీ విల్మార్ లిమిటెడ్ షేర్లు 10శాతం మేర నష్టపోయాయి. అదానీ గ్రూప్ పెట్టు బడులు పెట్టిన ఇతర కంపెనీలషేర్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. అంతేకాకుండా అదానీ గ్రూపునకు భారీగా రుణాలు ఇచ్చిన ఎస్‌బిఐ షేర్లు కూడా గురువారం పతనమ య్యాయి.





# నిధుల దుర్వినియోగంపై అదానీ స్పందన

**ముంబై, నవంబరు 21:** తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే చూస్తున్నామని, సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూప్ రూ.2100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిన ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పడిపోయాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారంరేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగా భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీగ్రూప్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తోంది. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామని, చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.





# ఐపిఒకు తొలిసారి హైదరాబాద్ కంపెనీ

**ముంబై, నవంబరు 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అలర్ట్. హైదరాబాద్‌కి చెందిన మరో కంపెనీ తొలి పబ్లిక్ ఆఫర్‌కి వస్తోంది. కంపెనీల్లో మానవ వనరుల విభాగం సంబంధించిన టెక్నికల్ సర్వీసెస్ అందించే సీఐఈఎల్ హెచ్ఆర్ సర్వీసెస్ ఐపీఓ త్వరలోనే రానుంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫ్ (ఐపీఓ)కు వస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూ రిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ముసాయిదా పత్రాలను అందించింది. సీఐఈఎల్ హెచ్ఆర్ సర్వీసెస్ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.335 కోట్లు విలువైన తాజా షేర్లను జారీ చేయ నున్నట్లు తెలిపింది. ఇక ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు, వాటాదార్లు తమ వాటా నుంచి 47,39,336షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.2గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను తమ అనుబంధ కంపెనీల్లో పెట్టుబడి పెట్టడంతో పాటు అదనంగా వాటాల కొనుగోలుకు వినియోగిస్తామని, కంపెనీ మూలధన అవసరాలకు, ఇతర సంస్థల కొనుగోళ్లు చేసేందుకు ఉపయోగిస్తామని సీఐఈ ఎల్ హెచ్ఆర్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంస్థను పాండియా రాజన్ కురుప్పస్వామి స్థాపిం చారు. ప్రస్తుతం ఆయన చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే హెచ్ఆర్ సంస్థ ప్రమోటర్లుగా ఉన్న హేమలత రాజన్, కురుప్పస్వామి ఈ సంస్థలో ప్రమోటర్ డైరెక్టర్లుగా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ సంస్థను గ్లోబల్ స్టాఫింగ్ కంపెనీ కొనుగోలు చేసిన తర్వాత ఈ సంస్థలను స్థాపించినట్లు తెలుస్తోంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.